ఈనాడు సంగారెడ్డి
గురువారం 4 జనవరి 2018 16 పేజీలు

# లెక్కల్లో భూమాయ!

కంటికి రెప్పలా కాపాడాల్సిన ప్రభుత్వ భూములను అధికారులు లెక్కా పత్రం లేకుండా చేస్తున్నారు. అత్యంత ఖరీదైన భూముల విషయంలో లోనూ సరైన దృష్టి సారించడం లేదు. ఫలితంగా సర్కారు ఆస్తులు వివాదాస్పదంగా మారుతున్నాయి. తాజాగా హైదరాబాద్ శివారులోని అమీన్‌పూర్ మండల పరిధిలో రూ. 230 కోట్లు విలువైన భూమి క్షేత్రస్థాయిలో కనిపించకపోవడం ఆందోళన కల్గిస్తోంది. ఇవీ వివరాలు...


హైదరాబాద్ శివారులోని అమీన్‌పూర్‌లో ఉన్న భూమి ఇదే

- కనిపించని 46 ఎకరాలు
- విపణిలో విలువ రూ.230 కోట్లు

న్యూస్‌టుడే, పటాన్‌చెరు, అమీన్‌పూర్

జనాభా ప్రాతిపదికన పటాన్‌చెరు మండలాన్ని ఏడాది క్రితం విడగొట్టి అమీన్‌పూర్ కొత్త మండలాన్ని ఏర్పాటు చేశారు. హైదరాబాద్ శివారులో అత్యంత వేగంగా ప్రగతి సాధించిన మియాపూర్‌ను అమీన్‌పూర్ మండల కేంద్రం ఆనుకునే ఉంటుంది. మియాపూర్‌లో ప్రతిష్ఠాత్మక మెట్రో రైలుకు ప్రధాన కేంద్రం ఉండటంతో ఇటువైపు అమీన్‌పూర్‌లో గజం స్థలం ధర రూ. 30 వేల పైగానే పలుకుతోంది. కొత్త పరిశ్రమలకు భూములను కేటాయించనున్న నేపథ్యంలో ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందనే విషయాన్ని తేల్చాలంటూ సంగారెడ్డి జిల్లా ఉన్నతాధికారులు ఇటీవల ఆదేశాలు జారీ చేశారు. దాంతో క్షేత్రస్థాయి అధికారులు ఆగమేఘాల మీద సేకరించారు. ఈ క్రమంలో ఏకంగా 46 ఎకరాల భూమి కన్పించకపోవడంతో రెవెన్యూ యంత్రాంగం ఉరుకులు, పరుగులు పెడుతోంది.

### దస్త్రాల్లో భారీ తేడాపై అనుమానాలు

సర్వే సంఖ్య 343లో ఉన్న భూములు సేత్వార్‌లో 262 ఎకరాలుగా, కాస్రాలో 308 ఎకరాలుగా నమోదైంది. వాస్తవానికి కాస్రా అనేది 1950 సంవత్సరం నాటిది. ఆ తర్వాత సేత్వార్ తయారు చేశారు. దాదాపు ఎనిమిది సంవత్సరాల పాటు అన్ని రకాలుగా అధ్యయనం చేసిన తర్వాతే భూముల వివరాలను సేత్వార్‌లో నమోదు చేశారు. తాజాగా 343 సర్వే సంఖ్యకు సంబంధించిన రెండు దస్త్రాలను పరిశీలించగా... వాటి మధ్య 46 ఎకరాల వ్యత్యాసం కనిపిస్తోంది. అమీన్‌పూర్‌లో ఎస్‌పీఎఫ్ శిక్షణ సంస్థకు 70 ఎకరాలు, టీఎస్ఐఐసీకి 40 ఎకరాలు, స్వాతంత్ర్య సమరయోధులకు 38 ఎకరాల చొప్పున కేటాయించారు. ఇందులోనే 39.29 ఎకరాలపై ప్రైవేటు పట్టాదారులు ఉన్నారు. మొత్తంగా చూస్తే 187 ఎకరాలు ఉంటుంది. గ్రామానికి శివారు, రోడ్లు తదితరాలకు పోగా ఇంకా 46 ఎకరాలు అక్కడ మిగులు ఉండాలి. కానీ ఏమీ కనిపించడంలేదు. ఇక్కడ ఎకరాకు దాదాపు రూ. 5 కోట్లు చొప్పున ధర పలుకుతోంది. అంటే కన్పించని భూముల విలువ అక్షరాలా రూ. 230 కోట్లు ఉంటుంది.

**అధ్యయనం చేస్తున్నాం: గిరి, తహసీల్దార్, అమీన్‌పూర్**

46 ఎకరాల విషయంలో అన్ని రకాలుగా దస్త్రాలను పరిశీలిస్తున్నాం. గతంలో ఎందుకు తేడాలు చూపించారనే దానిపై విచారణ చేస్తున్నాం. సర్వే చేయాలంటూ లేఖ సైతం రాశాం. 343 సర్వే నంబరు భూమి మొత్తాన్ని కొలిచి వివరాలు తెలపాలంటూ.. జిల్లా పాలనాధికారి మాణిక్యరాజ్ సర్వేశాఖకు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో సర్వే పూర్తి చేశామని సంబంధిత విభాగం వారు తెలిపారు. దానిపైనా అధ్యయనం చేస్తున్నాం.

### విచారణకు ఆదేశం

మిగులు భూమి ... మిగతా 7లో


విడుదలైన నీటిలో పూలు వేస్తున్న ఎమ్మెల్యే బాబూమోహన్

# సింగూరుకు గోదావరి నీళ్లు తెస్తాం

ఎమ్మెల్యే బాబూ మోహన్

**పుల్కల్, న్యూస్‌టుడే:** రానున్న రోజుల్లో సింగూరు జలాశయాన్ని గోదావరి నీటితో నింపుతామని, ఈమేరకు కాళేశ్వరం ఎత్తిపోతల పనులు శరవేగంగా చేస్తున్నామంటూ అందోలు ఎమ్మెల్యే బాబూమోహన్ తెలిపారు. సింగూరు ఆయకట్టులో యాసంగి సాగుకు ఎత్తిపోతల మోటార్ల ద్వారా కాలువలకు బుధవారం నీటిని విడుదల చేశారు. అనంతరం నీరు బయటికి వచ్చే కాలువ వద్దకు చేరుకుని నీటిలో పూలు వేశారు. పుల్కల్ మండలం మద్దాయిపేట శివారులోకి కాలువ ద్వారా వచ్చే నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పాలకులు పది సంవత్సరాలపాటు కాలువలు తవ్వుతూనే కాలయాపన చేశారని... తెరాస అధికారంలోకి రాగానే కాలువల ద్వారా సాగుకు నీరివ్వాలనే ఉద్దేశంతో ఏడాదిన్నర కాలంలోనే పనులు పూర్తి చేసి 25 వేల ఎకరాలకు నీరందించామని గుర్తుచేశారు. 2017 ఖరీఫ్‌లో 35 వేల ఎకరాల సాగుకు నీటిని విడుదల చేశామని... తాజాగా యాసంగి సాగుకు 40 వేల ఎకరాలకు నీరివ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు నీటి విడుదల చేశామన్నారు. ఈ ఏడాదిలో జలాశయంలోకి 30 టీఎంసీల నీరు రావడంతో ఎస్సారెస్పీ ఆయకట్టు అవసరాల నిమిత్తం 14 టీఎంసీల నీటిని తరలిస్తే ప్రతిపక్షాలు ... మిగతా 7లో



- నీట్, జేఈఈలకు ఉచిత శిక్షణ
- ఉమ్మడి జిల్లా కేంద్రంలో నిర్వహణ
- రెండు నెలల పాటు తరగతులు

# ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులకు.. సదవకాశం

**మెదక్, న్యూస్‌టుడే:** ఇంటర్మీడియట్ తరువాత ఉన్నత చదువులు చదవాలంటే పోటీ పరీక్షలు రాయడం తప్పనిసరిగా మారింది. నేటి పోటీ ప్రపంచంలో ఆయా పరీక్షల్లో ఉత్తీర్ణులవడం కష్టమైన పనే. ప్రత్యేక తర్ఫీదు పొందితే గానీ నెగ్గనంత పోటీ నెలకొంది. ఆర్థికంగా ఉన్నవారి పిల్లలు ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాల్లో ఇంటర్ చదువుతున్నారు. వాటిల్లో విద్యాసంవత్సరం ఆరంభం నుంచే ఇంటర్మీడియట్ తరువాత ఉన్నత చదువులకు సంబంధించిన ప్రవేశ పరీక్షలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. దీంతో ఆయా కళాశాలల విద్యార్థులే ఎక్కువ శాతం మంది నీట్, జేఈఈ తదితరాల్లో సీట్లు సాధించగలుగుతున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులు కుటుంబ పరిస్థితుల కారణంగా శిక్షణ పొందలేకపోవడంతో ఆయా ప్రవేశ పరీక్షల్లో ... మిగతా 7లో

# నిధులున్నా నిదానం సరికాదు

**సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే:** జిల్లా కేంద్ర ఆసుపత్రిలో రోగులకు అనుగుణంగా సౌకర్యాల కల్పనకు రూ. 50 లక్షలు మంజూరు చేసినా... సంబంధిత పనులన్నీ నెమ్మదిగా సాగడంపై పాలనాధికారి మాణిక్యరాజ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం సంగారెడ్డిలోని జిల్లా కేంద్ర ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాత ఆసుపత్రి భవనంలో గుండె, మూత్ర పిండాల వార్డుల పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. రోగులు కూర్చునేందుకు షెడ్లు, ఇతర త్రా పనులు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. నిధులున్నా పనులు ఎందుకు ఆలస్యమవుతున్నాయని ప్రశ్నించారు. ఆధునీకరణ పనులన్నీ ఈనెల 26 నాటికి ఎట్టి పరిస్థితిలో పూర్తి చేసేలా చూడాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. వెల్‌నెస్ సెంటర్ వినియోగంలోకి రావడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకు ముందు మాతా శిశు సంరక్షణ కేంద్ర ఆసుపత్రిని పరిశీలించారు. బాలింతలు, గర్భిణులతో మాట్లాడి సేవలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ... మిగతా 7లో

ఆస్పత్రి పనుల తీరుపై తీవ్ర అసంతృప్తి


వైద్యులతో మాట్లాడుతున్న పాలనాధికారి మాణిక్యరాజ్, చిత్రంలో జిల్లా ఇన్‌ఛార్జి వైద్యాధికారిణి గాయత్రీదేవి, ఆసుపత్రి పర్యవేక్షకులు రాజుగౌడ్

# కట్నం వేధింపులు: భర్త, అత్తపై కేసు

**కౌడిపల్లి, న్యూస్‌టుడే:** కట్నం వేధింపులకు పాల్పడిన ఘటనలో భర్త, అత్తపై కేసు నమోదు చేసిన ఘటన బుధవారం జరిగింది. స్థానిక ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలు.. మండల పరిధి తునికి జగ్యా తండాకు చెందిన ధనావత్ అనితకు శివ్వంపేట మండలం తాళ్లపల్లిగడ్డ తండాకు చెందిన సంతోష్‌తో ఆరేళ్ల క్రితం వివాహమైంది. పెళ్లి సమయంలో ఇచ్చిన కట్నం సరిపోలేదని రూ.50 వేలు తీసుకు రావాలని సంతోష్ భార్య అనితను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేయడం ప్రారంభించాడు. అంతటితో ఊరుకోక నెలరోజుల క్రితం ఇదే విషయమై ఆమెను పుట్టింటికి పంపాడు. కొన్నాళ్లు వేచి చూసిన భార్య చివరకు బుధవారం పోలీసులను ఆశ్రయించారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త సంతోష్, అత్త బబ్లీలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు.

# తక్కువ బరువుతో శిశువు జననం

## ఎస్ఎన్‌సీయూలో ప్రత్యేక చికిత్స



శిశువుకు చికిత్స అందిస్తున్న వైద్యులు

**సిద్దిపేట టౌన్:** పట్టణంలోని మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిలో(ఎంసీహెచ్) తక్కువ బరువు కలిగిన శిశువు జన్మించింది. వివరాల్లోకి వెళితే.. దుబ్బాక మండలం ఆకారం గ్రామానికి చెందిన మమత ఏడు నెలల గర్భిణి. నొప్పులు తీవ్రమవడంతో మంగళవారం వైద్యురాలు అరుణ, స్టాఫ్‌నర్సు అరుంధతి సాధారణ ప్రసవం చేశారు. 1.3 కిలోల బరువున్న ఆడ శిశువు పుట్టింది. అప్పుడే పుట్టిన శిశువు సాధారణ బరువు 2.5 కిలోలపైన ఉండాలి. నెలలు నిండకముందే ప్రసవం జరగడంతో తక్కువ బరువుతో జన్మించింది. ఆసుపత్రిలో నవజాత శిశు సంరక్షణ(ఎస్ఎన్‌సీయూ) కేంద్రం అందుబాటులో ఉండటంతో అందులో చికిత్స నిర్వహిస్తున్నారు. ఈ విషయమై పిల్లల వైద్యులు రామస్వామి మాట్లాడుతూ నెలలు నిండకుండానే సాధారణ కాన్పు జరగడంతో తక్కువ బరువుతో శిశువు పుట్టిందన్నారు. పాప ఉమ్మనీరు మింగిందని, చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

# పోలీస్ కానిస్టేబుల్ నిజాయతీ

**రామాయంపేట, న్యూస్‌టుడే:** తనకు దొరికిన నగదుతో కూడిన పర్సును సంబంధిత వ్యక్తికి ఇవ్వాలని ఎస్ఐకి ఇచ్చి నిజాయతీని చాటుకున్నాడు పోలీస్ కానిస్టేబుల్. రామాయంపేట ఎస్ఐ వాహన డ్రైవరుగా పనిచేస్తున్న కుతుబుద్దీన్ (హజ్జు)కు బుధవారం స్థానిక ఎస్బీఐ ఎదుట పర్సు దొరికింది. అందులో రూ.13 వేలు వరకు నగదు ఉంది. వెంటనే విషయాన్ని ఎస్ఐ నాగార్జున గౌడ్‌కు వివరించి బాధితుడికి అందజేయాలని కోరారు. పర్సు, అందులోని నగదును బ్యాంకు సిబ్బందికి అప్పగించామని, సరైన ఆధారాలతో వస్తే వాటిని చేజార్చుకున్న వ్యక్తికి ఇస్తామని ఎస్ఐ తెలిపారు.

# పారిశ్రామికవాడలో సమస్యల తిష్ఠ


పారిశ్రామికవాడ ముఖచిత్రం

- ఊసేలేని కార్యవర్గ ఎన్నిక
- తాత్కాలిక సంఘం ఏర్పాటుపై ఆశలు

న్యూస్‌టుడే, పటాన్‌చెరు అర్బన్

పటాన్‌చెరు పారిశ్రామివాడలో ఐలా అధ్యక్ష ఎన్నిక వాయిదా పడింది. కార్యవర్గ ఏర్పడక పోవడంతో పారిశ్రామికవాడ అభివృద్ధికి ఆటంకంగా మారుతోంది. టీఎస్ఐఐసీ నిబంధన ప్రకారం 60 శాతం సభ్యత్వ నమోదులేక ఎన్నికలు రెండు నెలలుగా నిలిపి వేయడంతో పారిశ్రామికవాడలో సమస్యలు అలానే ఉండి పోతున్నాయని పారిశ్రామిక వేత్తలు చెబుతున్నారు. టీఎస్ఐఐసీ అధికారులకు ఏం చేయాలో తెలియక ప్రధాన కార్యాలయానికి లేఖ రాయడంతో నిర్ణయం తీసుకునేందుకు తాత్కాలిక సంఘం ఏర్పాటు చేసే అవకాశం ఉందని పారిశ్రామికవేత్తలు చెబుతున్నారు.

### పారిశ్రామికవేత్తల్లో పోటీ..

పరిశ్రమల రాకతో అభివృద్ధి ఒక ఎత్తయితే.. పరిశ్రమలు ఏర్పాటైన ప్రాంతంలో సౌకర్యాలు ఏర్పాటు చేయడం మరొక ఎత్తు. వాటిని సమకూర్చే దిశగా పరిశ్రమ యాజమాన్యాల సంఘంగా ఏర్పడి ఐలా (ఇండస్ట్రియల్ అసోసియేషన్ లోకల్ అథారిటీ) ఏర్పాటు చేసుకుని అభివృద్ధి చేసుకుంటారు. పారిశ్రామికవాడలో నిబంధనల ప్రకారం ప్రస్తుతం ఉన్న దాదాపు 525 పరిశ్రమల యాజమాన్యాల్లో 60 శాతం సభ్యులు సభ్యత్వం నమోదు చేసి ఉంటే టీఎస్ఐఐసీ అధికారులు ఎన్నికలు నిర్వహిస్తారు. అధ్యక్షునితో పాటు సభ్యులను కూడా ఎన్నుకుంటారు. అక్టోబర్ 21వ తేదీతో పాత కార్యవర్గం గడువు ముగియడం, ఇప్పటి వరకూ కొనసాగిన అధ్యక్షునిపై కార్యవర్గ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. అయితే ప్రతిసారి పారిశ్రామికవేత్తలు ఏకగ్రీవ తీర్మానం చేసి ఐలా అధ్యక్షుని, అలాగే కార్యవర్గాన్ని ఎన్నుకునేవారు. అధ్యక్ష పదవిపై ప్రస్తుతం పారిశ్రామివేత్తల్లో పోటీతత్వం నెలకొనడంతో గతంలో తీసుకురాని నిబంధనలు టీఎస్ఐఐసీ అధికారులు తెరపైకి తీసుకు వచ్చారు. పట్టణ పారిశ్రామికవాడలో ఉన్న పరిశ్రమల యాజమాన్యాల్లో కనీసం నిబంధన ప్రకారం సభ్యత్వం ఉండాలని అప్పుడే స్థానికంగా ఎన్నిక నిర్వహించేందుకు వీలవుతుందని ఇప్పటికే సూచించామని అధికారులు చెబుతున్నారు.


చర్చిస్తున్న పారిశ్రామిక వేత్తలు

### తాత్కాలిక కమిటీ వచ్చే అవకాశం

పారిశ్రామిక యాజమాన్యాల్లో ఐలా అధ్యక్ష పదవి కోసం వచ్చిన పోటీ తత్వంతో టీఎస్ఐఐసీ అధికారులు ఏం చేయాలనేదానిపై టీఎస్ఐఐసీ ప్రధాన కార్యాలయానికి లేఖ రాశారు. నిబంధన ప్రకారం ఇలాంటి పరిస్థితి చోటు చేసుకున్న సమయంలో తాత్కాలిక కమిటీ వేస్తారు. టీఎస్ఐఐసీ జోనల్ మేనేజరు, డీజెడ్ఎం, వారు సూచించిన ఇద్దరు పారిశ్రామిక వేత్తలు ఇందులో సభ్యులుగా ఉంటారు. ఆ కమిటీ ఆస్తిపన్ను, నీటిచెల్లింపులు, సభ్యత్వ ఫీజులపై దృష్టిసారించి 60 శాతం సభ్యత్వనమోదు అయ్యేలా చూసి ఆ తరువాత ఎన్నికలు నిర్వహించేలా చూస్తుంది. ఈ కమిటీ పనిచేసే గడువు సమయం దాదాపు 3 నెలల ఉంటుంది. ఈ లోపుగా ఎన్నిక నిర్వహించేందుకు అనువైన పరిస్థితులను తీసుకు వస్తారు. నవంబరు 25 వతేదీలోగా ఎన్నిక జరగాల్సి ఉండగా వాయిదా పడంతో ఈసారి నెలకొన్న పోటీతో ఎన్నిక జరుగుతుందా? లేక ఏకగ్రీవం అవుతుందా? లేక తాత్కాలిక కమిటీ నిర్వహిస్తుందా? అనేది పారిశ్రామిక వేత్తలకు అంతు చిక్కడం లేదు.

### అభివృద్ధి ఏదీ?

ఇప్పటికే కొన్ని నెలలుగా ఐలా అధ్యక్షుని ఎన్నిక కాకపోవడంతో పారిశ్రామికవాడలో ఇబ్బందులు మొదలయ్యాయని పారిశ్రామిక వేత్తలు చెబుతున్నారు. పారిశ్రామిక ఎస్టేట్‌తో కలుపుకుని ఆరు ఫేజుల్లో కొన్నిచోట్ల మౌలిక వసతులు కరవవుతున్నాయని పారిశ్రామిక యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నాయి. ఫేజ్-3, 5ల్లో స్థానిక పరిశ్రమలకు గతంలో నీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేస్తానన్న ఆర్వోప్లాంటు ఏర్పాటు చేయలేదు. దీన్ని వెంటనే ఏర్పాటు చేయాలని పరిశ్రమల యాజమాన్యాలు కోరుతున్నాయి. ఫేస్-4కు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని చతురప్రాకారపు కాలువ నిర్మాణంతో చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుందని వాపోతున్నారు. ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు చేయాలని అక్కడ పారిశ్రామికవేత్తలు కోరుతున్నారు. కొన్ని అంతర్గత రహదారులు ధ్వంసం అయ్యాయని వాటిని మళ్లీ నిర్మించేలా చూడాలని అంటున్నారు. పారిశ్రామికవాడ శివారుల్లో విద్యుత్తు సరఫరా లేని కొన్ని చోట్ల సౌరవిద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇక పారిశ్రామికవాడలో చెత్తఎక్కడిదక్కడే ఉంటుందని ఏం చేస్తున్నారో తెలియడం లేదని కొందరు పారిశ్రామికవేత్తలు ఆరోపిస్తున్నారు. ఐలా కార్యవర్గ ఉండే కొంతవరకూ జరిగే అభివృద్ధి లేని సమయంలో ఎలా ముందుకు పోతుందని ప్రశ్నిస్తున్నారు.

### ప్రధాన కార్యాలయానికి లేఖ రాశాం

**– రేవతీబాయి, టీఎస్ఐఐసీ జోనల్ మేనేజరు**

పటాన్‌చెరు పారిశ్రామికవాడలోని ఐలా అధ్యక్ష ఎన్నికకు ఉన్న పరిశ్రమల్లో 60 శాతం మంది సభ్యులు సభ్యత్వ నమోదు చేసుకుని ఉండాలి. ఆస్థాయిలో సభ్యత్వనమోదు కాకపోవడంతో దీనికి తోడు అధ్యక్ష పదవికి పారిశ్రామికవేత్తల్లో పోటీ నెలకొనడంతో ఏం చేయాలనేదానిపై టీఎస్ఐఐసీ ప్రధాన కార్యాలయానికి లేఖ రాశాం.



# నకిలీ ఎరువుల గుట్టురట్టు

## పోలీసుల అదుపులో ఆగంతుకులు

**పాపన్నపేట, న్యూస్‌టుడే:** రబీ సీజను ప్రారంభమైందో లేదో అపుడే నకిలీ ఎరువులు ప్రవేశించాయి. గ్రామీణ ప్రాంతాల్లో అమాయక రైతులను మోసం చేసేందుకు ముఠాలు రంగ ప్రవేశం చేశాయి. మండలంలోని మిన్‌పూర్ గ్రామానికి కొద్ది రోజుల క్రితం కొందరు ఆగంతుకులు ఎరువులను విక్రయానికి తీసుకురాగా గ్రామానికి చెందిన మల్లయ్య, హన్మంతు, సాయిలు, లక్ష్మయ్యలు కొనుగోలు చేశారు. ఆ ఎరువులను పొలంలో చల్లగా కరగక పోవడంతో రైతులకు అనుమానం వచ్చింది. ఎరువులు విక్రయించిన వ్యక్తులు బుధవారం గ్రామంలోకి మళ్లీ రావడంతో గ్రామస్థులు వారిని నిలదీసి వ్యవసాయాధికారులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఇన్‌ఛార్జి వ్యవసాయాధికారి ప్రతాప్, మండల వ్యవసాయ విస్తరణాధికారులు నెలవంక, ప్రశాంత్, ఏఎస్ఐ నర్సింలు గ్రామానికి చేరుకున్నారు. అగంతకులు విక్రయించిన ఎరువులు నకిలీవని గుర్తించారు. అందులో విరాట్ పేరుతో ఉన్న 50 కిలోల ఎరువుల బస్తాను రూ.990లకు, థండర్ పేరిట ఉన్న గులికల బస్తాను రూ.890 చొప్పున విక్రయించినట్లు రైతులు ఆరోపించారు. వ్యవసాయాధికారి పంచనామా నిర్వహించి వాటిని పోలీసులకు అప్పగించారు. నకిలీ ఎరువులు అమ్మిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. సంబంధిత ఎరువుల సంస్థ ప్రతినిధులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సందీప్‌రెడ్డి తెలిపారు.


మిన్‌పూర్‌లో నకిలీ ఎరువును పరిశీలిస్తున్న అధికారులు

# బదిలీ నిలిపివేతకు కాంగ్రెస్ డిమాండ్

**మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే:** పదిహేను నెలల కాలంలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రజాభిమానం చూరగొన్న పాలనాధికారి భారతి హొళికెరి బదిలీని ఆపాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మెదక్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మెదక్ మున్సిపల్ మాజీ ఛైర్మన్ భట్టి జగపతి, జిల్లా అధికార ప్రతినిధి మామిళ్ల ఆంజనేయులు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్‌లు మాట్లాడుతూ.. ఆమె బదిలీ వెనుక అధికార పార్టీ నాయకుల కుట్ర ఉందని ఆరోపించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా కలెక్టరేట్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని పాలనాధికారి గుర్తించారని, ఈ నేపథ్యంలో స్వార్థ రాజకీయాలతో ఆమెను బదిలీ చేశారన్నారు. పాలనాధికారి బదిలీతో జిల్లా అభివృద్ధి కుంటు పడుతుందని, ఆమె స్థానంలో కొత్తవారిని నియమించక ఇన్‌ఛార్జిని నియమించడం మెదక్ జిల్లా ప్రజలను అవమానపర్చడమేనని అన్నారు. సమావేశంలో నాయకులు హఫీజుద్దీన్, చంద్రమోహన్ గౌడ్, మిర్జా అలీ బేగ్ తదితరులు ఉన్నారు.

# చెరకు పంటకు కూలీల దెబ్బ

- పొలాల్లోనే నేలవాలుతున్న పంట
- సమయానికి గానుగాడని వైనం
- రైతులకు ఏటా ఇదే తిప్పలు

న్యూస్‌టుడే, జహీరాబాద్

● నేను 2016 జూన్‌లో మూడెకరాల్లో, 2016 నవంబర్‌లో రెండు ఎకరాల్లో చెరకు పంటను వేశా. కూలీలు దొరకక ఇంత వరకు చెరకును కర్మాగారానికి తరలించలేదు. ప్రస్తుతం గడువు మీరిపోవటంతో చెరకంతా నేలపై పడిపోతోంది. గడువు ప్రకారం కర్మాగారానికి వెళితే ఎకరానికి కనీసం 30 నుంచి 35 టన్నుల చెరకు వచ్చేది. కాని ప్రస్తుతం గడువు మీరిపోవడంతో 20 టన్నులు కూడా వచ్చే పరిస్థితి లేదు. కర్మాగారం అధికారుల వద్దకు వెళ్లి పరిస్థితిని వివరిస్తే కూలీలను సమకూర్చుకుని వస్తే పర్మిట్ ఇస్తామని సమాధానం చెబుతున్నారు. నెల రోజులుగా తిరుగుతున్నా కూలీలు దొరకక దిక్కుతోచని పరిస్థితుల్లో పడిపోతున్నా.

**- రాకేశ్, రైతు జహీరాబాద్**

● నా వద్ద 2016 నవంబర్‌కు చెందిన మోడెం చెరకు 3 ఎకరాల్లో, ల్యాప(ఈ సారి నాటిన చెరకు) రెండెకరాల్లో ఉంది. పర్మిట్లు మంజూరు కావటంతో 20 రోజులుగా కూలీల కోసం తిరుగుతున్నా... దొరకటం లేదు. ఇప్పటికే గడువు మించడంతో చెరకంతా నేలపై పడిపోతుండటంతో దిగుబడి పడిపోయే ప్రమాదం ఉంది. దశాబ్ద కాలంలో నాకు ఇలాంటి పరిస్థితి ఎన్నడూ రాలేదు.

**- యాదవరెడ్డి, రైతు జహీరాబాద్**

... ఇలా ఒక్కరిద్దరు... ఇద్దరు కాదు కూలీల కొరత కారణంగా ఈ ఏడాది జిల్లాలోని చెరకు సాగు చేసిన అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏటా పర్మిట్ల కోసం కర్మాగారం చుట్టూతిరిగే రైతులు ఈ ఏడు మాత్రం కూలీల కోసం తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.



గడువు మించిపోయినా కర్మాగారానికి తరలని చెరకు

కర్మాగారానికి చెరకును తరలించడంలో జాప్యం కారణంగా పొలాల్లోనే ఎండిపోయి, నేలవాలి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతుండటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో పడిపోతున్నారు.

## సమయానుకూలంగా వెళ్లితేనే...

సాధారణంగా చెరకు పంటను నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు నాటుతుంటారు. దేశీయ వంగడాలైతే 10 నుంచి 12 నెలల వరకు కర్మాగారాలకు తరలించవచ్చు. ప్రస్తుతం వస్తున్న కొత్తకొత్త వంగడాలు మాత్రం 10 నెలల్లోపు కర్మాగారానికి (క్రషింగ్‌కు) వెళ్లితేనే ఆశించిన దిగుబడి వచ్చి రైతుకు గిట్టుబాటు అవుతుంది. కాని డిసెంబర్ నెల పూర్తికావస్తున్నా గత సంవత్సరం(2016) నవంబర్‌లో నాటిన చెరకు కూడా ఇంతవరకు కర్మాగారానికి వెళ్లడం లేదు. సుమారు 13 నెలలు గడుస్తున్నా చెరకు పొలాల్లనే మగ్గి నేలవాలుతుంది. ప్రతి సంవత్సరం చెరకును కర్మాగారానికి తరలించడానికి అవసరమైన అనుమతుల(పర్మిట్లు) కోసం రైతులు ఏటా చెప్పులరిగేలా కర్మాగారాల చుట్టూ తిరిగే వారు. కాని ఈ ఏడాది మాత్రం పర్మిట్లు ఇస్తామన్నా కూలీలు దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సమయానుకూలంగా క్రషింగ్‌కు వెళ్లితే ఎకరానికి దాదాపు 35 నుంచి 40 టన్నుల చెరకు ఉత్పత్తి కాగా, ప్రస్తుతం జరుగుతున్న ఆలస్యం కారణంగా ఏపుగా పెరిగిన చెరకు నేలపై పడిపోతుండటంతో ఎకరానికి 15 టన్నులకు వరకు తగ్గుతుందని పలువురు రైతులు తెలిపారు. సంగారెడ్డి సమీపంలోని గణపతి, జహీరాబాద్ సమీపంలోని ట్రైడెంట్ కర్మాగారాల్లో ఇప్పటి వరకు నమోదైన క్రషింగ్ వివరాల ప్రకారం గత నవంబర్‌లో నాటిన చెరకు సగం వరకు ఇంకా పొలాల్లోనే మిగిలిఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

## పెరుగుతున్న రవాణా, కూలీల ధరలు

చెరకును నరికేందుకు ఏటా కర్మాగారం నిర్వాహకులు కొన్ని కూలీ బృందాలను ఏర్పాటు చేయగా, మిగిలిన కొంత మేర కూలీలను రైతులు సమకూర్చుకుని నరికిస్తుంటారు. రెండేళ్లల్లో తగ్గిన చెరకు సాగు దృష్ట్యా ఈ సంవత్సరం కర్మాగారం అధికారులు తగినంత మంది కూలీలను తీసుకు రాలేదని తెలిసింది. దీంతో కొందరు పెద్దరైతులు గ్రూపుగా ఏర్పడి రూ.లక్షల్లో అడ్వాన్సులు ఇచ్చి ఇతర ప్రాంతాల నుంచి కూలీలను తెప్పించుకుని చెరకును తరలిస్తుండగా, చిన్న, మధ్య తరగతి రైతులకు ఇబ్బందులు తప్పటం లేదు. అక్కడక్కడ ఉన్న కొద్ది మంది కూలీలు సైతం ఎక్కువ కూలి డిమాండ్ చేస్తుండటంతో చిన్న రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో పడిపోతున్నారు. సాధారణంగా టన్ను చెరకు నరికేందుకు రూ.300ల నుంచి రూ.350 వరకు వసూలు చేయాల్సి ఉన్నప్పటికి ప్రస్తుతం రూ.450 నుంచి500ల వరకు వసూలు చేయడమే కాకుండా, శాంతి(దావత్) పేరుతో ఒక్కో రైతు వద్ద రూ.2 నుంచి 3 వేల వరకు అదనంగా వసూలు చేస్తుండటంతో రైతులపై అదనపు భారం పడుతుంది. ఇదిలా ఉంటే రవాణా చార్జీల కింద దూరాన్ని బట్టి టన్నుకు రూ.150 నుంచి రూ300ల వరకు కర్మాగారం నిర్దేశించినప్పటికి రైతుల వద్ద మాత్రం రెట్టింపు వసూలు చేస్తున్నారు.



గడువు మించి పోవటంతో నేలపై పడిపోయిన చెరకు పంట

## ఇబ్బందులు లేకుండా చూస్తాం

**- రాజశేఖర్, చెరకు నియంత్రణ అధికారి**

గత సీజన్‌లో ఒకేసారి(నవంబర్)లో ఎక్కువ మంది రైతులు చెరకు నాటడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ విషయమై ఇప్పటికే ఆయా కర్మాగారం అధికారులతో మాట్లాడగా కొంత మేర కూలీలను సమకూర్చుతున్నట్లు చెప్పారు. దీనిపై త్వరలో మరోసారి చెరకు యాజమాన్యాలతో చర్చించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



విద్యార్థుల పుస్తకాలను తూకం వేస్తున్న రవీందర్‌రెడ్డి

**రేగోడ్, న్యూస్‌టుడే:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎస్సీఈఆర్టీ రాష్ట్ర పరిశీలకుడు రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం రేగోడ్‌లోని ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్యారారం ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు రాయడం, చదవడం, చతుర్విధ ప్రక్రియలు, బోధన, అభ్యసన ప్రక్రియల తీరును పరిశీలించామని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, పరీక్షల నిర్వహణ, విద్యార్థుల ప్రగతి పత్రాల తనిఖీ, మౌలిక వసతులు, సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులు పాఠశాలకు తీసుకువచ్చే పుస్తకాలను తూకం వేసి బరువును చూశారు. ఆయన వెంట ఎంఈఓ అశోక్‌కుమార్, ప్రిన్సిపల్ మంజరి, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, సీఆర్పీ సంతోష్‌కుమార్ ఉన్నారు.

# గుడ్లగూబ చిత్రలేఖనం పోటీ



ఐడీఏ బొల్లారం జిల్లా పరిషత్తు విద్యార్థులు..

**గుమ్మడిదల:** అంతర్జాతీయ గుడ్లగూబ ఉత్సవం సందర్భంగా ఐడీఏ బొల్లారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పాఠశాలలో 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు పోటీలు నిర్వహించినట్లు గైడ్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రావు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు మాణిక్‌రెడ్డి పర్యవేక్షణలో పోటీలు నిర్వహించారు. గైడ్ ఉపాధ్యాయుడు మాట్లాడుతూ.. విద్యార్థులు గీసిన చిత్రాలను అమెరికా పంపుతామని తెలిపారు. వాటి ఫలితాలు ఫిబ్రవరిలో వెలువడుతాయన్నారు. ప్రథమ బహుమతి 50 డాలర్లు, ద్వితీయ బహుమతి 30 డాలర్లు, తృతీయ బహుమతి 20 డాలర్లు నగదు బహుమతితో పాటు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్రాలు బహూకరిస్తారని తెలిపారు.

# బాక్సింగ్‌లో సత్తా చాటిన విద్యార్థిని



సంజనకు బంగారు పతకం అందజేస్తున్న ఎస్పీ

**సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే:** జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో సంగారెడ్డికి చెందిన సంజన సత్తా చాటింది. ఇటీవల హరియాణా రాష్ట్రంలో జరిగిన సీనియర్ ఎలైట్ ఉమెన్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ చూపి బంగారు పతకం సాధించింది. ఆమె పోలీసు కానిస్టేబుల్ సజీవ్ కుమార్తె కావడంతో ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ప్రత్యేకంగా బుధవారం అభినందించారు. పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గారెడ్డి, కోచ్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్న టీమాస్ నాయకులు

# ఎన్నికల హామీలు అమలు చేయాలి: టీ మాస్

**సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే:** దళితులకు రెండు పడకల గదుల ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూపంపిణీ.. లాంటి ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తెరాస.. ఇప్పుడు ఎన్నికల హామీలను విస్మరించిందని టీ- మాస్ జిల్లా నాయకులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గరికేడి సాయిలు ఆరోపించారు. బుధవారం సంగారెడ్డి మండలంలో ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో టీ- మాస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో కనీసం శ్మశానానికి వెళ్లేందుకు దారి లేకపోవడం అన్యాయమన్నారు. పాలకులకు, అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రాంచందర్, నగేశ్, దేవయ్య, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జేసీకి ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి

**సంగారెడ్డి అర్బన్:** ఎబీసీడీ వర్గీకరణ చేసేలా ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా సంయుక్త పాలనాధికారి వాసం వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందించారు. బుధవారం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లారం రత్నయ్య, జిల్లా అధ్యక్షులు విష్ణు మాట్లాడారు. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం ఢిల్లీకి అఖిల పక్షాన్ని తీసుకువెళ్లటంలో తాత్సారం చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గంగారాం, నాయకులు రాములు, నర్సింలు, రమేశ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయికి నివాళి

**సంగారెడ్డి అర్బన్:** సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం కంది మండలంలోని ఓడీఎఫ్‌లో ఓబీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు పాండు మాట్లాడారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లు ఆమోదంతో పాటు.. బీసీ మహిళా సబ్ కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ లైసన్ ఆఫీసర్ విశ్వనాథం, యాదగిరి, రాంనారాయణ, వెంకట్ స్వామి, నాగేశ్వర్, వెంకటేశ్వర్లు, బాల్ నర్సయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ కార్యాలయ ఆవరణలో మందు పార్టీ

● 10 మందికి తాఖీదులు

**సంగారెడ్డి అర్బన్:** ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో.. జడ్పీకి చెందిన ఓ ఉద్యోగి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి తర్వాత మందుపార్టీ ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించిన చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో బుధవారం చక్కర్లు కొట్టాయి. ఈ విషయంపై జడ్పీ సీఈవో రవి స్పందించారు. మందు పార్టీలో పాల్గొన్న 10 మందికి (జడ్పీ ఉద్యోగులు) తాఖీదులు జారీ చేశారు.

# సేవా పతకానికి కానిస్టేబుళ్ల ఎంపిక

**సంగారెడ్డి అర్బన్:** తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఉత్తమ పనితీరు కనబర్చినందుకు సేవా పతకాలకు ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లు ఎంపికయ్యారని జిల్లా ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఐటీ కోర్ టీం సభ్యులు సజీవ్, ఎస్‌బీలో పని చేస్తున్న కానిస్టేబుల్ రమేశ్‌లు ఎంపికయ్యారని, వీరికి త్వరలో పతకాలు అందిస్తారని ఆయన వివరించారు.

# పటాన్‌చెరు



## హలో ఈనాడు

| | |
|---|---|
| పటాన్‌చెరు | : 8008573228 |
| పటాన్‌చెరు అర్బన్ | : 8008573229 |
| రామచంద్రాపురం | : 7093981590 |
| జిన్నారం | : 8008573231 |
| గుమ్మడిదల | : 8008573232 |
| అమీన్‌పూర్ | : 7993300558 |

పటాన్‌చెరు అర్బన్:

సమస్య : పటాన్‌చెరు చైతన్యనగర్‌కాలనీలో దోమల బెడద ఎక్కువగా ఉంది. –లక్ష్మి, చైతన్యనగర్‌కాలనీ

● **సమాధానం :** దోమల నివారణ చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.

–నాగార్జున్‌రెడ్డి, దోమలనివారణ పర్యవేక్షకుడు

సమస్య : పటాన్‌చెరులో అక్రమ సిలిండర్ల దందా ఇళ్ల మధ్య జోరుగా సాగుతోంది. –సురేష్, పటాన్‌చెరు

● **సమాధానం :** అక్రమ సిలిండర్ల దందాపై చర్యలు తీసుకుంటాం. –గిరి, తహసీల్దార్

సమస్య : పటాన్‌చెరు ముదిరాజ్‌బస్తీలో పందులబెడదతో ఇబ్బందులు పడుతున్నాం.

–నాగేశ్, ముదిరాజ్‌బస్తీ

● **సమాధానం :** పందులు ఊరికి దూరంగా వదిలిపెట్టేలా చర్యలు తీసుకుంటాం.

–సైదుల్‌రెడ్డి, పారిశుద్ధ్యపర్యవేక్షకుడు

## ఎంఎంటీఎస్ వేళలు



పటాన్‌చెరు అర్బన్: **(ఆదివారం రోజు వేళల్లో మార్పులు తప్పనిసరి)**

లింగంపల్లి నుంచి ఫలక్‌నుమా: 4.25, 5.55, 6.30, 7.05, 7.45, 8.23, 9.00, 9.25, 10.05, 10.45, 11.30, 12.00, 12.40, 13.10, 13.20, 14.30, 14.50, 15.45, 16.08, 16.25, 17.05, 17.35, 18.10, 18.35, 19.15, 19.38, 20.20, 20.45, 21.10, 21.45, 22.25 **(చివరిది సికింద్రాబాద్ వరకూ మాత్రమే)**

లింగంపల్లి నుంచి హైదరాబాద్ : 5.25, 5.50, 6.38, 7.20, 8.00, 8.43, 9.19, 9.55, 10.29, 11.05, 11.48, 12.30, 13.05, 15.00, 16.13, 17.15, 18.09, 18.40, 19.01, 19.55, 21.00, 21.55, 22.45

## కూరగాయల ధరలు

పటాన్‌చెరు అర్బన్: దోసకాయ రూ 30, దొండకాయ 30, బంగాళదుంప 15, చామ దుంప 30, టమాట 10, బెంగళూరువంకాయ 20, వంకాయ 15, తెల్లవంకాయ 20, క్యాబేజి(ఒకటి) 20, క్యాలిఫ్లవర్(ఒకటి) 25, గోకరకాయ 35, క్యాప్సికం 45, పచ్చిమిర్చి 40, బెండకాయ 35, కాకరకాయ 40, చిక్కుడుకాయ 50, బీరకాయ 45, కీర 30, క్యారెట్ 40, బొబ్బరికాయ 25, బీన్స్ 20, సొరకాయ 12, బీట్‌రూట్ 30.

# మూసేస్తున్నారు..!

☛ పట్టించుకోని అధికారులు

☛ మాయం అవుతోన్న కల్వర్టులు



వందనపురి కాలనీలో పూర్తిగా మట్టిలో కూరుకుపోయిన కల్వర్టు



రాఘవేంద్రకాలనీలో పోసిన మట్టి


న్యూస్‌టుడే, అమీన్‌పూర్ :

**అ**మీన్‌పూర్ మండల పరిధిలో భూముల ధరలకు మంచి డిమాండ్ ఉంది. దీంతో అడుగు స్థలాన్ని కూడా ఎవరూ వదలడంలేదు. సొంత స్థలంతో పాటు ప్రభుత్వ స్థలాలను సైతం ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారు. భవనాలకు అడ్డుగా ఉందని కల్వర్టులు కనిపించకుండా చేస్తున్నారు. బీరంగూడ కిష్టారెడ్డిపేట రోడ్డులో ఉన్న కల్వర్టులు అన్నింటిని స్వలాభం కోసం కొందరు మూసి వేశారు. దీంతో వర్షాకాలంలో వరద నీరు రోడ్లపై పారుతోంది. అమీన్‌పూర్ తహసీల్దారు కార్యాలయం నుంచి బండల కంపెనీ వరకు కిలోమీటర్ దూరంలో నాలుగు కల్వర్టు మూసి వేశారు. తాజాగా రాఘవేంద్రకాలనీ వద్ద ఉన్న కల్వర్టును మూసివేసేందుకు మట్టిని పోసి చదును చేశారు. కల్వర్టులు ఒక్కొక్కటిగా మూసివేతకు గురవుతున్నా.. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. రహదారులు భవన నిర్మాణ శాఖ, రెవెన్యూ అధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విలువైన స్థలాలు కబ్జాలు కాకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కబ్జాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### చర్యలు తీసుకుంటాం

– శ్రవణ్ ప్రకాశ్, డిప్యూటీ ఈఈ ఆర్ అండ్ బీ

కల్వర్టులను మూసివేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. క్షేత్రస్థాయిలో పర్యటించి మూసివేసిన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటాం. ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.



బండల కంపెనీ సమీపంలో మూసేసిన కల్వర్టు



రోడ్లపై పారుతున్న వరద నీరు (పాత చిత్రం)

## షాదీఖానా నిర్మాణం



పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, గ్రేటర్ అధికారులు

పటాన్‌చెరు అర్బన్: పటాన్‌చెరు పట్టణంలో కొత్తగా షాదీఖానా నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు పట్టణంలో పాత షాదీఖానాను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాత భవనాన్ని కూల్చి దాని స్థానంలో అన్ని హంగులతో నూతన భవానాన్ని నిర్మిస్తామని చెప్పారు. అందులో అన్ని వసతులు, విశాల భవనంలో శుభకార్యాలు నిర్వహించుకునేలా నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ ఈఈ మోహన్‌రెడ్డి, ఏఈ వెంకటరమణ పాల్గొన్నారు.

## ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

**గుమ్మడిదల:** రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనంపై వెళుతున్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. జిన్నారం ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం.. జిన్నారం శివారులోని గురుకుల పాఠశాల సమీపంలో మంగళవారం రాత్రి పటాన్‌చెరు నుంచి స్వగ్రామం గుమ్మడిదలకు ద్విచక్రవాహనంపై వెళ్తున్న సత్తారపు యాదగిరి, బదనపురం యాదగిరిలను ఎదురుగా వెళ్తున్న కారు వేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై వెళుతున్న వారు తీవ్రంగా గాయపడ్డారు. పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.

## ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి



నివాళి అర్పిస్తున్న మండల అధికారులు

**రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే :** రామచంద్రాపురం మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎంపీపీ యాదగిరియాదవ్ మాట్లాడుతూ.. అమ్మాయిలు చదువుకునేటట్టు ప్రతి ఒక్కరు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుధీర్, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యుడు కుమ్మరి యాదగిరి, మల్లికార్జున్, జయవతి పాల్గొన్నారు.

**గుమ్మడిదల:** సావిత్రిబాయి పూలే గొప్ప నాయకురాలని జిన్నారం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి అన్నారు. సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఎస్పీ, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్‌వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జ్ఞానమాల, రాణి, బీఎస్పీ, సైనిక్ దళ్ ప్రతినిధులు పుట్టి భాస్కర్, అంబాదాస్, స్వామి, ప్రవీణ్ పాల్గొన్నారు.

**రామచంద్రాపురం రూరల్:** భారతీనగర్ డివిజన్ పరిధి ఎల్ఐజీ కాలనీలో బుధవారం వైకాపా నియోజకవర్గ కన్వీనర్ చంద్రశేఖర్ సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యాభారతి పాఠశాలకు చెందిన సౌమ్య చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కనబరిచినందుకు సత్కరించారు. కార్యక్రమంలో రసూల్, మహమ్మద్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

**పటాన్‌చెరు:** బాలికా చదువులకు సావిత్రిబాయిపూలే కృషి చేశారని జడ్పీటీసీ సభ్యుడు శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు బుధవారం పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామం ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి రవీందర్, సుగుణ, గోవర్ధన్‌రెడ్డి, నిజాముద్దీన్‌బాబా, సాయి, కుమార్, షకీల్, దీపక్‌గౌడ్ పాల్గొన్నారు.

**రామచంద్రాపురం రూరల్:** సమాజంలో మహిళలు ఉన్నతంగా చదువుకోవడానికి సావిత్రిబాయిపూలే చేసిన కృషి గొప్పదని సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సోమిరెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ గ్రామంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వడ్డెనర్సింలు, జనార్దన్, సహకారసంఘం అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచి కుమార్‌గౌడ్, కృష్ణ, మండలపరిషత్తు ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శంకర్, సుదర్శన్, సాగర్, గద్దర్, నర్సింహ పాల్గొన్నారు.

## శత శాతం సాధించి ఆదర్శంగా నిలవాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ సుమతి

**గుమ్మడిదల:** వంద శాతం వ్యక్తిగత శౌచాలయాల నిర్మాణ లక్ష్యాన్ని సాధించి ఆదర్శంగా నిలవాలని ఉమ్మడి మండలాల ఎంపీడీఓ సుమతి పిలుపు నిచ్చారు. బుధవారం గుమ్మడిదల పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో సర్పంచి ఇందెల సురేందర్‌రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో త్వరలోనే ఈ లక్ష్యం నెరవేరే అవకాశం ఉందన్నారు. గ్రామంలో అవసరాలు గుర్తించి పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రతి పనిని నాణ్యతగా చేసేట్లు చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉంటుందన్నారు. ఎంపీపీ ఉపాధ్యక్షుడు సురభి నాగేందర్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యురాలు లలిత, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, వార్డు సభ్యులు రవీందర్ రెడ్డి, రమేశ్, ఆంజనేయులు, గ్రామ పెద్దలు మద్దుల బాల్‌రెడ్డి, మంద భాస్కర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి సాయం

**గుమ్మడిదల:** జిన్నారంలో నిర్మించనున్న హనుమాన్ ఆలయానికి దాత ముందుకు వచ్చారు. రూ.2లక్షల సాయాన్ని పులిగిళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రకాశంచారి అందజేశారు. ఆలయ నిర్మాణం చేస్తున్న నిర్వాహకులకు చెక్కును ఇచ్చారు. కార్యక్రమంలో వెంకటేశంగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్, సంజీవ, ఆనంద్, హన్మంత్ పాల్గొన్నారు.

# పటాన్‌చెరు

## యువత క్రీడల్లో రాణించాలి

**అమీన్‌పూర్, న్యూస్‌టుడే :** యువత క్రీడల్లో రాణించాలని తెరాస నాయకుడు చంద్రశేఖర్ అన్నారు. బుధవారం బీరంగూడకు చెందిన క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీరంగూడ క్రికెట్ జట్టు అన్ని పోటీల్లో గెలుపొందాలన్నారు. క్రీడల్లో రాణించడంతో ఆరోగ్యం, ఉపాధి లభిస్తుందన్నారు.

# వ్యర్థాలకు నిలయాలు.. నీటివనరులు


దుర్గంధపూరితంగా తిమ్మక్కచెరువు

**పటాన్‌చెరు, న్యూస్‌టుడే:** పటాన్‌చెరు, రామచంద్రాపురం, అమీన్‌పూర్ ప్రాంతాలకు చెందిన నీటి వనరులు వ్యర్థాలకు నిలయాలుగా మారుతున్నాయి. ఇళ్ల నుంచి విడుదల అయ్యే వ్యర్థాలు నేరుగా చెరువులు, కాలువల్లోకి పంపుతున్నారు. ఆహ్లాదకరంగా ఉండాల్సిన నీటి వనరులు దుర్గంధపూరితంగా మారుతున్నాయి. ఇందుకు సంబంధించి చిన్న చర్యలు తీసుకుంటే సరిపోతుంది. సాకి, తిమ్మక్క చెరువులు పూర్తిగా మురుగు నీటిని పంపడానికి గుంతగా మార్చారు. అటుగా వెళ్లే వారికి దుర్వాసనతో ఇబ్బంది తప్పడం లేదు. సాకి చెరువు జాతీయ రహదారికి ఆనుకొని ఉండటంతో దారిన పోయేవాళ్లు కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. దీనిపై అధికారులు హెచ్చరిక బోర్డు పెట్టారు. అయినా మార్పు రాలేదు. పట్టణ మధ్య భాగంలో ఉన్న తిమ్మక్క చెరువు విషయంలో చుట్టుపక్కల నివాసితులకు ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయి. అమీన్‌పూర్ చిన్నవాగులో చుట్టుపక్కల కాలనీవాసులు ఇష్టానుసారంగా వ్యర్థాలు పారబోస్తున్నారు. అక్కడ పంచాయతీ వారు బోర్డు పెట్టినా ప్రయోజనం లేకుండా పోయింది.


వ్యర్థాలతో సాకి చెరువు


ఇస్కబావి వద్ద ఇలా..

## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

**రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే :** భారతీనగర్ డివిజన్ పరిధిలో విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతులు జరుగుతున్నందున సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ రామకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎల్ఐజీ కాలనీకి పూర్తిగా సరఫరా నిలిపివేస్తున్నామని చెప్పారు.

## ఆలయ నిర్మాణానికి సాయం

**గుమ్మడిదల:** ఆండూర్ గ్రామంలో నిర్మించనున్న ఎల్లమ్మ దేవాలయానికి దాత కాటా శ్రీనివాస్‌గౌడ్ రూ.50వేల సాయం అందజేశారు. గ్రామస్థులతో ఆలయం నిర్మాణం విషయమై చర్చించి తమవంతుగా సాయం చేయనున్నట్లు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, గ్రామ పెద్దలు సురేష్, రాజు, గ్రామ కేఎస్‌జీ యువ సేన సభ్యులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని మహిళకు తీవ్రగాయాలు

**పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే:** జాతీయ రహదారిపై కారు ఢీకొని ఓ మహిళ తీవ్రంగా గాయపడిన ఘటన ఇది. పటాన్‌చెరు ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పటాన్‌చెరు పట్టణం లక్కదొడ్డికి చెందిన భారతమ్మ ఇక్రిశాట్ సమీపంలో ఉన్న ఎస్బీఐ బ్రాంచిలో పింఛన్ తీసుకుని జాతీయ రహదారి దాటుతోంది. పటాన్‌చెరు నుంచి రామచంద్రాపురం వైపు కారు నడుపుతున్న నర్సింహారెడ్డి భారతమ్మను బలంగా ఢీ కొట్టాడు. దీంతో ఆమె తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రి తరలించారు.



## చెరువులలో మట్టి నమూనాల సేకరణ


మట్టి నమూనాలు సేకరిస్తున్న వ్యవసాయ అధికారిణి

**గుమ్మడిదల :** మిషన్ కాకతీయ పనులు చేపట్టడానికి మట్టి నమూనాలను సేకరిస్తున్నట్లు జిన్నారం వ్యవసాయ అధికారిణి మనోజ తెలిపారు. బుధవారం ఆండూర్ గ్రామ పరిధిలోని చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలలో మట్టి నమూనాలను సేకరించారు. త్వరలో మిషన్ కాకతీయ పనులకు మట్టి తవ్వకాలకు అనువైన చెరువులను, కుంటను గుర్తించడానికి నమూనాలను సేకరిస్తున్నామని, వాటి ఫలితాల ఆధారంగా తవ్వకాలు చేసే అవకాశం ఉందన్నారు.

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కాట సుధారాణి


నియామకపత్రం అందిస్తున్న జిల్లా అధ్యక్షురాలు

**అమీన్‌పూర్, న్యూస్‌టుడే :** పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా కాట సుధారాణిని నియమించారు. బుధవారం సంగారెడ్డిలో జరిగిన ఓ కార్యక్రమంలో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మలా జయప్రకాశ్‌రెడ్డి సుధారాణికి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. తనకు నియోజకవర్గ అధ్యక్షురాలిగా నియమించిన నిర్మలారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు సునితారెడ్డిలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## సమాజ సేవలో భాగస్వాములు కావాలి

**నందికంది, సదాశివపేట:** విద్యార్థులు చదువుకుంటూనే సమాజ సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని సదాశివపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అంజన్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని నందికంది గ్రామంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శీతాకాల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.

## ముంచెత్తిన మంచు


మెదక్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై

**గుమ్మడిదల, న్యూస్‌టుడే:** గుమ్మడిదల పరిసర గ్రామాల్లో ఉదయం భారీగా మంచు కురుస్తోంది. దీంతో రోడ్డుపై ఏమీ కనిపించని పరిస్థితి. మెదక్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై అన్నారం వద్ద మంచు మూలంగా అరగంట పాటు వాహనాలు నిలిచి పోయాయి. లైట్లు వేసుకున్నా.. ముందు వచ్చే వాహనం కనిపించని తీరులో మంచు కురిసింది. కొత్తపల్లి, నల్లవల్లి గ్రామాలలోనూ ఇదే పరిస్థితి నెలకుంది.

## ఎస్టీయూ కాలసూచిక ఆవిష్కరణ



కాలసూచిక ఆవిష్కరిస్తున్న ఎంఈఓ

**రామచంద్రాపురం రూరల్:** రామచంద్రాపురం మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘానికి చెందిన కాలసూచికను మండల అధికారి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, శంకర్‌బాబు, ప్రతాప్‌రెడ్డి, ఈశ్వరప్రసాద్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## సీఐటీయూ, టీమాస్ ఆధ్వర్యంలో నిరసన

**సంగారెడ్డి టౌన్:** మహారాష్ట్రలో దళితులపై దాడులు చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక కొత్త బస్టాండ్ ఎదుట ప్రధాన రహదారిపై నిందితుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య, టీమాస్ ఫోరం జిల్లా అధ్యక్షులు అనంతయ్య మాట్లాడారు. దళితులపై అకారణంగా దాడి చేశారని ఆరోపించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు పెరిగాయన్నారు. దాడిచేసిన వారిని అరెస్టు చేయకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు యాదవరెడ్డి, మహబూబ్, రవి, రమేశ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ చాటితే భవిత

**సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే:** క్రీడల్లో ప్రతిభచాటితే ఉజ్వల భవిత ఉంటుందని స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రకుమార్ పేర్కొన్నారు. బుధవారం యువ తరంగం కార్యక్రమంలో భాగంగా కళాశాల స్థాయి క్రీడాపోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.

### శ్రీనివాస్‌ను నియమించడం
## హర్షించదగ్గ విషయం

**పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే:** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను నియమించడం హర్షించదగ్గ విషయం అని ఎస్సీఆర్పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డప్పుయాదయ్య అన్నారు. పటాన్‌చెరులో మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీల సంక్షేమాన్ని గత ప్రభుత్వాలు మరిచాయని ఆరోపించారు.

## 'అనాథ శరణాలయాన్ని దత్తత తీసుకుంటాం'

**సంగారెడ్డి మున్సిపాలిటీ:** శాంతి నగర్‌లోని దివ్యదిశ అనాథ శరణాలయాన్ని ఏడాది పాటు దత్తత తీసుకుంటామని వాసవీ క్లబ్ రీజినల్ ఛైర్మన్ వనం నరేందర్ అన్నారు. బుధవారం సాయంత్రం దివ్యదిశలో అనాథ పిల్లలకు కిరణా వస్తువులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి నెలా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించి సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో చందా శ్రీధర్, మిరియాల జ్యోతి, భానుప్రియ, ప్రసన్న, చందా శ్రీదేవి, మాధురి, కట్కం శ్రీనివాస్, ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో టీమాస్ సభ్యుల పర్యటన

**గంగారం, మందాపూర్, (కొండాపూర్):** టీ-మాస్ సభ్యులు బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. గంగారం, మందాపూర్, మాచేపల్లి, మన్‌సాన్‌పల్లి గ్రామాల్లో ఇంటింటా తిరిగి సమస్యలపై సర్వే చేశారు. ప్రజలతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా టీ-మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు యాదగిరి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అర్హులకు రెండు పడక గదుల ఇళ్లు, దళితులకు మూడు ఎకరాల భూపంపిణీ పథకాల ఊసే లేదని ఎద్దేవా చేశారు. మండల కన్వీనర్ రాంచందర్, నేతలు నర్సింహారెడ్డి, రాజయ్య, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# చిరు తిండి.. ఆరోగ్యం దండి!

**● చిరు ధాన్యాలతో ఆహారపదార్థాల తయారీ ● డీడీఎస్ ఆధ్వర్యంలో మహిళల ప్రయత్నం**



డీడీఎస్ కాలనీలోని ఉత్పత్తుల కేంద్రం

**న్యూస్‌టుడే, జహీరాబాద్ :**

**సం**ప్రదాయ పంటలు, చిరుధాన్యాల ఉత్పత్తుల పరిరక్షణకు కృషిచేస్తున్న డీడీఎస్ (కమ్యూనిటీ ప్రొడక్షన్ సెంటర్) పోషక విలువలతో కూడిన 'చిరు తిండ్ల' తయారికి శ్రీకారం చుట్టింది. సేంద్రియ విధానంలో పండిస్తున్న ధాన్యాలను సేకరించి వాటి ద్వారా పోషక విలువలు కల్గిన ఆహారాన్ని తయారు చేస్తోంది.

### ఇదిగో ఇలా..

సంప్రదాయ ఆహారాన్ని మరచి పోతున్నాం. ముఖ్యంగా చిన్నారులు నేడు విపణిల్లో లభించే రకరకాల పదార్థాలను కొనుగోలు చేస్తున్నారు. వారిటో రసాయనాలు, రంగులు, కల్తీ నూనేలతో చేస్తున్న చిరుతిండ్లపై ఎక్కువ ఆసక్తిని చూపుతున్నారు. దీంతో అనార్యోం పాలవుతున్నారు. వారు ఎక్కువగా తీసుకుంటున్న వాటిని పోలే ఆకృతుల్లో, నమూనాల్లోనే చిరు ధాన్యాలతో రకరకాల పదార్థాలను జహీరాబాద్‌లోని డీడీఎస్ కేంద్రం తయారు చేస్తోంది. దీంతో పోషక విలువలను అందించడంతో పాటు, పలువురికి ఉపాధిని లభిస్తోంది. బేకరీ, మిఠాయి దుకాణాలు, పాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో తయారు చేసే ఆహార పదార్థాలను పోలినవే ఇక్కడ తయారు చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. వీటి తయారికి పట్టణ శివారులోని డీడీఎస్ కాలనీలో నెల రోజుల క్రితం ప్రారంభించిన కేంద్రంలో తయారు చేస్తున్నారు. ఇక్కడ సిద్ధం చేస్తున్న వివిధ ఆహార పదార్థాలకు డిమాండ్ బాగా పెరుగుతోంది. జొన్న, తైద మురుకులు, కారం గవ్వలు, జొన్న చెక్కెర కేకు, పేనీలు, సజ్జబెల్లం కేకులు, సజ్జతేనే కేక్‌లు, జొన్నబెల్లకేక్‌లు, జొన్న పొంగల్, కొర్రకిచిడీ, తైదబెల్లంకేక్, తైదతేనే కేక్, కప్‌స్వీట్, జొన్న కొబ్బరి మిఠాయి, కొర్ర కొబ్బరి మిఠాయి, రాగి కొబ్బరి మిఠాయి, తైద మిఠాయి గవ్వలు, తైదసేమియా, జొన్నసేమియా, ఉలవసూప్, తైదరోజ్‌కుక్కీస్, జొన్నపాపడ్, తైద కారం గవ్వలు తదితర వస్తువులు తయ్యారు చేస్తున్నారు. పూర్తిగా వర్షాధారంపై సేంద్రియ విధానంలో పండే చిరుధాన్యాలతో తయారు చేస్తున్నందున.. ఆయా ఆహార పదార్థాల్లో పోషకాలు మెండుగా ఉంటాయని కేవీకే గృహవిజ్ఞాన శాస్త్రవేత్త భార్గవి తెలిపారు. వంద గ్రాముల మురుకుల్లో శక్తి 304 క్యాలరీలు, కార్బొహైడ్రేడ్లు 69.0 గ్రాములు, ప్రొటీన్లు 14.1 గ్రాములు, పీచు 8.61 గ్రాములు, క్రొవ్వు 24.3 గ్రాములుంటాయి. వీటిని తినడంతో అనేక ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు.


తయారు చేస్తున్న మహిళలు

### మహిళలకు ఉపాధి.. రైతులకు చేయుత

ప్రస్తుతం పస్తాపూర్ శివారులో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని పూర్తిగా మహిళలే నిర్వహిస్తున్నారు. వారంతా ఇక్కడ పనిచేయడంతో ఉపాధి లభిస్తోంది. వారికి ఆయా వంటకాలపై ప్రత్యేక శిక్షణను ఇప్పించడమే కాకుండా, అందుకు అవసరమైన యంత్ర పరికరాలు, ఇతర వస్తువులు, ముడి సరకులు సంస్థ ద్వారా సరఫరా చేస్తోంది. ఈ ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు చిరు ధాన్యాలను పండిస్తున్నందున వారి ఉత్పత్తులకు విపణిల్లో గిట్టుబాటు ధరలు లభించకపోవటంతో తీవ్ర నిరాశకు గురౌతున్నారు. రైతుల పంటలను నేరుగా సేకరించి వినియోగించడంతో చాలా మంది అన్నదాతలకు ఊరట లభిస్తోంది.


మరల ద్వారా ముడి సరుకుల తయ్యారు చేస్తున్న మహిళలు

### ప్రత్యేకంగా స్టాళ్లు

ఇక్కడి ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉంచడానికి జహీరాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్ సహా బీదర్ పట్టణాల్లో ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల నుంచి వీటి కోసం ముందస్తు ఆర్డర్లు వస్తున్నాయని తెలిపారు. ఈ దిశగా ఉత్పత్తులను కూడా పెంచనున్నట్లు కేంద్రం బాధ్యులు స్వప్న, విజయ తెలిపారు.


మురుకులు

# స్వచ్ఛతకు ముందుకు రండి

**● ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి**

**మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే:** ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురు చూడకుండా... ప్రజలు తమంతటా తామే చైతన్యవంతులై పరిసరాలను బాగుజేసుకోవాలని ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక నాలుగో వార్డులోని పద్మశాలీ భవనంలో మహిళలకు చెత్త బుట్టలు, సంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో జిల్లా కేంద్రం ఏర్పడిందని, అందుకు తగ్గట్టు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. గోదావరి నీటిని హైదరాబాద్‌కు తరలిస్తున్నందున మంజీరా జలాలను ఉమ్మడి మెదక్ జిల్లావాసులకు ఉపయోగపడేలా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ప్రపంచ బ్యాంకు నిధులు రూ.50 కోట్లతో జలజాలం పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు, రూ.50 కోట్లతో ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపట్టడం ద్వారా మెదక్ పట్టణానికి కళ వచ్చిందన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు విద్యుత్తు సరఫరా చేస్తోందని, మెదక్‌లో వంద పడకల మాతా శిశు సంరక్షణ కేంద్రం మంజూరైందని తెలిపారు. పట్టణాన్ని బహిరంగ మలవిసర్జన రహితంగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలిచారని, తడి, పొడి చెత్తను వేరు చేసి ఇంటికి వచ్చే సిబ్బందికి ఇవ్వాలని సూచించారు. చెత్తను ఆరుబయట పడేయకుండా, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మొక్కలు నాటి వాటిని పెంచడం ద్వారా రానున్న తరాలకు ఆరోగ్యకర వాతావరణాన్ని అందజేయాలని ఉప సభాపతి సూచించారు. పురపాలిక అధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెదక్ బల్దియా పోటీ పడుతోందని తెలిపారు. పట్టణ అభివృద్ధికి ప్రభుత్వానికి రూ.25 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. ఈ సందర్భంగా మహిళలకు చెత్తబుట్టలు, సంచులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకటరమణ, సలాం, నర్సింలు, విజయలక్ష్మి, రాధ, చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రావు, మెప్మా పీఆర్పీ సునీత, సీవోలు దేవపాల, సంధ్య పాల్గొన్నారు.


చెత్తబుట్ట, సంచిని ఇస్తున్న ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి

## వరంగల్‌లో 7న పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక



# క్రమబద్ధీక'రణం'!

**ఖజానాలోనే రూ.25కోట్లు ● దరఖాస్తుల తిరస్కరణ.. రుసుం తిరిగి చెల్లించని వైనం**

ఈనాడు-హైదరాబాద్

**బాధితుల ఆందోళన**

స్థలాల క్రమబద్ధీకరణ కోసం ప్రజలు చెల్లించిన సొమ్ము రూ.25కోట్లు ఖజానాలోనే మూలుగుతోంది. సొమ్ము తమకు ఎప్పుడు ఇస్తారా అని.. బాధితులు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం హైదరాబాద్ మహానగరంలో దాదాపు రెండేళ్ల కిందట ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. పేదల వద్ద ఉన్న 125గజాలలోపు స్థలాన్ని జీఓ 58కింద ఉచితంగా క్రమబద్ధీకరించారు. అయితే ఇంత కంటే ఎక్కువ ప్రభుత్వ స్థలంలో ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్న వారి కోసం జీఓ 59 విడుదల చేసింది. దీనిలో భాగంగా డబ్బులు కట్టి నివాసం ఉండేవారు సదరు స్థలాలను క్రమబద్ధీకరించుకోవాలి. మార్కెట్ విలువ ప్రకారం స్థలం విలువను లెక్కగట్టి ఆ సొమ్మును నాలుగు విడతల్లో చెల్లించేలా జీఓ 59లో పేర్కొన్నారు. అయితే దరఖాస్తుదారులు అనేక మంది తమ దరఖాస్తుతోపాటు 25శాతం సొమ్మును కూడా వెంటనే చెల్లించారు.

**క్రమబద్ధీకరణకు దూరం:** దరఖాస్తు చేసుకున్నవారిలో కొందరి దరఖాస్తులను వివిధ కారణాల వల్ల తిరస్కరించారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనలకు వెళ్లినప్పుడు దరఖాస్తుదారులు క్రమబద్ధీకరించమని కోరిన స్థలాలు నిబంధనలకు అనుకూలంగా లేవని తేలింది. నగర శివారుల్లో ప్రత్యేకంగా రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నం, కందుకూరు, చేవెళ్ల తదితర ప్రాంతాల్లో వచ్చిన దరఖాస్తులు అనేకం నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. ఇందులో కొందరు లేఅవుట్లలోని సామాజిక స్థలాల్లో ఇళ్లు కట్టుకోవడం.. మరికొందరు చెరువుల స్థలాల్లో నివాసాలు ఏర్పరుచుకోవడం.. తదితర విషయాలు వెలుగుచూశాయి. దీంతో అధికారులు ఆయా స్థలాలను క్రమబద్ధీకరణ దరఖాస్తులను తిరస్కరించారు.

**తిరస్కరణ ఇలా..** క్రమబద్ధీకరణ కోసం మొత్తం సుమారు 3700 దరఖాస్తులు వచ్చాయి. అందులో అధికారులు 1670 తిరస్కరించారు. రాజేంద్రనగర్ మండల పరిధిలో సుమారు 1287 దరఖాస్తుల్లో 681 తిరస్కరణకు గురయ్యాయి. కందుకూరు ప్రాంతంలో 732 మంది తమ స్థలాలు క్రమబద్ధీకరించాలని కోరితే ఇందులో 337మంది దరఖాస్తులు అనర్హమైనవని గుర్తించి పక్కన పెట్టేశారు. వివిధ మండలాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అయితే ఈ దరఖాస్తుదారులు తమ నివాస స్థలాల క్రమబద్ధీకరణ కోసం చెల్లించిన తొలి విడత వాయిదా సొమ్ము మాత్రం ఇంకా విడుదల కాలేదు. ఒకవైపు స్థలాలు క్రమబద్ధీకరణకు నోచుకోకపోగా.. మరోవైపు కట్టిన సొమ్ము కూడా ఖజానాలోనే ఉండిపోవడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఈ విధంగా సుమారు రూ.25కోట్లు ప్రభుత్వ ఖజానాలో ఉందని సమాచారం. గతంతో రెండు మూడు సార్లు క్రమబద్ధీకరణ సొమ్ము విడుదలకు ఆదేశాలు వచ్చినా.. ఆ తరవాత వెంటనే ఖజానాపై ఆంక్షలు విధించడంతో నిధుల విడుదల సాధ్యం కాలేదు.

## లెక్కల్లో భూమాయ!

**(మొదటిపేజీ తరువాయి)** విషయంలో స్థిరాస్తి వ్యాపారుల చేతివాటం ఏమైనా ఉందేమోననే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. 343 సర్వే సంఖ్యకు చెందిన భూములన్నీ పూర్తిగా రంగారెడ్డి జిల్లాకు ఆనుకొని ఉండటమే ఇందుకు కారణమని రెవెన్యూ యంత్రాంగం అనుమానిస్తోంది. గతంలో రామచంద్రాపురం మండలం వెలిమెల గ్రామంలో 310 సర్వే సంఖ్యకు చెందిన 53.23 ఎకరాల భూమి విషయంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన నాయకులు మాయాజాలం సృష్టించిన ఆరోపణలు వచ్చాయి. ఇటీవల రెవెన్యూ అధికారులు కఠినంగా వ్యవహరించి ఆయా భూములను వెనక్కి తీసుకొని, వాటికి సంగారెడ్డి జిల్లాకు చెందిన 615 సర్వే సంఖ్యను కేటాయించారు. అదే తరహాలో ఇక్కడ జరిగి ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. అమీన్‌పూర్‌కు చెందిన రెవెన్యూ గ్రామ పటాన్ని పరిశీలిస్తే సరిహద్దులు స్పష్టంగా ఉన్నాయి. పక్క జిల్లాలోని ఆలయం వరకు భూములు ఉన్నాయని అందులో ఉంది. సమీప కాలనీకి ఆనుకొని ప్రైవేటు సర్వేనంబరు వేసి ఆక్రమణలు జరుగుతున్నట్లు ప్రచారం అనుమానాలు ఉన్నాయి. సర్వే విభాగానికి చెందిన అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయిలో డిజిటల్ సర్వే నిర్వహించి వివరాలు సేకరించాలని ఇటీవల అధికారుల అంతర్గత సమీక్షలో నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## సింగూరుకు గోదావరి నీళ్లు తెస్తాం

**(మొదటిపేజీ తరువాయి)** విమర్శించడం తగదని మండిపడ్డారు. ప్రభుత్వంపై రైతులకు నమ్మకం ఉండటంతో ఎవరూ అడ్డు చెప్పలేదని... సింగూరులో పది టీఎంసీల నీరున్నా సాగుకు విడుదల చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. రానున్న కాలంలో గోదావరి జలాలతో సింగూరును నింపుతామని, రైతులు ఆలోచించి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. వరి పంట మాత్రమే కాకుండా ఆరుతడి పంటలపై దృష్టిసారిస్తే లాభాలు ఆర్జించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో నీటి పారుదలశాఖ ఈఈ రాములుగౌడ్, డిప్యూటీ ఈఈ బాలగణేష్, పంచాయతీరాజ్ శాఖ ఈఈ వేణుమాధవ్, ఏఈ కోటయ్య, సీడీసీ సంచాలకుడు జైపాల్‌నాయక్, జోగిపేట మార్కెట్ కమిటీ అధ్యక్షుడు డీబీ నాగభూషణం, తెరాస అధ్యక్షుడు గోవర్ధన్, ఉపాధ్యక్షులు దర్శన్‌రెడ్డి, సంగమేశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కనకారెడ్డి, సర్పంచులు జనార్దన్, ఎంపీటీసీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నిధులున్నా నిదానం సరికాదు

**(మొదటిపేజీ తరువాయి)** పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. రోగులకు అనుగుణంగా సిబ్బంది అందుబాటులో లేకపోవటంపై ఆసుపత్రి పర్యవేక్షకులు రాజుగౌడ్‌కు సూచనలు చేశారు. ప్రతి అయిదు పడకలకు ఒకరి చొప్పున సిబ్బంది ఉండాలని స్పష్టం చేశారు. పాలనాధికారి వెంట జిల్లా ఇన్‌ఛార్జి వైద్యాధికారిణి గాయత్రీదేవి, జిల్లా వైద్య విధాన పరిషత్ పర్యవేక్షకులు డాక్టర్ కె.రాజుగౌడ్, ఆర్ఎంఓ సంగారెడ్డి, ఆర్‌బీఎస్‌కే జిల్లా సమన్వయకర్త శశాంక్‌దేశ్ పాండే తదితరులు ఉన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు

**సిద్దిపేట టౌన్:** ఇళ్లను పురపాలిక నిబంధనలకు అనుగుణంగా నిర్మించాలని మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు అన్నారు. ఎల్‌ఆర్ఎస్ అనుమతి పత్రాలు, భవన నిర్మాణ అనుమతి పత్రాలను లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతుల కోసం ఎవరికి అదనంగా డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. సిద్దిపేట మున్సిపల్ కార్యాలయాన్ని మంచిర్యాల కమిషనర్ శ్రీకాంత్ సందర్శించారు. మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం స్థానిక మందపల్లి యార్డు, వైకుంఠ ధామం, స్మృతివనం, కోమటిచెరువు తదితర వాటిని చూశారు. ఆర్వో వెంకట్ నారాయణ, కౌన్సిలర్లు ఉన్నారు.

# వ్యవసాయ విద్యార్థుల క్షేత్ర పర్యటన

**జహీరాబాద్, న్యూస్‌టుడే:** హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు బుధవారం జహీరాబాద్ ప్రాంతంలో క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చారు. రెండు బస్సుల్లో వచ్చిన విద్యార్థుల బృందం స్థానిక డీడీఎస్ కార్యాలయంతోపాటు సామూహిక రేడియో కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం జహీరాబాద్ మండల పరిధిలోని అల్గోల్‌లో పర్యటించిన విద్యార్థులు అక్కడ గ్రామ చిత్రపటాన్ని వేశారు. నేలల స్వభావం, అక్కడ సాగయ్యే పంటల వివరాలను స్థానికులకు వివరించారు. దాంతోపాటు వ్యవసాయ భూములు, వాటిల్లో సాగవుతున్న పంటల వివరాలను తెలుసుకున్నారు. అక్కడి నుంచి జహీరాబాద్ శివారులోని డీడీఎస్-కేవీకేకు వెళ్లి సేంద్రియ సాగుపై శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అల్గోల్ సర్పంచి గౌతంరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాస్, శామ్యూల్, వైద్యనాథ్, మల్లారెడ్డి, కేవీకే శాస్త్రవేత్తలు రాకేశ్, గాయత్రి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



నేలపై వేసిన గ్రామ చిత్రపటాన్ని వివరిస్తున్న విద్యార్థిని →

## నీళ్లనుకుని ఫినాయిల్ తాగి వ్యక్తి మృతి



హీరూసింగ్ (పాతచిత్రం)

**నారాయణఖేడ్:** ఖేడ్ మండల పరిషత్ కార్యాలయంలో రాత్రి కాపలాదారుగా పనిచేస్తున్న వెంకటాపూర్ పంచాయతీ పరిధిలోని కిషన్‌నాయక్‌తండాకు చెందిన హీరూసింగ్ మంచి నీళ్లనుకుని ఫినాయిల్ తాగి తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. ఖేడ్ ఎస్సై నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. హీరూసింగ్ ఈనెల 1 తెల్లవారుజామున కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఇంటి ఆవరణలో ఉన్న శౌచాలయానికి వెళ్లారు. అదే సమయంలో దాహం వేయడంతో పక్కనే ఉన్న ఫినాయల్ సీసాను మంచినీళ్లు అనుకొని తాగారు. దీంతో హీరాసింగ్ వాంతి చేసుకోడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓమ్ని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మరణించారు. మృతుడికి భార్య హీరీబాయి, ఇద్దరు కుమారులున్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రజల భాగస్వామ్యంతో సహజవనరుల పరిరక్షణ

**జగదేవపూర్, న్యూస్‌టుడే:** సహజ వనరుల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములైతే సత్వర ఫలితాలు లభిస్తాయని నాబార్డు ఉమ్మడి జిల్లా ఏజీఎం రమేశ్ అన్నారు. జగదేవపూర్ మండల పరిధి మాందాపూర్‌లో పీస్ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న వాటర్‌షెడ్ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో ఆయన మాట్లాడుతూ.. గ్రామాలకు బయట వ్యక్తులు వచ్చి చేసిన అభివృద్ధి అంతంతమాత్రంగానే ఉంటుందని, గ్రామస్థులే ఏకమై తమ అవసరాలకు అనుగుణంగా, గ్రామ వనరులను అభివృద్ధి చేసుకుంటే ఎల్లకాలం నిలుస్తాయన్నారు. నాబార్డు ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఆయా కంపెనీలను గ్రామాల అభివృద్ధిలో భాగస్వాముల్ని చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే గోద్రేజ్ కంపెనీ, నాబార్డు ఆర్థిక సహకారం రూ.4 కోట్లతో మాందాపూర్‌లో స్థానికులతో కలిసి మెగా వాటర్‌షెడ్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. దీని వల్ల మాందాపూర్‌తో పాటు గొల్లపల్లి, మునిగడప, కొండాపూర్ గ్రామాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో గోద్రేజ్ సంస్థ ప్రతినిధి కరుణాకర్, నాబార్డు కన్సల్టెంట్ ఆంజనేయులు, పీస్ సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య, సంస్థ సిబ్బంది మురళి, మల్లేశం, రామచంద్రం పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులకు.. సదవకాశం

**(మొదటిపేజీ తరువాయి)** రాణించలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఎంపీసీ, బైపీసీ చదివే విద్యార్థులకు నీట్, జేఈఈకు ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది.

### మార్చి 19 నుంచి...

పాత జిల్లాల ప్రాతిపదికన, ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో తరగతులు నిర్వహించనున్నారు. హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వ పరంగా ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించనుండగా, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకుల సంఘాల ప్రతినిధులు స్వచ్ఛందంగా విద్యార్థులకు ఆయా ప్రవేశ పరీక్షలపై శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. మార్చి 15వ తేదీతో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ముగియనుండగా 19వ తేదీ నుంచి తరగతులను ప్రారంభించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. రెండు నెలల పాటు తరగతులు కొనసాగుతాయి. ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులకు అవకాశం ఉంటుంది. ఈ మేరకు ఆసక్తి ఉన్న విద్యార్థుల జాబితా రూపొందించి పంపాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ అశోక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రిన్సిపాళ్లు జాబితా రూపొందించే ప్రక్రియ చేపట్టారు.

### తొలుత వంద మందికి...

కమిషనర్ ఆదేశాలకు అనుగుణంగా ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న వారిలో ఆసక్తి కనబరచిన వారి పేరు, చదువుతున్న గ్రూపు, పదవ తరగతిలో సాధించిన జీపీఏ, చిరునామా, చరవాణి నెంబరు సేకరిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 50 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఆయా కళాశాలలకు చెందిన 50 మంది విద్యార్థులు, 50 మంది విద్యార్థినులకు కలిపి మొత్తం వంద మందికి శిక్షణ ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. 'భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ఇది చక్కని అవకాశం. ఇంజినీరింగ్, మెడిసిన్ చేయాలనుకునే విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి' అని కొల్చారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అశోక్ పేర్కొన్నారు



## 'ఏ' లక్ష్యంగా ముందుకు సాగాలి

గ్రేడింగ్ విధానం అమలులోకి రావటంతో ప్రభుత్వం, ప్రైవేటు ఐటీఐల మధ్య పోటీ నెలకొననుంది. 'ఏ' గ్రేడ్ లక్ష్యంగా ముందుకుసాగనున్నారు. సొంత భవనాల కోసం ప్రయత్నిస్తున్నాయి. ప్రస్తుతం నిర్వహిస్తున్న కళాశాలల్లో సదుపాయాల కల్పనపై దృష్టిసారించడంతో పాటు.. 'ఏ' గ్రేడ్ సాధిస్తే విద్యార్థులు ఎక్కువ మంది తమ కళాశాలలో చేరతారని ప్రైవేటు కళాశాలలు భావిస్తున్నాయి. అంతేకాదు.. ఏ గ్రేడ్ సాధించిన కళాశాలల్లో చదివిన విద్యార్థులకు కోర్సు పూర్తిచేసిన తర్వాత పరిశ్రమలు, సంస్థల్లో ఉపాధి అవకాశాలు మెరుగు కానున్నాయి. కనీస వసతులు లేకుండా షెడ్డుల్లో ఐటీఐలను నిర్వహిస్తున్న యాజమాన్యాలు వసతుల కల్పన దిశగా ముందుకు సాగనున్నాయి.


# నాణ్యత పెరగాలి.. గుర్తింపు రావాలి..!

- ఐటీఐలకు ఇక గ్రేడింగ్
- వసతుల మెరుగుకు అవకాశం
- 'ఏ' గ్రేడ్ సాధిస్తే భారీగా నిధులు

- జిల్లాలో మొత్తం ఐటీఐ కళాశాలలు: 18
- ప్రభుత్వ ఐటీఐలు: 4 ● ప్రైవేటు ఐటీఐలు :14
- మొత్తం విద్యార్థులు: 5,470

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్ని తీర్చిదిద్దాలి. తద్వారా ఉపాధి, ఉద్యోగావకాశాలకు మార్గం సుగమం అవుతుంది. ఇదే ఉద్దేశంతో ప్రభుత్వం పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్)లను ఏర్పాటు చేసింది. ఉద్దేశం మంచిదే అయినా.. ఆశించిన లక్ష్యం నెరవేరని పరిస్థితి నెలకొంది. కొంతమంది విద్యార్థులు మాత్రమే తమ ప్రతిభతో అవకాశాలు దక్కించుకోగలుగుతున్నారు. మిగతా వారు ఐటీఐ కోర్సు పూర్తిచేసినా.. ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగానే మిగులుతున్నారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేటు ఐటీఐలలోనూ ఇదే తీరు నెలకొంది. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ విధానంలో మార్పు తీసుకురావాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే ఐటీఐ కళాశాలలకు ఇక మీదట గ్రేడింగ్ విధానం అమలు చేయాలని నిర్ణయించింది. దీనిపై 'న్యూస్‌టుడే' కథనం.



ఐటీఐలో సాధన చేస్తున్న విద్యార్థులు

### జిల్లాలో 5,470 మంది విద్యార్థులు

జిల్లాలో నాలుగు ప్రభుత్వ ఐటీఐలు ఉన్నాయి. సంగారెడ్డిలో ప్రభుత్వ ఐటీఐలోనే జహీరాబాద్ ఐటీఐని కూడా కొనసాగిస్తున్నారు. హత్నూర, పటాన్‌చెరులోనూ ఐటీఐ కళాశాలలు ఉన్నాయి. వీటితో పాటు మరో 14 ప్రైవేటు ఐటీఐలు ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో కలిపి మొత్తం 5,470 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ఇందులో ప్రైవేటులో చదువుతున్న వారే ఎక్కువ మంది ఉండటం గమనార్హం. ప్రభుత్వ ఐటీఐలలో చదువుతున్న వారు 1,009 మంది కాగా ప్రైవేటు ఐటీఐలో చదువుతున్న వారు 4,461 మంది ఉన్నారు.

### ఈ విద్యాసంవత్సరం నుంచే...

ఐటీఐలకు ఈ విద్యా సంవత్సరం నుంచే గ్రేడింగ్ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేటు ఐటీఐలలోనూ ఇదే విధానం ఉంటుంది. ఆయా ఐటీఐల్లో సదుపాయాలు, బోధన, ఉపాధి కల్పన తదితర అంశాల ఆధారంగా గ్రేడింగ్‌లు ఇవ్వనున్నారు. ఇందు కోసం అధికారుల బృందం ఐటీఐలను సందర్శించనుంది. ఐటీఐలో విద్యార్థులకు ఎలాంటి సదుపాయాలు ఉన్నాయి..? బోధన తీరు ఎలా ఉంది? కోర్సు పూర్తిచేసిన ఉపాధి కల్పిస్తున్నారా లేదా? ఐటీఐకి సొంత భవనం ఉందా..? ఇలా వివిధ అంశాలపై ఆరా తీస్తారు. అన్ని అంశాల్లోనూ సంతృప్తి చెందితే 'ఏ' గ్రేడ్ ఇస్తారు. సంతృప్తికరంగా భావించకపోతే 'బి', 'సి' గ్రేడ్‌లతో సరిపెడతారు. ఏ గ్రేడ్ సాధిస్తే ప్రభుత్వ ఐటీఐలకు సాధారణంగా విడుదలచేసే నిధులతో పాటు అదనంగా నిధులు కేటాయిస్తారు. దీంతో విద్యార్థులకు సదుపాయాలు మెరుగుపర్చేందుకు వీలుంటుంది.

**గ్రేడింగ్‌తో ప్రయోజనం:** కురుమూర్తి, ప్రిన్సిపల్, ప్రభుత్వ ఐటీఐ, సంగారెడ్డి

గ్రేడింగ్ విధానంతో విద్యార్థులకు ప్రయోజనం ఉంటుంది. కళాశాలల్లో వసతుల మెరుగుతోపాటు నాణ్యమైన బోధనకు కూడా అవకాశం ఉంటుంది. దీని వల్ల కళాశాలలకు కూడా అదనంగా నిధులు సమకూరుతాయి. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేందుకు మార్గం సుగమం అవుతుంది. ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై పరిశ్రమల ప్రతినిధులతో మాట్లాడుతున్నాం.




సంగారెడ్డిలో ఇటీవల నిర్వహించిన రక్తదాన శిబిరం

- దానం చేస్తే జీతంతో కూడిన సెలవు
- కొత్త నిర్ణయంపై హర్షం
- జిల్లాలో 7312 మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు
- సగం మంది స్పందించినా కొరత తీరు

# రక్తనిధికి ఉద్యోగులే పెన్నిధి..!

**ప్రస్తుతం రక్తనిధి కేంద్రంలో నిల్వల తీరు..**

| రక్త గ్రూపు | యూనిట్లు |
|---|---|
| ఏ- పాజిటివ్ | 6 |
| ఏ- నెగెటివ్ | 2 |
| బి- పాజిటివ్ | 12 |
| బి- నెగెటివ్ | 1 |
| ఏబీ - పాజిటివ్ | 2 |
| ఏబీ - నెగెటివ్ | 0 |
| ఓ - పాజిటివ్ | 45 |
| ఓ - నెగెటివ్ | 2 |

జిల్లా కేంద్ర ఆసుపత్రిలో రక్తనిధి కేంద్రం




**పుల్కల్ మండలం శివ్వంపేటకు చెందిన మహిళ గత నవంబరులో జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ప్రసవానికి వచ్చారు. ఆమెకు మూడు యూనిట్ల రక్తదానం అవసరమైంది. వెంటనే అందుబాటులో ఉన్న రెండు యూనిట్లు ఆమెకు ఇవ్వగా.. మరో యువకుడిని పిలిపించి ఆమెకు అదనంగా రక్తం అందేలా ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు ఏర్పాటు చేశారు.**

**● సంగారెడ్డికి చెందిన అనిత ప్రసవం కోసం గత డిసెంబరులో జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ప్రవేశం పొందారు. అత్యవసరంలో ఆమెకు నాలుగు యూనిట్ల రక్తం అవసరమైంది. అప్పటికప్పుడు ఇద్దరు యువకులను పిలిచి రక్తదానం చేయించారు. ఆపద నుంచి గట్టెక్కడంతో ఆమె ఊపిరి పీల్చుకుంది. ఆ రోజు ఆసుపత్రిలో రక్తం లేకున్నా.. యువకులు స్పందించకున్నా.. గర్భిణిని సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించాల్సి వచ్చేది.**

న్యూస్‌టుడే, సంగారెడ్డి అర్బన్

...ఇలా జిల్లా కేంద్ర ఆసుపత్రికి నెలకు 500-700 మంది గర్భిణులు వస్తుంటారు. వారిలో 200-300 మంది రక్తం అవసరమయ్యే బాధితులు ఉంటున్నారు. ఆసుపత్రిలో సరిపడా నిల్వలు ఉంటే సరేసరి.. లేనప్పుడు కొందరు యువకులను పిలిపించి సమస్యను పరిష్కరిస్తున్నారు. వారు స్పందించని సమయంలో ఆపదలో ఉన్నవారి ఆందోళన అంతాఇంతా కాదు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడినవారు, ప్రసవాలు, శస్త్రచికిత్సలకు తప్పనిసరిగా రక్తం అవసరమవుతోంది. తాజాగా రక్తదానం చేసే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇకపై వేతనంతో కూడిన సెలవును మంజూరు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గుర్తింపు పొందిన రక్త నిధి కేంద్రాల్లో పనిదినాల్లో దానం చేసిన వారికి.. సంవత్సరానికి గరిష్ఠంగా నాలుగుసార్లు అవకాశం వర్తించనుంది. ఈ నేపథ్యంలో జిల్లాలో రక్త నిధి, నిల్వలు, అవసరం తీరుపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.




### జిల్లా కేంద్రంలో రక్తనిధి కేంద్రం

జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ఉన్న సంగారెడ్డిలో 1000 యూనిట్ల సామర్థ్యమున్న రక్తనిధి కేంద్రం ఉంది. ఇక్కడి నుంచి జిల్లాలోని పటాన్‌చెరు, జహీరాబాద్, నారాయణఖేడ్, ఉమ్మడి మెదక్ జిల్లాలోని మెదక్‌కు సైతం యూనిట్లను సరఫరా చేస్తారు. జిల్లాకు సగటున నెలకు 300-600 యూనిట్ల రక్తం అవసరం ఉంటోంది. ఈ ఆసుపత్రి ఆధ్వర్యంలో గత ఏడాది జనవరి నుంచి డిసెంబరు 31 వరకు 59 శిబిరాలు నిర్వహించారు. 3,500 మంది రక్తందానం చేశారు. అంటే 3500 యూనిట్లను మాత్రమే సేకరించగలిగారు. వీరిలో అత్యధికులు యువకులు, గతంలో రక్తదానం చేసిన వారే ఉండటం గమనార్హం.

**జిల్లాలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు**

- బీహెచ్ఈఎల్ : 3036
- బీడీఎల్ : 1254
- బీఎస్ఎన్ఎల్ : 124
- ఓడీఎఫ్ : 2345
- ఇక్రిసాట్ : 236
- తపాలా శాఖ : 254
- రైల్వే ఉద్యోగులు: 63

**జిల్లాలో రహదారుల ప్రమాదాలు**

| సంవత్సరం | ప్రమాదాలు | మృతులు | క్షతగాత్రులు |
|---|---|---|---|
| 2015 | 928 | 462 | 861 |
| 2016 | 900 | 454 | 990 |
| 2017 | 798 | 358 | 954 |

### రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో...

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. 2016-17లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 39 రక్త దాన శిబిరాలు చేపట్టగా 1,175 మంది రక్త దానం చేశారు.
- 2017 ఏప్రిల్ నుంచి డిసెంబరు 31 నాటికి 17 శిబిరాలు నిర్వహించగా.. 457 మంది రక్త దానం చేశారు.



**65 సార్లు రక్త దానం చేశా:** శ్రీనివాస్, యువకుడు జహీరాబాద్

1994 నుంచి రక్త దానం చేస్తున్నా. దారిన వెళ్తుండగా ఓ చిన్నారి గాయపడింది. తీవ్ర రక్తస్రావమైంది. వెంటనే నేను స్పందించి ఆ అమ్మాయికి రక్తదానం చేశా. అలా ఇప్పటి వరకు 65 సార్లు రక్తదానం చేశా. పోలీసు అమర వీరుల దినోత్సవం, ఎయిడ్స్ దినోత్సవం, జిల్లాలో ఎక్కడ శిబిరాలు నిర్వహించినా.. పాల్గొంటున్నా. 0- పాజిటివ్ రక్తం గ్రూపు నాది. 99513 33436, 98660 45677 నంబర్‌కు అత్యవసరంలో ఫోన్‌చేస్తే రక్తం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా. నలుగురికి తెల్ల రక్త కణాలు తగ్గిన సమయంలోనూ.. ఇచ్చి ప్రాణాలు కాపాడా. నాకు ఎంతో సంతోషకరం. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యాధికారి మోజీరాం రాథోడ్ చేతుల మీదుగా జ్ఞాపిక అందుకున్నా.



**ఆర్మీ ఉద్యోగులే నాకు స్ఫూర్తి:** అనిల్‌కుమార్, జిల్లా కోర్టు ఉద్యోగి

దేశం కోసం విధులు నిర్వహిస్తున్న సైనికులను స్ఫూర్తిగా తీసుకొని రక్తదానం చేయాలని నిర్ణయం తీసుకున్నా. వారు రాత్రి పగలూ అనే తేడా లేకుండా దేశం కోసం ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారు. మనం వారిని స్ఫూర్తిగా తీసుకొని ఆపదలో ఉన్నవారికి రక్తం ఇవ్వడానికి ముందుకు రావాలి. 2002 సంవత్సరం నుంచి రక్తదానం చేస్తున్నా. ఇలా ఇప్పటి వరకు 47 రక్తదానం చేశా. నాది 0- పాజిటివ్ గ్రూప్.. ఆపదలో ఉన్నవారు రక్తం అవసరమైతే 96665 55993 చరవాణి నంబర్‌కు కాల్ చేయాలి.



**అత్యవసరంలో ప్రాణాలు కాపాడేందుకు..**

– చంద్రశేఖర్, ఉపాధ్యాయుడు, ర్యాకల్

అత్యవసరంలో ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం చేస్తున్నా. 2000 సంవత్సరం నుంచి రక్తదానం చేస్తున్నా. మనకు అత్యవసరంలో అవకాశం ఉంటుందన్న నమ్మకంతో ఇతరులకు ఇవ్వడంతో సంతృప్తిగా ఉంటోంది. బి పాజిటివ్ గ్రూప్ నాది. 94408 80030 చరవాణి నంబరుకు కాల్‌చేస్తే అత్యవసరంలో ఉన్నవారికి రక్తదానం చేస్తా. స్వామి వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నా. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బాధితులకు ప్రాణదానం చేయనుంది. ఉద్యోగులంతా స్పందిస్తే జిల్లాలో కొరత తీరినట్లే.



## చెరకు బండి.. ప్రమాదమండి..!



అసలే ఇరుకిరుకు రహదారి.. ప్రమాదకర స్థితిలో చెరకు లోడుతో వాహనాలు వెళ్తున్నాయి. దీంతో స్థానిక వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. సంగారెడ్డి వ్యవసాయ కళాశాల రోడ్డు నుంచి మామిడిపల్లికి వెళ్లే మార్గంలో ఇలా వాహనాలు ఎదురెదురుగా వచ్చాయి. అక్కడ ఉన్న విద్యుత్తు తీగలకు చెరకు వాహనం తగిలింది. అదృష్టవశాత్తు ఆ తీగలు తెగలేదు.

– చిత్రాలు: ఈనాడు, సంగారెడ్డి

# ఆలోచన... ఆచరణ

## ఆదర్శంగా నిలుస్తున్న గ్రామాలు

**కొందరి ఆలోచనలు అందరికీ నచ్చాయి. ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని వారు ఎదురు చూడలేదు. అందుబాటులో ఉన్నవాటిని సద్వినియోగం చేసుకున్నారు. సమాజంలో వస్తున్న మార్పును మంచి దిశగా అందిపుచ్చుకున్నారు. ఫలితంగా ఆ గ్రామాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయి. ఇతర గ్రామాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. పుల్కల్ మండల పరిధిలోని పలు గ్రామాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం. –న్యూస్‌టుడే, పుల్కల్**



### మిషన్ కాకతీయ మట్టితో..

**పుల్కల్** మండల పరిధిలోని ఉప్పరిగూడెం గ్రామంలో మిషన్ కాకతీయ చెరువు మట్టితో పురాతన ఆలయం పునరుద్ధరణకు నోచుకుంది. గ్రామ శివారులో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉంది. ఆదరణ లేక మరుగున పడింది. చుట్టూ లోతైన గోతులు ఏర్పడటంతో ఆనవాళ్లు లేకుండా పోయింది. ఎలాగైనా ఆ ఆలయాన్ని వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు భావిస్తున్న తరుణంలో మిషన్ కాకతీయ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచన వచ్చింది. మిషన్ కాకతీయ కింద గుడి పక్కనే ఉన్న దేవునిచెరువు మంజూరైంది. మట్టి వృథాగా తరలిపోతుంటే.. గ్రామస్థులంతా కలిసి సమష్టి నిర్ణయం తీసుకున్నారు. ఆ మట్టితో ఆలయం ముందున్న గోతులు పూడ్చాలని భావించారు. విషయాన్ని గుత్తేదారుడికి తెలిపారు. గ్రామస్థులు ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకుంటే మట్టిని తరలించడానికి సహకరిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. 3000 ట్రాక్టర్ల మట్టిని తరలించి ఆలయం చుట్టూ ఉన్న గోతులను పూడ్చారు. ప్రస్తుతం ఆలయ పరిసరాలు చదునుగా మారాయి.

### కేజ్ కల్చర్ పద్ధతిలో చేపల పెంపకం

**అన్ని** గ్రామాలకు భిన్నంగా ఆలోచించి.. ఆదర్శంగా నిలిచారు సింగూరు గ్రామస్థులు. రూ. 28 లక్షలతో పాటు 60వేల చేపపిల్లలు ఉచితంగా పొంది జిల్లాలోనే కేజ్ కల్చర్ పద్ధతికి శ్రీకారం చుట్టారు. సింగూరు గ్రామానికి చెందిన మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ ఆలోచనతో సభ్యులు ఏకీభవించారు. ప్రభుత్వం కేజ్‌కల్చర్‌కు 75శాతం రాయితీ ఇస్తోంది. యూనిట్ రూ. 30 లక్షలు కాగా.. లబ్ధిదారులు రూ. 7.50 లక్షలు చెల్లించాలి. మిగతా రూ. 22.50 లక్షలు ప్రభుత్వం చెల్లిస్తుంది. గమనించిన సంఘం సభ్యులు రూ. 2 లక్షలు పోగుచేసి కట్టారు. సంఘ సభ్యుల ఉత్సాహాన్ని గమనించిన కలెక్టర్ లబ్ధిదారులు చెల్లించే వాటాలో మిగతా రూ. 5.50 లక్షలు చెల్లించారు. వెంటనే ప్రభుత్వం కావాల్సిన సామగ్రిని అందజేసింది. సింగూరు ప్రాజెక్టులో కేజ్ కల్చర్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఇటీవలే అందులో 60వేల చేపపిల్లలు వదిలారు. 60 టన్నుల చేపల ఉత్పత్తి జరగనుంది. కిలోకు రూ. 100 చొప్పున విక్రయించినా.. రూ. 60 లక్షల ఆదాయం సంఘానికి సమకూరనుంది.





### వ్యసనాలు వీడి.. ధ్యానం వైపు..

**బస్వాపూర్** ప్రజలు గతంలో వివిధ రకాల వ్యసనాలతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొనేవారు. కానీ ఆ గ్రామ ప్రజలు ప్రస్తుతం మద్యం, పేకాట లాంటి వాటికి పూర్తిగా దూరంగా ఉంటున్నారు. అంతేకాదు.. ధ్యాన కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని.. ఆచరిస్తున్నారు. గ్రామానికి చెందిన అంజిరెడ్డి ఇంటిని పూర్తిగా ధ్యానకేంద్రంగా మార్చారు. ప్రజల్లోనూ ధ్యానంపై అవగాహన కల్పించారు. వారు ఆచరించేలా ప్రోత్సహించారు. ఒక్కొక్కరుగా ప్రారంభించి.. ప్రస్తుతం గ్రామస్థులంతా పాటించేలా చేశారు. జూదం పూర్తిగా నిలిచిపోయింది. మద్యం జోలికి పోవడం లేదు. ప్రస్తుతం ఆ గ్రామ ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయి. ఒక్కప్పుడు విద్యుత్తు బిల్లులు కట్టని గ్రామం 100 చెల్లింపుల గ్రామంగా గుర్తింపు పొందింది. ప్రతి ఇంటా మరుగుదొడ్డిని ఏర్పాటు చేసుకోవడంతో.. ఆ గ్రామానికి నిర్మల్ పురస్కారం దక్కింది.

### గ్రామస్థులంతా ఏకతాటిపై నిలిచారు

**పుల్కల్** మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడెం, లక్ష్మీసాగర్‌తండాలు సారా తయారీకి నిలయాలుగా ఉండేవి. ఈ ప్రాంతంలో తరచూ ఆబ్కారీ అధికారులు దాడులు చేసేవారు. కేసులు నమోదు చేసేవారు. ఫలితంగా గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. అలాంటి తండాల్లో నాటు సారా తయారీని నిలిపేయాలనే ఆలోచన స్థానిక యువకుల్లో వచ్చింది. వారు, ఆబ్కారీ అధికారులు పలుసార్లు గ్రామంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. తయారీతో కలుగుతున్న అనర్థాలను వివరించారు. గిరిజనుల్లో మార్పును తీసుకొచ్చారు. దీంతోపాటు ఆబ్కారీ అధికారులు ముందుకొచ్చి.. నాటుసారా తయారీని ప్రోత్సహిస్తే.. ఉపాధి మార్గాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. తండాలోని యువకులు అధికారులకు బాసటగా నిలిచారు. అందరూ ఏకమై సారా తయారు చేయమని ప్రతిజ్ఞ చేశారు. అధికారులను వెంట తీసుకెళ్లి సారా బట్టీలను ధ్వంసం చేయించారు. కొన్ని రోజులు ఇలాగే కొనసాగిన తర్వాత.. గ్రామస్థుల్లో పూర్తిగా మార్పు వచ్చింది. నాటుసారా తయారీని పూర్తిగా మానేశారు. ఆబ్కారీ శాఖ నుంచి వచ్చిన నిధులతో పశుపోషణ, పాడి, వ్యవసాయం చేసుకుంటూ ఆనందంగా జీవిస్తున్నారు.






పటాన్‌చెరు సమీపంలోని బాహ్యవలయ రహదారి వద్ద చిత్రాలివి.. చుట్టూ తిరిగి రాలేక.. ఇలా డివైడర్ పై నుంచి వాహనాలతో అడ్డదారిలో వెళుతున్నారు. ఇక్కడ పలుసార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నా.. వాహనదారులు మారడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– చిత్రాలు: ఈనాడు, సంగారెడ్డి



నగరంలోని జేఎన్‌టీ యూహెచ్ అనుబంధ గుర్తింపుతో నడుస్తున్న ఒక ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులపై సర్వే చేయగా పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.

**చరవాణిని తరగతిలో వినియోగించారా?**
- ఎ. వినియోగించిన వారు: 60శాతం
- బి. వినియోగించలేదు: 30శాతం
- సి. అప్పుడప్పుడు వినియోగిస్తాను: 10శాతం

**ఎప్పుడెప్పుడు చరవాణి వినియోగిస్తారు?**
- ఎ. ఖాళీగా ఉండి బోర్ కొట్టినప్పుడు: 60 శాతం
- బి. కాలక్షేపం కోసం: 20శాతం
- సి. అవసరమైనప్పుడే: 20శాతం

**చరవాణుల్లో నెట్ వినియోగం**
- ఎ. వినియోగించే వారు: 72శాతం
- బి. నెట్ సౌకర్యం లేదు: 28శాతం

చదువులపైనా తీవ్ర ప్రభావమంటున్న నిపుణులు

# విద్యార్థులు.. చరవాణులకు బందీలు!



- ఎప్పుడూ ఆన్‌లైన్‌లోనే..
- తరగతి గదినుంచే సంక్షిప్త సందేశాలు
- వాట్సాప్, ఫేస్‌బుక్‌ల్లోనే నిత్యం నిమగ్నం

ఈనాడు, హైదరాబాద్

చాలామంది విద్యార్థులు చరవాణులను అతిగా వినియోగిస్తూ వాటికి బందీలుగా మారుతున్నారు. విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. తరగతి గదుల్లో ఉండి కూడా కొందరు సంక్షిప్త సందేశాలు పంపిస్తున్నారు. డిగ్రీ, పీజీ విదార్థుల్లో 70 నుంచి 80శాతం మంది చేతుల్లో చరవాణులు ఉంటున్నట్లు సమాచారం. వీరిలో సగంమంది నిత్యం వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల్లో చురుకుగా ఉంటున్నారు. కొందరైతే వీడియో గేమ్‌లు ఆడుతూ, చిత్రాలు చూస్తూ, పాటలు వింటూ గడుపుతున్నారు. చరవాణుల వినియోగానికి అలవాటుపడి చదువుపై శ్రద్ధ పెట్టట్లేదని వారి తల్లిదండ్రులే మానసిక నిపుణులకు వివరిస్తున్నారు. ఈ రుగ్మతనుంచి తమ పిల్లలను ఎలా బయటపడేయాలని అడుగుతున్నారు. మానసిక నిపుణుల వద్దకు వస్తున్న కేసుల్లో ఈ తరహా ఎక్కువగా ఉంటున్నట్లు గణాంకాలు వివరిస్తున్నాయి.

## నిత్యం చాటింగ్‌ల్లోనే..

తరగతి గదిలో ఉన్నప్పుడు చాలామంది విద్యార్థులు పుస్తకాలు పెట్టుకొనే బల్లల కింద చరవాణులు పెట్టుకొని సంక్షిప్త సందేశాలు, వాట్సాప్‌లలో చిత్రాలు పంపింస్తున్నట్లు అధ్యాపకులు గుర్తిస్తున్నారు. కొందరు అధ్యాపకులు ఇలాంటి వారిని తరగతి గదినుంచి బయటకు పంపిస్తున్నారు. మరికొందరు ఏవీ పట్టించుకోకుండా బోధన పూర్తి చేసి వెళ్లిపోతున్నారని విద్యార్థులే చెబుతున్నారు. విధుల్లో ఉన్న అధ్యాపకులు చరవాణులను వినియోగించకుండా విద్యాసంస్థల యాజమాన్యాలు చర్యలు తీసుకుంటున్నాయి. విద్యార్థుల విషయంలో కూడా ఆయా విద్యాసంస్థలు చరవాణుల వినియోగంపై కఠినంగా వ్యవహరిస్తున్నాయి. ఈ నిబంధనలను చాలామంది విద్యార్థులు పెద్దగా పట్టించుకోవట్లేదనే ఆరోపణలున్నాయి.



## ఓ సంస్థ అధ్యయనం ప్రకారం...

- పట్టణాలు, నగరాల్లో డిగ్రీ, పీజీ విద్యార్థులు 80 శాతం మంది చరవాణులను విపరీతంగా వినియోగిస్తున్నారు.
- గ్రామీణప్రాంతాల్లో విద్యార్థులు 50 నుంచి 60 శాతం ఉపయోగిస్తున్నారు.
- కొందరు తిండితిప్పలు మానేసి అదేపనిగా ఆన్‌లైన్‌లో ఉంటున్నారు.
- సెల్ఫీలు తీసి సామాజిక మాధ్యమాల ద్వారా పంపించడం కొందరికి అలవాటుగా మారింది.
- వీడియో గేమ్‌లు ఆడుతూ, చాటింగ్ చేస్తూ, చిత్రాలు చూస్తూ ఎక్కువ సమయం గడపడం చేస్తున్నారు.
- ఒంటరితనంతో ఉన్నవారు మరింత ఎక్కువగా చరవాణులకు దగ్గరవుతున్నారు.



## ఇలాగైతే భవిష్యత్తు అంధకారం

విద్యార్థులకు ప్రతిక్షణం ఎంతో విలువైనది. దీనిని వృథా చేసుకుంటే భవిష్యత్తు అంధకారమవుతుంది. చరవాణులతో అధిక సమయం గడిపితే వచ్చే నష్టాన్ని కుటుంబ సభ్యులు వివరించాలి. రూ.కోట్లు వెచ్చించినా దొరకనిది సమయం అనే విషయాన్ని పిల్లలకు తెలియజెప్పాలి. కాలాన్ని ఎలా వినియోగించాలనేది విద్యార్థులే ఒక ప్రణాళికను తయారుచేసుకోవాలి. అది అమలవుతోందా? లేదా? అనేది రోజూ పరిశీలించుకోవాలి. తల్లిదండ్రులు చరవాణులను పిల్లల ఎదురుగా ఎక్కువగా వినియోగించకూడదు. ఎక్కువ సమయం కుటుంబ సభ్యులందరూ గడిపేలా ప్రణాళికలు రూపొందించుకోవాలి.

–సుధీర్‌కుమార్, మానసిక వికాస నిపుణుడు

## నష్టాలు ఇవీ..

- కళ్లపై విపరీతమైన ఒత్తిడి పెరిగి చూపు సమస్యలు రావచ్చు.
- నిత్యం చాటింగ్ చేస్తే వేళ్ల నొప్పులతో బాధపడాల్సివస్తుంది కొంతకాలానికి వేళ్లు పట్టుతప్పుతాయి.
- పాటలు వింటూ వాహనాలు నడిపితే ప్రమాదాలు చోటుచేసుకుంటాయి.
- తరగతి గదుల్లో చెప్పే పాఠాలపై ఏకాగ్రత పెట్టలేరు.
- విలువైన సమయం వృథా అవుతుంది. భవిష్యత్తుపై ఈ ప్రభావం పడుతుంది.
- ఆశయ సాధనకు ఆమడదూరంలో ఉండిపోతారు. పాఠ్యాంశాలపై ఏకాగ్రత కొరవడుతుంది.
- బంధువులు, తల్లిదండ్రులతో సంబంధాలు సన్నగిల్లుతాయి.

## సూచనలు ఇవీ..

- విద్యార్థులకు అవసరమైతే తప్ప చరవాణులను కొనివ్వవద్దు.
- నెట్ సౌకర్యం..కుటుంబ యజమాని చరవాణికి మాత్రమే ఉండేలా చూసుకోవాలి.
- పిల్లలు ఎంత సమయం దేనికి కేటాయిస్తున్నారో తల్లిదండ్రులు నిత్యం పర్యవేక్షించాలి.
- విలువైన సమయం వృథాచేస్తే లక్ష్యసాధనకు దూరమవుతారనే విషయాన్ని వారికి తల్లిదండ్రులే వివరించాలి.
- ఎక్కువ సమయం చరవాణులతో గడిపేవారిని దీనినుంచి క్రమంగా బయటకు వచ్చేలా చేయాలి. రోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో 15 నుంచి 20 నిమిషాలు మాత్రమే వినియోగించేలా ప్రణాళిక రూపొందించి అమలుచేసేలా చూడాలి.
- తరగతి గదుల్లో చరవాణి వినియోగించవద్దని వివరించాలి.
- పిల్లలను ఒంటరిగా ఉంచవద్దు. కుటుంబసభ్యులు వారికి సన్నిహితంగా ఉండాలి.



# నిపుణులు కావలెను



రోగిని పరీక్షిస్తున్న ఆసుపత్రి డైరెక్టర్ డా.జయలత

- త్వరలో అందుబాటులోకి ఆధునిక ఆపరేషన్ థియేటర్లు
- ఎంఎన్‌జేకు మరింత మంది సిబ్బంది అవసరం
- నియామకాలు చేపడతాం: డాక్టర్ జయలత

ఈనాడు, హైదరాబాద్

పేద కేన్సర్ రోగులకు ఉచిత చికిత్సలు అందించడంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఎంఎన్‌జేకు పెద్ద సంఖ్యలో నిపుణుల అవసరం ఉంది. నిత్యం వందల సంఖ్యలో కేన్సర్ రోగులకు లక్షల ఖరీదైన వైద్యం అందిస్తున్న ఈ దవాఖానాలో త్వరలో అదనపు భవనం కూడా అందుబాటులోకి రానుంది. ఇందులో ప్రత్యేకంగా ఏడు వరకు ప్రత్యేక శస్త్ర చికిత్స థియేటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో అదనపు సంఖ్యలో మెడికల్ అంకాలజిస్టులు, సర్జికల్ అంకాలజిస్టులతోపాటు టెక్నీషియన్లు, ఇతర పారామెడికల్ సిబ్బందితోపాటు నాలుగో తరగతి సిబ్బంది సేవలు అవసరం ఉంది. కొత్త నియామకాల కోసం ఇప్పటి నుంచే ఆసుపత్రి ఉన్నతాధికారులు కసరత్తు ప్రారంభించినట్లు ఎంఎన్‌జే డైరెక్టర్ డాక్టర్ ఎన్.జయలత తెలిపారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లోని పేద కేన్సర్ రోగులకు ఎంఎన్‌జే ఆసుపత్రి పెద్ద దిక్కుగా ఉంది. ప్రస్తుతం రోజూ 500 మంది వరకు ఔట్ పేషెంట్లు చికిత్స కోసం వస్తుంటారు. మరో 450 మంది వరకు ఐపీ సేవలు అందిస్తుంటారు. వీరేకాక సమీక్ష కోసం మరో 200-300 రోగులు విచ్చేస్తుంటారు. ఈ నేపథ్యంలో విపరీతంగా ఆసుపత్రిపై ఒత్తిడి పెరుగుతోంది. కేవలం రేడియషన్ చికిత్స కోసం సిబ్బంది మూడు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. ఈ ఆసుపత్రికి వచ్చే రోగులు మాత్రమే కాకుండా.. ఉస్మానియా, గాంధీ, నిలోఫర్ తదితర ప్రభుత్వ దవాఖానాల నుంచి వివిధ వ్యాధి నిర్ధరణ పరీక్షల కోసం ఎంఎన్‌జేను ఆశ్రయిస్తుంటారు. దీంతో అన్ని విభాగాలపై ఒత్తిడి పెరుగుతోంది. టెక్నీషియన్లు, నాలుగో తరగతి సిబ్బందికి సంబంధించి ఇప్పటికే కాంట్రాక్టు సిబ్బంది పనిచేస్తున్నారు. వేర్వేరు కారణాలతో ఒకేసారి ఇద్దరు ముగ్గురు స్టాఫ్ నర్సులు, టెక్నీషియన్లు సెలవులు పెట్టిన సందర్భాల్లో ఆ భారం ఇతరులపై పడుతోంది. త్వరలో రానున్న ప్రత్యేక థియేటర్లకు పది మంది శస్త్ర చికిత్సలు నిపుణులు అవసరం ఉంది. మరో 80 మంది వరకు పారామెడికల్ సిబ్బంది నియమించాలి. త్వరలో పెట్‌సీటీ, సైబర్‌నైఫ్ ఆధునిక యంత్రాలు రానున్న నేపథ్యంలో 20-30 టెక్నీషియన్లు, 50 మంది వరకు నాలుగో తరగతి సిబ్బంది అదనంగా కావాలని అధికారులు చెబుతున్నారు. కొత్త భవనం వచ్చేలోపు నియామకాలు పూర్తి చేస్తామని డైరెక్టర్ డాక్టర్ జయలత వివరించారు.

## ఇదీ రోగుల లెక్క...

| | |
|---|---|
| రోజూ ఓపీ | 500 |
| ఐపీ చికిత్సలు | 450 |
| రేడియన్ చికిత్స(సిట్టింగులు) | 400-500 |
| కీమోథెరపీలు | 300 |
| వివిధ రకాల పరీక్షలు | 1000 |
| సీటీస్కాన్‌లు | 40 |
| ఎంఆర్ఐ పరీక్షలు | 20 |
| మెమెగ్రామ్ | 10-20 |
| ఆల్ట్రాసౌండ్ | 50-60 |
| బోన్‌మ్యారో టెస్టులు | 10-15 |



## రూ.లక్షల విలువైన వైద్యం...

ప్రస్తుత రోజుల్లో కేన్సర్‌కు వైద్య చికిత్సలు అంటే మాటలు కాదు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చేరితే రూ.లక్షలు వదిలించుకోవాల్సిందే. ఎంఎన్‌జే ద్వారా మాత్రం పేద ప్రజలకు రూ.లక్షల విలువైన వైద్యం ఒక పైసా ఖర్చు లేకుండా అందిస్తున్నారు. కేన్సర్ చికిత్సలో రేడియన్ ప్రక్రియ కీలమైనది. అయితే ట్రూబీమ్ యంత్రం వచ్చిన తర్వాత ఈ పని చాలా సులువు అయింది. గతంలో 20-30 సిటింగ్స్‌లో పూర్తి చేస్తే...ట్రూబీమ్ యంత్రంపై 5-6 సిట్టింగ్‌ల్లోనే చికిత్స అందిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడి ఎలాంటి ప్రభుత్వ కార్డులు లేని వారికి కూడా అతి తక్కువ ఫీజుతో ఇక్కడ చికిత్స అందిస్తుండటం విశేషం.

# చెత్తకుప్పలో.. చందన పరిమళం



● పాతబస్తీ కిషన్‌బాగ్‌లో ఉద్యానవనం
● భారీ డంపింగ్‌యార్డు స్థానంలో బల్దియా అభివృద్ధి
● రూ.6 కోట్లతో 120 కాలనీలకు ఆహ్లాదం

"రాజేంద్రనగర్ నుంచి మొదలుపెడితే రోడ్డుకు ఇటువైపు అత్తాపూర్, బహదూర్‌పుర, పురానా పూల్ తదితర ప్రాంతాల్లో ఒక్క పార్కు లేదు. సేద తీరాలంటే నెహ్రూ జంతు ప్రదర్శనశాల ఒక్కటే దిక్కు. లేదంటే ఇతర ప్రాంతాలకు వెళ్లాలి. కుటుంబంతో కలిసి దూర ప్రాంతాలకు వెళ్లడం కష్టం. కిషన్‌బాగ్ పార్కుతో ఆ లోటు తీరినట్లయింది. చుట్టూ ఉన్న 120 కాలనీల్లోని పదివేల కుటుంబాలకు ఈ ఉద్యానవనం ఉపయోగపడుతుంది."

– 'ఈనాడు'తో కిషన్‌బాగ్‌వాసులు

ఈనాడు, హైదరాబాద్

నిర్వహణ కొరవడి ఉద్యానవనాలు చెత్త కుప్పలుగా మారుతుంటే.. పాతబస్తీలోని అతిపెద్ద డంపింగ్ యార్డు అధికారుల చొరవతో పచ్చనివనంగా రూపుదిద్దుకుంటోంది. . ఒకప్పుడు ఆ దారిలో వెళ్తుంటే ముక్కు మూసుకొని పోవాల్సిందే.. జంతు వ్యర్థాలు, చెత్తతో నిండి ఉండేది. వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారు. ఇప్పుడా దుస్థితి లేదు. చెత్తకుప్పలు మాయమయ్యాయి. సుందరమైన ఉద్యానవనానికి తుది మెరుగులు అద్దుతున్నారు. పారిజాతం, గంధపు చెట్లు సుగంధ పరిమళాలు వెదజల్లుతున్నాయి. ఆహ్లాదకర వాతావరణంతో రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి.

**కాలక్రమంలో...** మహానగరంలో పాతబస్తీది ప్రత్యేక చరిత్ర. నిజాం పాలనలో మూసీ పరివాహక ప్రాంతాలన్నీ అందమైన వనాలుగా ఉండేవి. ఫౌంటెయిన్లు, కళాకృతులు, అద్భుతమైన నిర్మాణాలతో విదేశీయులూ ఆశ్చర్యపడేలా అప్పటి పాలకులు పార్కులను అభివృద్ధి చేశారని చరిత్రకారులు చెబుతున్నారు. ఉస్మానియా ఆస్పత్రి, హైకోర్టు భవనం నుంచి ఫలక్‌నుమా వరకు ఆ రోజుల్లో లెక్కకు మించిన వనాలు నిర్మించారు. కాలక్రమంలో కొన్ని ఆక్రమణలకు గురికాగా.., మరికొన్ని మురికివాడలు, చెత్తకుప్పల్లా మారాయి. ఈ నేపథ్యంలో కిషన్‌బాగ్‌లోని ఐదెకరాల డంపింగ్ యార్డును జీహెచ్ఎంసీ అన్ని వసతులున్న పార్కుగా మార్చడం స్థానికులను ఆనందానికి గురిచేస్తోంది.

## వ్యతిరేకించినా వెనక్కి తగ్గలేదు..

– శ్రీనివాసరెడ్డి, జోనల్ కమిషనర్, దక్షిణమండలం



ఈ వనం ఏర్పాటు చేసిన స్థలం ఒకప్పుడు పెద్ద గుంత. మాంస, నిర్మాణ వ్యర్థాలు, చెత్తతో నిండి కొండ మాదిరి తయారైంది. ఇక్కడే కొందరు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేవారు. వీరి నుంచి వ్యతిరేకత వ్యక్తమైనా.. అందరిని ఒప్పించి స్థలాన్ని శుభ్రం చేశాం. టన్నులకొద్దీ వ్యర్థాలను ఇతర ప్రాంతానికి తరలించాం. రూ.6 కోట్లతో అభివృద్ధి చేశాం. చుట్టూ 400 మీటర్ల వాకింగ్ ట్రాక్ నిర్మించాం. పిల్లలు ఆడుకునే సామగ్రి, వేడుకల నిర్వహణకు ఓపెన్ గ్యాలరీ, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలు కల్పిస్తున్నాం.





రైలు నిలయం ఆవరణలో కొనసాగుతున్న ఇంకుడు గుంతల నిర్మాణం

# మనసు పెట్టారు.. మార్గం దొరికింది..

● రైలు నిలయంలో విభిన్నంగా ఇంకుడు గుంతలు
● జల సంరక్షణకు కొత్త పాఠాలు

ఈనాడు, హైదరాబాద్

ఇంకుడు గుంతల తవ్వకం కేవలం వర్షాకాలానికి ముందు చేసే కసరత్తుగానే భావించడం లేదని చెబుతోంది దక్షిణ మధ్య రైల్వే. ఏడాదిపొడవునా జల సంరక్షణ చర్యలపై దృష్టి సారిస్తోంది. తాజాగా నగరంలోని రైలు నిలయం ఆవరణలో వినూత్నంగా నిర్మిస్తున్న ఇంకుడు గుంతలే ఇందుకు నిదర్శనం. స్థలం కొద్దిగానే ఉంది.. ఎక్కడ తవ్వుతామని ప్రశ్నించే వారికి తగిన జవాబు ఇస్తోంది. ఉన్న స్థలంలోనే వాన నీటిని ఇంకించే విధానాన్ని కళ్లకు కడుతోంది. ప్రధాన మార్గంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తోంది.

**నిర్మాణం ఇలా...:** ఆవరణలో రాకపోకలు సాగే ప్రధాన మార్గంలో ఇంకుడు గుంతలు బయటకు కనబడకుండా నీటిని భూమిలోకి పంపే ఏర్పాట్లు చేశారు. 10 అడుగుల నిలువు, 6 అడుగుల వెడల్పు, 10 అడుగుల లోతు గుంతలు తీసి.. శాస్త్రీయంగా ఇసుక, రాళ్ల పొరలుగా పరిచి.. రెండు అడుగుల గుంత ఉండేలా నిర్మించారు. తర్వాత దానిపై బలమైన ఇనుప రాడ్లను అమర్చి.. వాటిపైన సిమెంటు పలకలను రహదారికి సమాంతరంగా వేశారు. రోడ్డు కింద గుంత ఉన్న ఆనవాళ్లే లేకుండా చేశారు. ఇలా 258 చదరపు మీటర్ల మేర తాజాగా ఇంకుడు గుంతలను నిర్మించారు.

### వాడిన నీటిని పార్కులకు..

సికింద్రాబాద్‌లోని 'రైలు నిలయం' పర్యావరణహిత భవనంగానూ పేరు తెచ్చుకుంది. 8.71 ఎకరాల విస్తీర్ణంలోని కార్యాలయ ఆవరణలో పలుచోట్ల ఇంకుడు గుంతలతో.. వర్షపు




నీటిని భూగర్భానికి మళ్లిస్తున్నారు. వాడిన నీటిని.. నాలాల్లోకి పంపించకుండా.. ప్రతి రోజు 50 వేల లీటర్లని మొక్కలకు, పార్కులకు వినియోగిస్తున్నారు. అందుకే సీఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య), ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ-భారత పర్యావరణ భవనాల మండలి) వారి ప్రతిష్ఠాత్మక 'గ్రీన్ బిల్డింగ్ - గోల్డ్ రేటింగ్ అవార్డు' సొంతమైంది.

### ఎటు చూసినా పచ్చదనం..

మహావృక్షాలు.. పూల మొక్కలతో పార్కులు, భవనంపైనా పూలవనం.. కార్యాలయంలో ఎక్కడికక్కడ కుండీల్లో మొక్కలు ఇలా ఎటు చూసినా పచ్చదనంతో.. స్వచ్ఛమైన గాలి రైలు నిలయం సొంతం. 8.71 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ కార్యాలయంలో 27.5 శాతం మేర పార్కులున్నాయి. ఇక భవనంలో ఉన్న కుండీల్లోని మొక్కలనూ కలుపుకొంటే మొత్తం పచ్చదనం 46 శాతంగా నమోదైంది. సూర్యకాంతిని ఒడిసి పట్టి.. భవనంలోకి ప్రతిబింబాల ద్వారా వెలుగులు ప్రసాదించే మొట్టమొదటి కార్యాలయంగానూ ఇది పేరుగాంచింది. భవనం పైకప్పు అంతా సౌరపలకలతో నిండిపోయి కనిపిస్తుంది. వీటి నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్తుతో ఏటా రూ. 13.02 లక్షలను ఆదా చేస్తున్నారు.

# ప్రదక్షిణలొద్దు!

● ఠాణా చుట్టూ తిరిగే పనిలేదు
● మహిళల ఫిర్యాదులు... గృహహింస కేసుల సత్వర పరిష్కారం
● 90 రోజుల్లో నిందితులపై అభియోగ పత్రాలు



"2016లో నమోదైన కేసుల్లో విచారణ, పరిష్కారానికి 190 రోజులు పట్టగా... 2017లో 87 రోజుల్లో కేసు విచారణ ప్రక్రియను ముగించి న్యాయస్థానాల్లో అభియోగ పత్రాలను సమర్పించాం. భవిష్యత్తులో విచారణ రోజులను మరింత తగ్గించేందుకు ప్రణాళికను అమలు చేయనున్నాం."

– అవినాశ్ మహంతి, డీసీపీ

**ఫిర్యాదులు... కేసులు (2017)**

- ఫిర్యాదులు... 922
- కౌన్సెలింగ్‌తో పరిష్కారం... 386
- ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రంలో ఫిర్యాదులు.. 286
- నమోదైన కేసులు... 250

ఈనాడు, హైదరాబాద్

నగరంలోని మహిళా పోలీస్ ఠాణాకు నిత్యం పదుల సంఖ్యలో బాధితులు వస్తూనే ఉంటారు. వేధింపులు, చిత్రహింసలు... ఇతరత్రా సమస్యలపై ఫిర్యాదులు చేసేందుకు యువతులు, గృహిణులు, వారి కుటుంబ సభ్యులు వచ్చి పోలీసులను కలుస్తున్నారు. బాధితుల ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. దర్యాప్తు ప్రక్రియ ప్రారంభమయ్యేసరికి సమస్యలు తెరపైకి వస్తున్నాయి. నిందితులు తప్పించుకుని పోవడం, సాక్షులు పోలీస్ ఠాణాకు వచ్చేందుకు ఇష్టపడక పోవడంతో కేసుల విచారణ, పరిష్కారం నెలల తరబడి కొనసాగుతోంది. బాధితుల ఆవేదనను పరిగణనలోకి తీసుకున్న పోలీస్ ఉన్నతాధికారులు 498ఏ కేసుల్లో సాధ్యమైనంత వేగంగా కేసులను పరిష్కరించాలని నిర్ణయించారు. వెంటనే కార్యాచరణ ప్రారంభించడంతో ఏడాదిలో మార్పులు కనిపించాయి. సీసీఎస్, బేగంపేట మహిళా పోలీస్ ఠాణాల్లో 90 రోజుల్లో నిందితులపై న్యాయస్థానాల్లో అభియోగపత్రాలు సమర్పిస్తున్నారు.

### సుప్రీం మార్గదర్శకాలు... ఆలస్యం

భార్యాభర్తల గొడవలు, 498ఏ కేసుల్లో సుప్రీంకోర్టు కొద్దినెలల క్రితం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. భార్యాభర్తలు పోలీస్ ఠాణాల్లో ఫిర్యాదులు చేయగానే... కేసులు నమోదు చేస్తే వారి కాపురాలు విచ్ఛిన్నమయ్యే అవకాశాలున్నాయని... దీన్ని నివారించేందుకు మూడుసార్లు భార్యాభర్తలకు కౌన్సెలింగ్ నిర్వహించాలని పేర్కొంది. అప్పటి నుంచి పోలీస్ అధికారులు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేస్తున్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, భరోసా కేంద్రంలో మూడుసార్లు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. భార్యాభర్తల మధ్య భేదాభిప్రాయాలు సహజమని, కలిసి ఉండటం వల్ల పిల్లల భవిష్యత్తు బాగుంటుందని ప్రతి కౌన్సెలింగ్‌లో చెబుతున్నారు. మూడుసార్లు కౌన్సెలింగ్ చేసినా అభిప్రాయాలు మార్చుకోని దంపతులను మళ్లీ పోలీస్ ఠాణాకు పంపుతున్నారు. అప్పుడు పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. దర్యాప్తు చేసేటప్పుడు వివిధ కారణాలతో ఈ ప్రక్రియ ఆలస్యమవుతోంది.

### 90 రోజుల్లో అభియోగ పత్రాలు

బేగంపేట మహిళా పోలీస్ ఠాణాలో భార్యాభర్తల కేసుల దర్యాప్తు, విచారణ ప్రక్రియలో మార్పులు తీసుకురావాలని డీసీపీ సుమతి మహిళా పోలీస్ ఠాణా అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎలాంటి సమస్యలతో బాధితులు ఫిర్యాదు చేసేందుకు వస్తున్నారు? భార్యాభర్తల మధ్య విభేదాలను కౌన్సెలింగ్‌లో పరిష్కరించవచ్చా? ఇద్దరూ ఎడముఖం... పెడముఖంగా మారేందుకు దారి తీసిన కారణాలేమిటి? అన్న అంశాలతో ఒక విశ్లేషణ పత్రాన్ని రూపొందించారు. బాధితులు ఫిర్యాదు చేయగానే... ఆ ఫిర్యాదు ఏ విభాగంలోకి వెళ్తుంది? ఏ స్థాయిలో వీరికి కౌన్సెలింగ్ ఇవ్వాలి? అని వెంటనే నిర్ధరణకు వస్తున్నారు. ఫిర్యాదు దశలోనే కేసులు కాకుండా కొన్నింటిని పరిష్కరిస్తున్నారు. భార్యభర్తల మధ్య ఏర్పడ్డ స్పర్ధలను తొలగిస్తే కనీసం 30 శాతం ఫిర్యాదులు ప్రాథమిక దశలోనే తగ్గిపోతున్నాయని ఇన్‌స్పెక్టర్ జానకమ్మ తెలిపారు. ఇక నమోదైన ప్రతి కేసులో 90 రోజుల్లోపు న్యాయస్థానాల్లో అభియోగ పత్రాలను సమర్పిస్తున్నామని వివరించారు.



JUNIOR INTER

Chemistry

One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithms & square root based calculations for excellent score.

ప్రతిభ

# What is critical temperature?

## States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

### 2 Marks Questions

**Q:** Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

**A:** $K.E = \frac{3}{2}\ nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

**Q:** Calculate Kinetic energy of 5 moles of $N_2$ at 27°C.

**A:** $K.E. = \frac{3}{2}\ nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

**Q:** Which of the gases diffuses faster among $N_2$, $O_2$ and $CH_4$? Why?

**A:** At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. $CH_4$ diffuses faster as it has least molecular mass (16 g/ mole).

**Q:** Calculate RMS speed, most probable speed of $CO_2$ gas at 27°C.

**A:** $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2$

$= 3.36 \times 10^2$ m/sec

**Q:** State Dalton's law of partial pressures.

**A:** At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases ($P_1$, $P_2$)

$P_{total} = P_1 + P_2$

**Q:** What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

**A:** 298.15 K temperature & 1 bar Pressure.

**Q:** Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

**A:** $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

**Q:** What is critical temperature? Give its value for $CO_2$.

**A:** The temperature above which any gas can not be liquified by applying any pressure.

$T_C$ of $CO_2$ = 30.98°C

**Q:** What is Surface tension? Give its units in SI System.

**A:** The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : $Nm^{-1}$

**Q:** What is coefficient of viscosity? Give its units in SI system.

**A:** The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS $m^{-2}$

$F = n.A.\frac{du}{dz}$

**Q:** What is "Compressibility factor"?

**A:** The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

$Z = 1.$ $\quad Z = \frac{PV}{nTR}$

**Q:** What is "Boyle's temperature"?

**A:** The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

**Q:** Give Vander Waals equation of state.

**A:** $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume,

T = absolute temp., R = Universal gas constant

**Q:** What is "disproportionation reaction"? Give 1 example.

**A:** The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\ H_2O_2 \rightarrow 2\ H_2O + O_2$

**Q:** State the "Law of multiple proportions".

**A:** When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & $CO_2$

**Q:** Give 2 redox reactions related to environment.

**A:** ★ Use of liquid $H_2$ as fuel

★ Development of OZONE hole by CFCs.

**Q:** What do you mean by "Significant figures"?

**A:** Meaningful digits which are known with certainity. Eg: 4.007 has 4 significant figures.

**Q:** Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

**A:** (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

**Q:** The empirical formula (E.F.) of a compound is $CH_2O$. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

**A:** E.F. = $CH_2O$

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

**Q:** Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O_2}$ C) $O\underline{F_2}$ d) $K_2\underline{Mn}O_4$

**A:** a) $\underline{Cr}_2O_7^{-2}$

2x + 7 (–2) = –2

∴ x = 6

b) $Ca\underline{O_2}$

+ 2 + 2x = 0

∴ x = –1

(c) $\underline{O}F_2$

x + 2 (–1) = 0

x = +2

d) $K_2\underline{Mn}O_4$

2 (+1) + x

+ 4 (–2 ) = 0

∴ x = +6

**Q:** Calculate normality of $H_2SO_4$ solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

**A:** $V_1N_1 = V_2\ N_2$

$N_1 = \frac{V_2\ N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

= 0.5 N





**Q:** Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of $H_2C_2O_4.2H_2O$ solution in presence of $H_2SO_4$?

**A:** 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

**Q:** What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

**A:** a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

**Q:** What are "intensive" and "extensive" properties?

**A:** **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

**Extensive property:** The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

**Q:** The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of Δ G°?

**A:** $\Delta G° = -2.303$ RTlog $K_c$

$= -2.303 \times 8.314 \times 300 \times \log 10$

$= -2.303 \times 8.314 \times 300 \times 1 = -5.744$ K.J

**Q:** State 3rd law of thermodynamics.

**A:** The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

**Q:** Define "Enthalpy".

**A:** The total heat content of a system at constant pressure & temperature.

**Q:** Define "Entropy", "Standard molar entropy".

**A:** **Entropy:** The degree of disorderness of molecules of the system.

**Standard molar entropy:** The entropy of 1 mole of a substance at 1 atom pressure & 25°C.

**Q:** What is "Gibbs energy"?

**A:** The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

**Q:** Enthalpies of formation of CO, $CO_2$, $N_2O$ and $N_2O_4$ are –110, –393, 81 and 9.7 K.J $mol^{-1}$ respectively. Find the value of $\Delta_rH$ for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\ CO_2$.

**A:** $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\ H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

$= [3 \times (-393) + 81] - [9.7 + 3(-110)]$

$= -778$ K.J

**Q:** What is "homogeneous equilibrium"?

**A:** The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2\ (g) + 3\ H_2\ (g) \rightleftharpoons 2\ NH_3\ (g)$



Writer:

ANS Sankara Rao

Subject Expert

**Q:** What is "heterogeneous equilibrium"?

**A:** The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3\ (s) \rightleftharpoons CaO\ (s) + CO_2\ (g)$

**Q:** What is meant by "dynamic equilibrium"?

**A:** The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

**Q:** Calculate pH of 0.1825% HC*l* aqueous solution.

**A:** $[H^+] = N = \frac{0.1825}{37.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

pH = –log [H+]

$pH = -\log [5 \times 10^{-2}] = -[\log 5 + \log 10^{-2}]$

= –[0.6990 – 2] = 1.3010

**Q:** Calculate pH of $10^{-8}$ M NaOH.

**A:** $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}\ (10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

$pOH = -\log[OH^-] = -\log[1.1 \times 10^{-7}] = 6.96$

∴ pH = 14 – pOH= 14 – 6.96 = 7.04

**Q:** Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

**A:** $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

$pOH = -\log[OH^-] = -\log[10^{-1}] = -(-1) = 1$

pH = 14 – pOH = 14 – 1 = 13

**Q:** Define pH.

**A:** Negative logarithm of H+ ion concentration

pH = –log [H+]

**Q:** What is "Solubility Product"?

**A:** The product of concentration of Cations & Anions present in saturated salt solution.

**Units:** $(moles/lit)^n$

**Q:** 50 ml of $NH_4OH$ & 25 ml of 2M $NH_4Cl$ were mixed to make a buffer. What is its pH if its $Pk_b$ is 4.8

**A:** $pOH = p^k_b + \log\frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log\frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

∴ pH = 14 – pOH

= 14 – 5.8 = 8.2

**Q:** All the bronsted bases are Lewis bases. Explain.

**A:** Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where $NH_3$ can accept a proton (H+) and donates lone pair of electrons to H+ ion. So $NH_3$ is Bronsted base as well as Lewis base.

**Q:** Classify the following solutions of salts into acidic and basic $AlCl_3$, $Na_2CO_3$, $CuSO_4$, $CH_3COONa$.

**A:** **Acidic:** $CuSO_4$ & $AlCl_3$

**Basic:** $CH_3COONa$ & $Na_2CO_3$

**Q:** What are 'London Forces'?

**A:** Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.




ప్రపంచ వాణిజ్య సంస్థ అంతర్జాతీయ వాణిజ్యాన్ని నియంత్రించడానికి ఏర్పాటైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ ఆర్థిక సంస్థ. భాగస్వామ్య దేశాల మధ్య జరిగే వస్తువులు, సేవలు, మేధోసంపత్తి హక్కుల వాణిజ్యాన్ని నియంత్రించడం, వాణిజ్య సంబంధాలను సమర్థంగా నిర్వహించేందుకు అనువైన కార్యాచరణను రూపొందించడం, వివాదాలను పరిష్కరించడం దీని ప్రధాన బాధ్యతలు. తాజాగా జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) 11వ మంత్రుల స్థాయి సదస్సు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఏ పరిష్కారం చూపకుండానే ముగిసింది.

ప్రతిభ

# ఆహారానికి ఏదీ భద్రత...?

## జనరల్ స్టడీస్

### డబ్ల్యూటీవో మంత్రుల స్థాయి సదస్సు - 2017

ప్రపంచ వాణిజ్య సంస్థ 11 వ మంత్రులు స్థాయి సదస్సు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో డిసెంబరు 10 నుంచి 13 వరకు నాలుగురోజుల పాటు జరిగింది. ఈ సదస్సులో 164 సభ్య దేశాలు పాల్గొన్నాయి. సేవా వాణిజ్యాన్ని సులభతరం చేయడం, ఈ-కామర్స్ సేవలు, మార్కెట్ సౌలభ్యం, దేశీయ నియంత్రణలు, ఆహారభద్రత, వాణిజ్యం - మహిళా సాధికారిత తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో ఆహారధాన్యాల నిల్వ, రాయితీల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశించినా ఎలాంటి పరిష్కారం చూపకుండానే చర్చలు ముగిశాయి. బహుళైచ్ఛిక వాణిజ్య విధానాల విషయంలోనూ ఎలాంటి పురోగతి లేదు. అయితే మత్స్య సంపదపై రాయితీల నిషేధం విషయంలో సభ్యదేశాలకు ఉన్న నిబద్ధతపై 2019 కల్లా పరిష్కారాన్ని చూపుతామనే భరోసా ఇచ్చేందుకు మంత్రుల స్థాయి సమావేశం ప్రయత్నించింది.

- ✦ భారత్, చైనా సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎలాంటి కఠినతర నిబంధనలు లేకుండా తమ తమ దేశాల్లో ఆహారభద్రతా కార్యక్రమాలను అమలు చేసేందుకు అమెరికా మోకాలడ్డింది. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ప్రధాన విషయాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో ప్రపంచ వాణిజ్య సంస్థలోని భాగస్వామ్య దేశాలన్నీ మూకుమ్మడిగా ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. కాబట్టి ఏ ఒక్క దేశమైనా కావాలనుకుంటే ప్రక్రియను ముందుకు సాగనీయకుండా చేయొచ్చు.
- ✦ 2001 లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారాలను ప్రతిపాదించకుండానే 'కొత్త అజెండా'ను తెరమీదకు తెచ్చేందుకు యూరోపియన్ సమాఖ్య (ఈయూ) దేశాలు పావులు కదుపుతున్నాయి. ఆహారభద్రత సాధనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులపై 2001 లో దోహాలో జరిగిన చర్చలు ఎటూ తేలకుండా ముగిశాయి. నాటి నుంచి నేటి వరకు ఆహారభద్రత హక్కుల విషయమై ఇతమిద్ధంగా తేలిందేమీ లేదు. సమావేశం అనంతరం వెలువరించాల్సిన మంత్రుల ప్రకటన కూడా రద్దయ్యింది. దీంతో భారత్ సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్ర నిరాశకు గురయ్యాయి.
- ✦ సభ్య దేశాలు నిరాశకు గురవడం కొంత కటువైందైనప్పటికీ అవి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డబ్ల్యూటీఓ డైరెక్టర్ జనరల్ రాబెర్టో అజ్వేడో వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ సమావేశాలకు భారత్ తరపున కేంద్రమంత్రి సురేశ్ ప్రభు హాజరయ్యారు. ఒక సభ్య దేశం వైఖరి కారణంగా ఎలాంటి నిర్ణయాలు లేకుండానే సమావేశాలు ముగిశాయని భారత్ ప్రకటించింది.

### భద్రతలేని ఆహార హక్కు

ప్రపంచ వాణిజ్య సంస్థ మంత్రులు స్థాయి సమావేశంలో అమెరికా వ్యతిరేకత చూపినా భారత్ మాత్రం ఆహార భద్రత హక్కు విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల పక్షాన గట్టిగానే వాదించింది. గత దశాబ్ద కాలంగా తమ దేశాల్లోని వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలను చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు ఇదే విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మాత్రం మోకాలడ్డుతున్నాయి.

- ✦ సంపన్న దేశాలకు అనుకూలంగా రూపొందించుకున్న డబ్ల్యూటీఓ నిబంధనలను సవరించాలని భారత్, చైనా ప్రతిఘటించినా అడుగు ముందుకు పడలేదు. ఆది నుంచి భారత్ ఈ దిశగా పట్టిన పట్టు విడవకుండా కృషి చేస్తోంది. సన్న, చిన్నకారు, అల్పాదాయవర్గ రైతుల నుంచి సరైన మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించి, తిరిగి దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే యంత్రాంగాన్ని మెరుగుపరిచి, పటిష్టవంతం చేసే దిశగా భారత్ సుదీర్ఘ కసరత్తు చేస్తోంది.
- ✦ డబ్ల్యూటీఓ నిబంధనల ప్రకారం రైతుల నుంచి సేకరించే వ్యవసాయ ఉత్పత్తులకు, ఆహార రాయితీల కింద ఇచ్చే మొత్తం సొమ్ము, ఆ దేశ మొత్తం ఆహార ఉత్పత్తుల విలువలో (1986-88 నాటి ధరల ప్రకారం) 10 శాతానికి మించకూడదు. ఒకవేళ అభివృద్ధి చెందుతున్న దేశాలు రైతులకు అంతకు మించి చెల్లించినట్లయితే దాన్ని వాణిజ్య నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఇలాంటి పరిమితులు తాము అమలు చేస్తున్న 'ఆహారభద్రత' కార్యక్రమానికి విఘాతం కలిగిస్తాయంటూ భారత్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2013 లో బాలిలో జరిగిన సమావేశంలో కూడా దీనిపై చర్చించారు. అప్పట్లో ఈ విషయమై ఒక అంగీకారానికి వచ్చి 'శాంతి నిబంధన' ప్రతిపాదించారు. ఇది ఒకరకంగా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు రక్షణ కవచం లాంటిది. దీని ప్రకారం ఏ దేశమైనా ఈ 10 శాతానికి మించి చెల్లించరాదనే నిబంధనను ఉల్లంఘిస్తే దాన్ని డబ్ల్యూటీఓలో సవాలు/ ఫిర్యాదు చేయకూడదనేది ప్రధాన సారాంశం. ఈ శాంతి నిబంధన ఉన్నా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల సార్వభౌమ హక్కులను కాలరాసి, రైతులకు ఆహార రాయితీలు ఇవ్వకుండా, కనీస మద్దతు ధర చెల్లించకుండా సంపన్న రాజ్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. కాబట్టే భారత్ ఈ బ్యూనస్ ఎయిర్స్ సమావేశంలో 'శాంతి నిబంధన' లోని అంశాలను మరింత మెరుగుపరచి, ఆహార భద్రత సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కునేలా దీన్ని తీర్చిదిద్దాలని డిమాండ్ చేసింది. తృతీయ ప్రపంచ దేశాలు సైతం ఈ విషయంలో భారత్‌లో గొంతు కలిపాయి.
- ✦ నిజానికి అమెరికా, యూరోపియన్ దేశాలు ఉమ్మడిగా తమ రైతులకు ఏటా 16 వేల కోట్ల డాలర్లకు పైగా భారీ రాయితీలు ఇస్తున్నాయి. స్థూలదేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం నుంచి సమకూరుతున్న వాటాలో అమెరికా తిరిగి సగభాగాన్ని రైతుల సబ్సిడీల కోసమే కేటాయిస్తోంది. అమెరికాతో పోలిస్తే భారత్ రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తున్నది అత్తెసరు మాత్రమే.

*అమెరికా సేంద్రియ సాగు, పర్యావరణ పరిరక్షణ పేరు చెప్పుకుని వ్యవసాయ స్థూలదేశీయోత్పత్తి వాటాలో 40 శాతం నిధులను 'గ్రీన్ బాక్స్' పేరిట రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తోంది. అయినా ప్రపంచవాణిజ్య సంస్థ వీటిని మార్కెట్ విచ్ఛిన్నకర రాయితీలుగా పరిగణించకపోవడం దారుణం. అమెరికా లాంటి సంపన్న దేశాలు 'గ్రీన్ బాక్స్' పేరుతో డబ్ల్యూటీఓ నిబంధనలకు చిక్కకుండా తప్పించుకుంటున్నాయి.*

- ✦ సగానికిపైగా జనాభాకు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న, మూడోవంతు జనం అర్ధాకలితో అలమటిస్తున్న భారత్ లాంటి దేశంలోని పరిస్థితులు అమెరికాకు పూర్తి భిన్నం. రైతులకు మద్దతు ధరలు చెల్లించడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకాలపై రాయితీలు ఇవ్వక తప్పదు. ఈ తరహా చర్యలు ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్దేశించిన 'మార్కెట్ విచ్ఛిన్నకర' రాయితీల పరిధిలోకి వస్తాయని ఐరోపా, అమెరికా దేశాలు గొంతు చించుకుంటున్నాయి. ఈ రకమైన సంపన్న దేశాల దాష్టీకాన్ని భారత్ మొదటి నుంచీ అనేక వేదికలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వస్తోంది.
- ✦ 2013 లో బాలిలో, 2015 లో నైరోబీ సదస్సుల్లో వర్ధమాన దేశాలను కూడగట్టుకుని, న్యాయమైన తమ హక్కులు, బడుగు బలహీన వర్గాల ఆహార భద్రత కోసం, రైతులను ఆదుకోవడానికి భారత్ తన వాదనను గట్టిగానే వినిపించింది. ఆహార భద్రత హక్కుల కోసం కృషి చేస్తున్న అభివృద్ధి చెందుతున్న దేశాలపై 10 శాతం పరిమితి నిబంధనను ఎత్తేయాలని గతంలోనే 45 దేశాలను కూడగట్టుకుని డబ్ల్యూటీఓలో వాదించింది. కానీ అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు భారత్ వాదనను తోసిపుచ్చాయి. ఈసారి మాత్రం వర్ధమాన దేశాల గళం మరింత పదునెక్కింది. చైనాతో సహా 100 కు పైగా దేశాలు మద్దతు ఇచ్చాయి. ఎలాంటి నిర్ణయం లేకుండా సమావేశాలు ముగిసినా అమెరికా తీరుపై ధిక్కార స్వరం మరింత పెరగడం ఆ దేశ వైఖరిలో మార్పు తెస్తుందేమో చూడాలి.

### ప్రపంచ వాణిజ్యం - మహిళా సాధికారత

ఆహారభద్రత విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేకపోయిన డబ్ల్యూటీఓ - 17 సమావేశం 'మహిళా సాధికారత' పట్ల మాత్రం చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రపంచంలో నాలుగింట మూడోవంతు దేశాలు సభ్యులుగా ఉన్న డబ్ల్యూటీఓ వర్తక, వాణిజ్యాల్లో మహిళల భాగస్వామ్యంపై ఎదురవుతున్న అవరోధాలను తొలగించడానికి సత్వర చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. లింగ సమానత, మహిళా సాధికారత కోసం విశేషంగా మద్దతు ఇస్తున్న భారత్ డబ్ల్యూటీఓలో మైనార్టీ వర్గంలో ఉన్నా, బాగా ప్రభావితం చేసేదిగా ఉండి కూడా ఈ విషయంపై సానుకూలంగా వ్యవహరించలేదు. లింగ భేదం వాణిజ్య సంబంధమైన విషయం కాదని, వాణిజ్య సంబంధిత అంశాలకు - మహిళా సాధికారకతకు లంకె పెట్టడం సమంజసం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

- ✦ అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తున్న లింగపరమైన విధానాల్లో ఉన్నత ప్రమాణాలుగా పేర్కొంటున్నవి అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులకు అడ్డుకట్ట వేయడమేకాక అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ మహిళలకు ప్రోత్సాహం కల్పించడాన్ని పరోక్షంగా నియంత్రిస్తున్నాయి. అలాగే లింగసంబంధమైన అంశాలపై చర్యలు చేపట్టడానికి డబ్ల్యూటీఓ వేదికగా, ఒక సరైన వేదిక అవసరమని భారత్ అభిప్రాయపడింది. ఎందుకంటే ప్రపంచ వాణిజ్య సంస్థ అనేది కేవలం వాణిజ్య సంబంధ సంస్థ. వాణిజ్యేతర అంశాలైన కార్మికులు, పర్యావరణం- ప్రమాణాలు మొదలైనవి చర్చించడానికి డబ్ల్యూటీఓలో మరొక విభాగాన్ని ఏర్పాటు చేయడం సమంజసమని భారత్ అభిప్రాయం.
- ✦ ప్రపంచ వాణిజ్య సంస్థ చరిత్రలోనే తొలిసారిగా 119 సభ్య దేశాలు 'మహిళలు - వాణిజ్యం' అనే బ్యూనస్ ఎయిర్స్ డిక్లరేషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అంగీకరించాయి. మహిళల వాణిజ్య భాగస్వామ్యంలోని ప్రతిబంధకాలను తొలగించేందుకు, ఆర్థిక - వాణిజ్య రంగంలో మహిళా సాధికారతను వేగవంతం చేసేందుకు ఇది దోహదం చేస్తుంది. డిక్లరేషన్‌లో పొందుపర్చిన కార్యాచరణ మహిళలకు మరిన్ని మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డబ్ల్యూటీఓ పేర్కొంది. లింగ సమానత ద్వారా సాధికారత సాధ్యమవుతుందని, తద్వారా ఐక్య రాజ్య సమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఇవి దోహదం చేస్తాయని పేర్కొంది.
- ✦ వాణిజ్యంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా మహిళలకు సమానావకాశాలను కల్పించడం సాధ్యమవుతుందని, తద్వారా ప్రపంచ స్థూల దేశీయోత్పత్తికి 2025 నాటికి 28 ట్రిలియన్ డాలర్లు జతకూడతాయని ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్చనా గోంజాలెజ్ అభిప్రాయపడ్డారు.
- ✦ ఈ డిక్లరేషన్ మహిళల అభ్యున్నతికి ప్రతిబంధకంగా నిలుస్తున్న డబ్ల్యూటీఓ నిబంధనలను గురించి వెల్లడించడంలో విఫలమైందని, దీనికి బదులు అసమానతలు, అణిచివేతలకు దోహదం చేస్తున్న డబ్ల్యూటీఓ విధానాలకు ముసుగువేసి చూపించినట్లు ఉందని 160 దేశాలకు చెందిన మహిళా హక్కుల సంస్థలు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించాయి. ప్రపంచంలోని అన్ని మహిళా హక్కుల సంఘాలు ఈ డిక్లరేషన్‌ను తిరస్కరించాయని, డబ్ల్యూటీఓ అనుసరిస్తున్న హానికారక విధానాల నుంచి దృష్టి మళ్లించడానికి చేపపిల్లలకు వేసిన ఎరగా దీన్ని ప్రకటించారని మహిళల న్యాయం, సంక్షేమ విభాగం, ఆసియా ఎకనామిక్ ఫోరం, గ్లోబల్ కో-ఆర్డినేటర్ కేట్ లాపిన్ అభిప్రాయపడ్డారు.

*ప్రపంచ వ్యవసాయ వాణిజ్య నిబంధనలను ప్రజాస్వామికంగా సంస్కరించాలన్నదే భారత్ ప్రధాన ఆశయం. ఆకలి, దారిద్ర్యం నుంచి ప్రపంచానికి విముక్తి కల్పించాలనేది ఐక్య రాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకమైంది. ఆహారభద్రత కల్పనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను గౌరవించాల్సిన ఆవశ్యకత సుస్పష్టం.*

- ✦ డబ్ల్యూటీఓ సభ్య దేశాలు, మద్దతుదారులు మాత్రం వాణిజ్య, ఆర్థిక లావాదేవీల్లో మహిళల వెనుకబాటుతనాన్ని సరిదిద్ది, వారిని ప్రోత్సహించేదిగా ఉందని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇది దోహదం చేస్తుందని చెబుతున్నాయి. లింగ సమానత్వాన్ని దృష్టిలో ఉంచుకుని సభ్య దేశాలు విధానాలను రూపొందించి, మదింపు చేస్తాయని, దీని ప్రగతి నివేదిక 2019 లో విడుదల చేసే అవకాశం ఉందని ప్రపంచ వాణిజ్య సంస్థ పేర్కొనడం గమనార్హం. భారత్ మాత్రం ఈ చర్యను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది.

### ఈ-కామర్స్

ఈ-కామర్స్ సేవలపై ప్రపంచవ్యాప్త నిబంధనలు ఉండకూడదని భారత్ వాదిస్తోంది. ఇలాంటి నిబంధనలకు తాము వ్యతిరేకం కాకపోయినా ఇవి తమకు ఇబ్బందికరంగా ఉంటాయని భారత్ అభిప్రాయం. ఈ-ట్రాన్స్‌మిషన్‌పై సభ్యదేశాలు కస్టమ్ డ్యూటీ విధించడాన్ని నిషేధించేందుకు ఉద్దేశించిన మారటోరియాన్ని విస్తరించడంపై అంగీకారం తెలిపేందుకు భారత్ ముందస్తు షరతులు విధించింది.

- ✦ 1998 లో జరిగిన రెండో మంత్రుల స్థాయీ సమావేశంలో 'గ్లోబల్ ఈ-కామర్స్ డిక్లరేషన్'లో ఈ మారటోరియాన్ని అమల్లోకి తెచ్చారు. దీని ప్రకారం సభ్య దేశాలు తమ ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించడాన్ని కొనసాగించవచ్చని నిర్ణయించారు. ఇది తాత్కాలికమే అయినా ప్రతి రెండేళ్లకోసారి జరిగే మంత్రుల స్థాయీ సమావేశంలో దీన్ని పొడిగించుకుంటూ వస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాలు మాత్రం ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించేందుకు 'శాశ్వత మారటోరియం' విధించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ చర్య అభివృద్ధి చెందుతున్న దేశాలు చూపుతున్న చొరవను ప్రభావితం చేసేదిగా ఉందని భారత్ అభిప్రాయపడింది. ఇలాంటి చర్యలు భారత్ సహా పలు దేశాల్లోని దేశీయ ఔషధ తయారీ పారిశ్రామిక రంగానికి హాని కలిగించవచ్చనేది అభివృద్ధి చెందుతున్న దేశాల వాదన. ప్రపంచ వాణిజ్య సంస్థకు చెందిన విభాగాల్లో రూపొందించిన వర్క్ ప్రోగ్రామ్ మార్గదర్శకాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని అనుసరించి ఈ-కామర్స్‌పై చర్చలు కొనసాగించడానికి ఇతర సభ్యదేశాల అంగీకారాన్ని, మద్దతును బట్టి మారటోరియంపై భారత్ తన నిర్ణయాన్ని వెల్లడిస్తుందని పేర్కొంది.
- ✦ మొత్తానికి ఈ-కామర్స్‌పై ప్రతిబంధకంగా పరిణమిస్తున్న నిబంధనలను ఎత్తివేయాలని భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు అభిప్రాయపడుతున్నాయి. అలాగే తమ దేశ సాఫ్ట్‌వేర్, అకౌంటింగ్ నిపుణులు, నర్సులకు ఇతర దేశాల్లో అవకాశాలు కల్పించాలని భారత్ కోరుతోంది.



రచయిత:
డాక్టర్ జి.వి.ఎల్. విజయ్‌కుమార్

# హాయ్ బుజ్జీ!!



రంగు రంగుల పేపర్ వెయిట్‌లు...
వాటి లోపల్లోపల చిత్రమైన ఆకారాలు...
మధ్య మధ్యలో గాలి బుడగలు...
అక్కడక్కడా అలంకారాలు...
అన్నీ కలిసి గుండ్రటి ఆ గాజులో...
ఎలా దూరాయి చెప్మా?

## పేపర్ వెయిట్.. తయార్!

తయారీ ఎలా?

మనం స్కూళ్లలో, కార్యాలయాల్లో గాజు పేపర్ వెయిట్‌లను చూస్తూనే ఉంటాం కదూ. పరీక్షించి వాటిని ఎప్పుడైనా చూశారా? లోపల బోలెడు రంగులుంటాయ్. ఆకులు, పువ్వుల్లాంటి డిజైన్‌లుంటాయ్. మధ్య మధ్య నీటి బిందువుల్లా కనిపించే గాలి బుడగలుంటాయ్. అవన్నీ లోపలికి ఎలా వెళ్లి ఉంటాయ్? ఎప్పుడైనా ఆలోచించారా? లోపలికి వెళ్లినట్టు ఎక్కడా దారి కనిపించదు. ఎక్కడా అతికినట్టూ అనిపించదు. మరి అంత అందంగా, గుండ్రంగా అవి ఎలా తయారవుతాయబ్బా?



◆ గాజు పేపర్ వెయిట్‌లను తయారు చేయడానికి మూల పదార్థంగా కరిగి ఉన్న గాజు ద్రవాన్ని వాడతారు. గాజు ముక్కల్ని 2000డిగ్రీల ఫారన్‌హీట్ దగ్గర మండించి ద్రవరూపంలోకి మారుస్తారు. అది ఒక కొలిమి దగ్గర ద్రవరూపంలో పై నుంచి కారుతుంటుంది. అక్కడ దూరం నుంచి గాలి ఊదడానికి వీలుగా ఉండేలా స్ట్రాలాంటి ఇనుప గొట్టాన్ని వాడతారు. దాని చివరను గాజు ద్రవం పడే దగ్గర పెట్టి గుండ్రంగా తిప్పుతూ ఉష్ణోగ్రతని తగ్గిస్తారు.



◆ అది కొంచెం కొంచెం గట్టి బడే సమయంలో చమ్కీల్లాంటివాటిని, రంగుల్నీ అద్దుతారు. పొడవు గొట్టాన్ని అటూ ఇటూ తిప్పుతూ మెత్తగా ఉన్న గాజును మెలికలు తిప్పి రకరకాల ఆకారాలు సృష్టిస్తారు.



◆ లోపలి డిజైన్ పూర్తయిన తర్వాత పైన మరోసారి గాజు ద్రవం పోసి గొట్టాన్ని గుండ్రంగా తిప్పుతారు. దాన్ని ఓ గుంట గరిటలాంటి దాంట్లో పెట్టి గుండ్రంగా తిప్పుతూ బంతి ఆకారం తెస్తారు.



◆ గొట్టానికి చివరిగా ఉన్న గాజు బంతిని చాకుతో కత్తిరించి అడుగుభాగాన్ని చదును చేస్తారు. అంతే. వేడి పూర్తిగా చల్లారే వరకూ పక్కన పెట్టి తర్వాత దాన్ని ప్యాక్ చేసేస్తారు. వాటినే మనం బజార్లో కొనుక్కుంటాం.

◆ ఇది సాధారణంగా గాజు పేపర్ వెయిట్ తయారీలో పాటించే విధానం. ప్రాంతాల్ని బట్టి ఈ విధానంలో కొన్ని మార్పులు ఉంటుంటాయి. కొన్నింటిని ఒక్కొక్కటిగా మనుషులే తయారు చేస్తే మరి కొన్ని ఫ్యాక్టరీల్లో పెద్ద ఎత్తున తయారవుతున్నాయి. గాజు పేపర్ వెయిట్‌లతోపాటు ఇప్పుడు ప్లాస్టిక్, రెజీన్‌లతో చేసిన పేపర్ వెయిట్‌లనూ ఎక్కువగా వాడుతున్నారు.


### పుట్టింది ఎప్పుడంట?

● 1845 నుంచి 1860ల మధ్యలో తొలిసారిగా యాంటిక్ పేపర్ వెయిట్‌లను తయారుచేశారు.
● జస్టిన్ స్క్యాబర్ట్ అనే ఆయన మొదటగా వీటిని తయారు చేశారని చెబుతారు. ఎక్కడంటే ఫ్రాన్స్‌లో.
● ఇప్పుడు మనం చూస్తున్న గాజు వెయిట్‌లు మాత్రం 1940ల తర్వాత పుట్టినవే.

### లోపల పువ్వులెలా?

● ద్రవపు గాజు మెత్తబడే సమయంలో ప్రత్యేకమైన పరికరాల్ని ఉపయోగించి చిన్న పువ్వులు, ఆకుల్లాంటి డిజైన్‌లను ముందే చేసి పెట్టుకుంటారు. వాటిని వెయిట్ తయారు చేసేప్పుడు లోపలే ముందు అందంగా పేరుస్తారు. రంగులు అద్దడం అయినా అంతే. నీటి బిందువుల్లా కనిపించాలనుకున్న చోట స్ట్రాలాంటి గొట్టంలో నుంచి గాలిని ఊదుతారు. దీంతో లోపల సన్నని గాజు బుడగలొస్తాయి.







## సబ్జెక్ట్ ల్యాబ్ సైన్స్

ఇక్కడున్న బొమ్మలు, వాక్యాల ఆధారంగా ఖాళీల్లో వచ్చే పదాలేంటో కనుక్కోగలరా?

1. We [ ] with our (nose)
2. We [ ] with our (eyes)
3. We [ ] with our (ear)
4. We [ ] with our (tongue)
5. We [ ] with our (hands)

జవాబులు: స్కూల్ సవాల్: 1. 1857 2. పోర్చుగల్ 3. రాయ్‌పూర్
కవలలేవి: 2,4 సబ్జెక్ట్ ల్యాబ్ - సైన్స్: 1.Smell 2.See
3.Listen 4.Taste 5.Touch

## బింబూ & బబ్లూ — అండమాన్‌లో సాహసాలు 1




## ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?

### స్కూల్ సవాల్

1. మన దేశంలో సిపాయిల తిరుగుబాటు ఎప్పుడు జరిగింది?
2. వాస్కోడీగామా ఏ దేశస్థుడు?
3. ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?



- షణ్ముఖరావు, తొమ్మిదో తరగతి
బి. నేతాజీ, ఏడో తరగతి,
జడ్పీహెచ్ స్కూల్, చల్లవానిపేట, శ్రీకాకుళం జిల్లా

## ఆణిముత్యం

మంచిపనిని మించిన పూజలేదు, మానవత్వాన్ని మించిన సంపద లేదు

- మదర్ థెరిసా

## నేర్చుకుందాం!


ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Thumb - థమ్
Subtle - సటల్



## కవలలేవి?

ఒకేలా ఉన్న జతను పట్టుకోండి



# జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అనంతయ్య

**సంగారెడ్డి టౌన్:** సావిత్రిబాయి పూలే జయంతిని అంతర్జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని టీమాస్ ఫోరం జిల్లా అధ్యక్షులు అనంతయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని టీమాస్ ఫోరం, యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సావిత్రిబాయి పూలే దేశంలో మొదటిసారిగా అణగారిన పేదల కోసం పాఠశాలను ఏర్పాటు చేశారని కొనియాడారు. మహిళలకు రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయటంతో పాటు హక్కులకు భంగం వాటిల్లకుండా చూడాలని కోరారు. యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లోనూ రాణించాలన్నారు. సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అనిత, వివిధ సంఘాలు నాయకులు జ్ఞానమంజరి, జయరాజు, మల్లయ్య, మల్లేశ్వరీ, యాదవరెడ్డి, సాయిలు, పూల్‌సింగ్, అపర్ణ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## ఈటీవీలో ఈనాడు

**ఉదయం**

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: సొంతింటి కల నెరవేరాలంటే చేయాల్సిన దానాలు?, వాస్తురీత్యా విద్యుత్ ఉపకరణాలు ఏ దిశలో ఉండాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడదే ఆధారం (సీత, విసు).

**మధ్యాహ్నం**

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'వంకాయ ఉలవకారం', మీ చేతివంట 'పన్నీర్ చెనా కర్రీ', 'ఆలూ పాలక్‌రైస్', జస్ట్ ఎ మినిట్ 'కాజూ గోబీపకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

**సాయంత్రం**

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జీన్స్-2 (రిపీట్), 06-00: ఒకరి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

**రాత్రి**

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ - సూపర్‌హిట్ కామెడీ షో, 10-30: జబర్దస్త్ జల్సాటైం...

## ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 డీజే రిపీట్
01:15 స్టే.. పూలిష్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 నా షో నా ఇష్టం రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే.. పోరా
09:00 పటాస్
09:30 టాప్స్
10:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

## ఈటీవీ లైఫ్

- ★ మానస - బ్రహ్మకుమారి (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: డైరీ డిలైట్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా? (మ. 2:00, రా. 7:00)
- ★ సుఖజీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: అజీర్తి సమస్యలు (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: జనరల్ హెల్త్ (మ. 3:45, రా. 7:45)

## ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: ఇద్దరు కొడుకులు (శోభన్‌బాబు, రాధ) 10-00: మార్నింగ్ షో: నిత్యాకల్యాణం పచ్చతోరణం (చలం) మధ్యాహ్నం: 1-00: మాటినీ: దొంగమొగుడు (చిరంజీవి, రాధిక) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఒక సినిమాకథ (రాజేంద్రబాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: వాడెవీడు (ఎన్టీఆర్, మంజుల) 10-00: ప్రముఖ దర్శకుడు పి.సి.రెడ్డితో గుర్తుకొస్తున్నాయి... (రెండవ భాగం).

## ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కీన్వ కాబూలినా టిక్కీ & జుకిని మిల్లెట్ మఫిన్స్, ఉ.8.45: బెస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - సగ్గుబియ్యం టిక్కీస్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రోకోలి సూప్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - జొన్న రొట్టె & పండుమిరపకాయ పచ్చడి, మ.12.00, సా.5.45: బెస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చెనా ఘూర్ గరం, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ (మొగలై స్టైల్) - బెండకాయ మటన్ కర్రీ, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - మేతి బార్లీ సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ బిర్యానీ & పాలక్ ఈడ, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) వంకాయ బజ్జీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - మటన్ ఖీమ బఠానీ రైస్ & గోంగూర మటన్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - టమాటో అటుకులు, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి - చికెన్ ఫ్రైడ్ రైస్.

## ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, అలంపురం, పశ్చిమ గోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

## ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, గంగారం, వికారాబాద్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

## ఏ ఛానల్లో ఏముంది.. 04-01-2018

**SVBC** — **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకువేళాయె - దత్తాత్రేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు నేను.. నా.. స్వామి, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - రామేశ్వరలక్ష్మణేశ్వర దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

**భక్తి TV** — **ఉదయం:** 6-00 శ్రీసాయి హారతి, 6-30 సద్గురుస్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారాస్తోత్రం, 5-30 సాయిగీతామృతం, 6-00 సద్గురుస్తోత్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగవద్గీత 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

**ZEE తెలుగు** — **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్, 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: నాగవల్లి 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్ 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 కల్యాణ వైభోగం (రిపీట్), **సాయంత్రం:** 04-00 బిగ్ సెలబ్రిటి చాలెంజ్ ఇంటర్‌నేషనల్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 బిగ్ సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ (రిపీట్).

**maa** — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: చంద్రలేఖ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: యమదొంగ, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్రబంధం, 10-00 నీలికలువలు, 10-30 దసరా వచ్చిందయ్య (రిపీట్).

**GEMINI** — **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: దేవుళ్లు, 11-30 నాగిని -2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆ నలుగురు, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: ఆర్య.

**HBO** — **ఉదయం:** 06-00 స్టార్ ట్రెక్ 2: ది రాత్ ఆఫ్ ఖాన్, 07-56 ది కరాటే కిడ్ పార్ట్ 2, 09-59 బ్యాక్ టు ది ఫ్యూచర్ పార్ట్ 3, **మధ్యాహ్నం:** 12-03 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-27 పుష్ ఇన్ బూట్స్, **సాయంత్రం:** 04-03 వే ఆఫ్ ది డ్రాగన్, 5-53 ది డిక్టేటర్ **రాత్రి:** 07-08 ది లాస్ట్ ఎయిర్‌బెండర్, 09-00 కుంగ్ ఫూ పాండా 2, 10-40 పాల్.



# ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు



ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. రబీ పంటల్లో నీటి యాజమాన్యం- పంటల పెరుగుదల, దిగుబడి, నాణ్యతలపై ప్రభావం చూపుతుందని వ్యవసాయాధికారి రవీందర్ తెలిపారు.

వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీని వల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

★ మొక్కజొన్న జల్లు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొకసారి నీటితడి ఇవ్వాలి.

★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.

★ పొద్దుతిరుగుడు పువ్వులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.

★ నువ్వు పంటకు పూత, కాయ పెరుగుదల, గింజకట్టు దశల్లో తడులు తప్పక ఇవ్వాలి.

★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.

★ కుసుమ పంటకు తేమ ఉన్న బలమైన నేలల్లో సకాలంలో వేసిన పంటకు నీరు ఇవ్వాల్సిన అవసరం లేదు. తేలిక నేలలకు, ఆలస్యంగా విత్తిన పంటకు ఒకటి, రెండుసార్లు తడులు ఇవ్వాలి. పూత మొదలైన తరువాత నీరు పెట్టవద్దు.

– న్యూస్‌టుడే, జైనథ్
(ఆదిలాబాద్ వ్యవసాయం)

# పాడి పరిశ్రమలో పాకల ప్రాధాన్యం

పాడి పశువులను విధిగా పాకల్లో ఉంచి పోషించడాన్ని ప్రతి రైతు కర్తవ్యంగా భావించాలి. వాతావరణ ప్రభావాల నుండి పశువులను కాపాడే పాకలను ఒక వరుసలో కానీ, రెండు వరుసల్లో కానీ కట్టేసేలా నిర్మించుకోవచ్చు. ఈ పాకల నిర్మాణానికి ప్రభుత్వం- ఉపాధి హామి పథకం ద్వారా తోడ్పాటునిస్తోంది. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా పాకలను గడ్డితో గానీ, షేడ్ రేకులతో గానీ కప్పి నిర్మించుకోవచ్చు. పాకల్లో దాణా, పశుగ్రాసం తినేందుకు 'మేంజర్', పశువుల నుండి వెలువడే మూత్రం, పేడ వెళ్లడానికి కాలువలు నిర్మించాలి. పాకల్లో నేల జరుడుగా కాక, కాస్త గరుకుగా ఉండాలి. పాడి పశువులు కూర్చున్నప్పుడు, శరీర బరువులో సగానికిపైగా వాటి మోకాళ్ళపై పడుతుంది కాబట్టి ప్రస్తుతం మార్కెట్లో లభించే రబ్బర్ మ్యాట్లను పరచడం మంచిది.

తక్కువ ధరలో పాకల నిర్మాణం చేపట్టాలి. నిర్ణీత కాల వ్యవధిలో సున్నం వేయించాలి. పశువుల మలమూత్రాలు నీటితో జారిపోయేలా వాలు ఉండేలా పాకలు నిర్మించాలి. ఒకే వరుస కానీ, రెండు వరుసలు కానీ పశువులను కట్టి మేపడం, పాలు పిండటం వల్ల పశువులు వాతావరణ తీవ్రతకు గురికావు. వ్యాధుల నివారణ కూడా సులభం అవుతుంది.

షెడ్‌లు కట్టే రైతులను ప్రోత్సహించేలా షెడ్‌లకు బీమా సౌకర్యం కల్పించేందుకు రైతులను ప్రోత్సహించాలి. షెడ్‌కు దగ్గరలోనే నీటి సౌకర్యం ఉండాలి. షెడ్‌నుండి వచ్చే పశువుల మూత్రం, పేడ, దగ్గరలోని పశుగ్రాస క్షేత్రాలకు మళ్ళించాలి. దీనిద్వారా పశుగ్రాసాలకు సహజంగా ఎరువు లభిస్తుంది. ఒకటి, రెండు పశువులున్నా పాక నిర్మాణం చేపట్టాలి. అగ్ని ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు కల్పించాలి. పాకల వల్ల చలి, ఎండబారి నుండి పశువులకు రక్షణ లభిస్తుంది. పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉండి, పాల దిగుబడి పెరుగుతుంది.

– మధుసూదనరావు,
విజయ డెయిరీ, ఆదిలాబాద్

# తేజోధర్ విజృంభణ

## వెస్లీ విజయం ● స్ప్రైట్ ఈసీసీ కప్‌- 2017



తేజోధర్ (5/6)

ఈనాడు, హైదరాబాద్: తేజోధర్ (5/6) విజృంభించడంతో స్ప్రైట్ ఈనాడు ఛాంపియన్ క్రికెట్ (ఈసీసీ) కప్‌- 2017లో వెస్లీ డిగ్రీ కళాశాల సత్తాచాటింది. నారాయణ విద్యా సంస్థల సహకారంతో జరుగుతున్న ఈ టోర్నీలో బుధవారం ప్రసాద్ మైదానంలో సీనియర్స్ మ్యాచ్‌లో వెస్లీ 32 పరుగుల ఆధిక్యంతో డాక్టర్ బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్లీ 10 ఓవర్లలో 2 వికెట్లకు 115 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. వికాస్ (38; 18 బంతుల్లో 7x4, 1x6), సందీప్ (33; 21 బంతుల్లో 7x4), ప్రజ్వల్ (24; 14 బంతుల్లో 2x4, 1x6) చెలరేగారు. అనంతరం డాక్టర్ బీవీ రాజు కళాశాల 10 ఓవర్లలో 7 వికెట్లకు 83 పరుగులు చేసింది. తేజోధర్ ఐదు వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించాడు. విశ్వేశ్వరయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌కు వాకోవర్ లభించింది.

**మెరిసిన నాగరాజు:** నాగరాజుగౌడ్ ఆల్‌రౌండ్ నైపుణ్యం కనబరచడంతో ప్రసాద్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో వివేకవర్ధని ఇంజినీరింగ్ కళాశాల 8 పరుగుల ఆధిక్యంతో మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలపై గెలుపొందింది. టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్ చేసిన వివేకవర్ధిని 10 ఓవర్లలో 3 వికెట్లకు 94 పరుగులు సాధించింది. నాగరాజుగౌడ్ (40; 28 బంతుల్లో 7x4) రాణించాడు. బదులుగా మల్లారెడ్డి కళాశాల 10 ఓవర్లలో 3 వికెట్లకు 86 పరుగులు చేసింది. అశ్విత్ (52; 36 బంతుల్లో 6x4, 2x6) పోరాటం వృథా అయింది. నాగరాజుగౌడ్ (2/9) బౌలింగ్‌లోనూ ప్రతిభ కనబరిచాడు.



వెస్లీ డిగ్రీ కళాశాల ఆనందోత్సాహం



★ సీనియర్స్: ★ ఏవీ కళాశాల: 84/1 (సతీశ్ 23 నాటౌట్, మనోహరన్ 21 నాటౌట్, హృదయ్ 25, అజయ్‌నాయక్ 1/19), ఈథమ్స్ డిగ్రీ కళాశాల: 85/5 (కుశాల్ 35 నాటౌట్, కౌశిక్ 13, అజయ్ 2/12, సమీర్ 2/16), ★ **ఆర్‌జీ కేడియా కాలేజ్ ఆఫ్ కామర్స్:** 56/4 (సుందర్ 17, సూర్య తేజ 1/1, అమిత్ 1/7), **భవన్స్ వివేకానంద కళాశాల:** 61/3 (రేవంత్ 17 నాటౌట్, ఆకర్ష్ 15, సాయికిరణ్ 2/15), ★ **సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల:** 47/9 (అరవింద్ 13, షకీల్ 2/6, విఘ్నేష్ 2/7, రాజ 2/12), **జేఎన్‌టీయూ హెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్:** 48/5 (ఆశిష్ 28, భాను 1/2), ★ **వెస్లీ డిగ్రీ కళాశాల:** 115/2 (వికాస్ 38, సందీప్ 33, ప్రజ్వల్ 24, ఖలీద్ 1/23), **డాక్టర్ బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 83/7 (రాజు 26, ఖలీద్ 19, తేజోధర్ 5/6, అఖిల్ రాఠోడ్ 1/9), ★ **విశ్వ విశ్వాని స్కూల్ ఆఫ్ బిజినెస్:** 105/5 (అన్వేష్ 31, అజయ్ 25, ప్రేమ్ 1/19), **తిరుమల ఇంజినీరింగ్ కళాశాల:** 93/2 (సుమన్ 38 నాటౌట్, పవన్ 22, విజయ్ 1/10), ★ **చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 94/8 (జ్ఞాని 26 నాటౌట్, నవీన్ 18, హర్షిత్ 4/11, గిరి 1/11), **ఆర్‌జీ కేడియా ఇంజినీరింగ్ కళాశాల:** 66/6 (వినోద్ 32 నాటౌట్, ఆహన్ 2/15, అనిల్ 2/12), ★ **యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్:** 76/8 (విజయ్ 27, అనిల్ 2/9, రిత్విక్ 2/19), **సెయింట్ మార్టిన్స్ ఇంజినీరింగ్ కళాశాల:** 78/6 (రిత్విక్‌యాదవ్ 26, శివశంకర్ 3/10, నగేశ్ 2/15), ★ **బీజేఆర్ ప్రభుత్వ కళాశాల:** 71/9 (నారాయణ నాయక్ 13, అలీ ఖురేషి 12, సాయికిరణ్ 12, లోకేశ్ 2/13, వీరేశ్ 1/7, రాజేశ్ 1/11), **వసుంధర డిగ్రీ కళాశాల:** 64/8 (రాజేశ్ 12, అలీ ఖురేషీ 3/10, సాయికిరణ్ 2/12, ప్రశాంత్ 2/19), ★ **శ్రీవెంకటేశ్వర బీపీఈడీ:** 55/9 (ప్రవణ్ 11, లక్ష్మణ్ 11, రాహుల్ 3/6, శ్రవణ్ 2/6, శ్రీనివాస్ 2/7), **అరోరా కళాశాల:** 43 (ఆశిష్ 11, యాదగిరి 2/3, నవీన్ 1/5, వేణుకుమార్ 1/12), ★ **వివేకవర్ధిని ఇంజినీరింగ్ కళాశాల:** 94/3 (నాగరాజుగౌడ్ 40, ధరణ్ 18, శ్రవణ్ 1/17, సచిన్ 1/18, సాయివిలాస్ 1/18), **మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల:** 86/3 (అశ్విత్ 52, శ్రవణ్ 18 నాటౌట్, నాగరాజు గౌడ్ 2/9, మహేశ్ 1/12), ★ **పెండెకంటి లా కళాశాల:** 72/4 (శివదత్త 36 నాటౌట్, సిద్దు 1/8, చిన్మయ్ 1/9, సాయి సందీప్ 2/15), **వీఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 73/2 (చిన్మయ్ 40 నాటౌట్, జాన్ రాబర్ట్ 16, సాజిద్ 13 నాటౌట్, అభిషేక్ 1/17, చంద్రకాంత్ 1/21)

### ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న
## ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 2 విజేతలు

1. డి. అనిత, హైదరాబాద్; 2. జ్యోతి, ఖమ్మం; 3. కె. మాధవీలత, హన్మకొండ; 4. వి.విజయలక్ష్మి, హైదరాబాద్; 5. వి.ఉష, చెన్నై; 6. టి. సరళ, మంచిర్యాల్; 7. ఏ.రాధిక, గోదావరిఖని; 8. జె. నవ్యశ్రీ, ఖమ్మం; 9. ఏ. శ్రీలక్ష్మి, అడశర్లపాడు, ఖమ్మం; 10. వై. జయ, బెల్లంపల్లి. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

# పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు



**రైల్వేస్టేషన్ (విజయవాడ) న్యూస్‌టుడే:** ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**● తిరుపతి - విశాఖపట్నం - తిరుపతి (ఏసీ ప్రత్యేక రైలు)**

రైలు నెంబరు 07487 ఏసీ ప్రత్యేక రైలు ఈ నెల 7, 14, 21, 28 ఫిబ్రవరి 4, 11, 18, 25 తేదీల్లో తిరుపతిలో రాత్రి 10.30కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.45కి విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు 07488 నెంబరుతో ఈ నెల 8, 15, 22, 29 ఫిబ్రవరి 5, 12, 19, 26 తేదీల్లో విశాఖపట్నంలో రాత్రి 7.20కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.10కి తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలు రేణిగుంట, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ స్టేషన్లలో ఆగుతుంది.

**● కాచిగూడ - విశాఖపట్నం**

రైలు నెంబరు 07016 ప్రత్యేక రైలు ఈ నెల 6, 13, 20, 27 తేదీల్లో కాచిగూడలో సాయంత్రం 6.45కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.50కి విశాఖపట్నం చేరుకోనుంది. ఈ రైలు మల్కాజిగిరి, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, తుని, అనకాపల్లి, దువ్వాడ స్టేషన్లలో ఆగుతుంది.

**● విశాఖపట్నం - తిరుపతి**

రైలు నెంబరు 07479 ప్రత్యేక రైలు విశాఖపట్నంలో ఫిబ్రవరి 7, 14, 21, 28వ తేదీల్లో రాత్రి 7.05కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9.25కి తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలు దువ్వాడ, అనకాపల్లి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగనుంది.

**● తిరుపతి - కాచిగూడ**

రైలు నెంబరు 07146 ప్రత్యేక రైలు ఈ నెల 8, 15, 22 మార్చి 1వ తేదీల్లో తిరుపతిలో సాయంత్రం 5 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6.30కి కాచిగూడ చేరుకుంటుంది. ఈ రైలు రేణిగుంట, శ్రీకాళహస్తి, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, మధిర, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, ఖాజీపేట, జనగాం స్టేషన్లలో ఆగుతుంది.

**● హైదరాబాద్ - విశాఖపట్నం - హైదరాబాద్**

రైలు నెంబరు 07148 ప్రత్యేక రైలు ఈ నెల 10, 12 తేదీల్లో హైదరాబాద్‌లో సాయంత్రం 5.45కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8.15కి విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు 07147 నెంబరుతో ఈ నెల 11, 13 తేదీల్లో విశాఖపట్నంలో సాయంత్రం 6.50కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.45కి హైదరాబాద్ చేరుకోనుంది. ఈ రైలు దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్ స్టేషన్లలో ఆగుతుంది.

# అసౌకర్య గిరి..!

**● కనీస వసతులు కరవు ● అటకెక్కిన బృహత్ ప్రణాళిక**
**● భక్తజనం గగ్గోలు ● నాచగిరీశుడి చెంతన పరిస్థితి**

న్యూస్‌టుడే, వర్గల్

**తెలంగాణ** రాష్ట్రంలో రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి.. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం అన్న భక్తుల నమ్మకం.. స్వయంభువుగా భాసిల్లుతున్న నాచగిరి క్షేత్రానికి నిత్యం వందలాదిగా భక్తులు వస్తుంటారు. ఇక్కడ సహాయ కమిషనర్ స్థాయి అధికారి పర్యవేక్షణ.. ఏడాదికి రూ.కోటిన్నరకుపైగా ఆదాయం.. 66 ఎకరాల మాన్యం కల్గి ఉన్నా కొన్నేళ్లుగా ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని భక్తులు వాపోతున్నారు. వర్గల్ మండలంలోని నాచారం గుట్ట.. నాచగిరి క్షేత్రంగా పేరుగాంచింది. జంటనగరాలకు అత్యంత సమీపంలో ఉండటంతో నిత్యం భక్తుల తాకిడి అధికంగా వుంటుంది. ప్రత్యేక రోజులలో వేలల్లో భక్తులు వస్తుంటారు. ఎంతో భక్తిభావంతో వచ్చే వారికి ఇక్కడ అడుగడుగునా సమస్యలు వేధిస్తున్నాయి. ఆదాయంపై దృష్టి సారించే నిర్వాహకులు తగిన సదుపాయాలు కల్పించి సేవలందించాలన్న ధ్యాస ఉండటం లేదని భక్తులు, స్థానికులు వాపోతున్నారు. నూతన ధర్మకర్తల మండలి వచ్చిన తర్వాత క్షేత్రాన్ని ప్రగతిబాట పట్టించడానికి రూపొందిస్తున్న బృహత్ ప్రణాళిక పనులు నిల్చిపోవటంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది.

### సమస్యల వలయంలో..

● భక్తులకు తగిన సత్రాలు, అతిథిగృహాలు అందుబాటులో లేకపోవటం ప్రధాన సమస్య. ఉన్న వాటిలో నీరు, శౌచాలయం తదితరాల పరిస్థితి అధ్వానంగా మారింది. ముఖ్యంగా 101 సత్రాల సముదాయంలో పరిస్థితి మరీ దారుణం. పలు గదులలో నీరు, శౌచాలయ సౌకర్యం లేదు. అతిథిగృహాలలో కూడా నిర్వహణ కొరవడింది. దీంతో భక్తులు ప్రైవేటు సత్రాలకు వెళ్లాల్సి వస్తుంది. అక్కడ అద్దెలు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని భక్తులు అంటున్నారు. ● క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనాలంటే పరిశుభ్రమైన వాతావరణం ఉండాలి. మురుగుపారుదల వ్యవస్థ సక్రమంగా లేకపోవటంతో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. చాలా చోట్ల కాల్వలు ఆనవాళ్లే లేవు. ఆలయ కోనేరు పక్కన నిర్మించిన సామూహిక శౌచాలయాలు నిరుపయోగంగా వదిలేయటం నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. ● క్షేత్రానికి మిషన్ భగీరథ పథకం తాగునీరు ఉన్నా నిర్వహణ లేక భక్తులకు అందుబాటులో వుండటం లేదు. నీటి సరఫరా చేసే ట్యాంకు శిథిలావస్థకు చేరిందని కూల్చివేశారు. తిరిగి నిర్మించకపోవంతో నేరుగా పైపులతోనే సరఫరా చేస్తున్నారు. ఏవైనా అవాంతరాలు వస్తే సరఫరా పూర్తిగా నిల్చిపోయే పరిస్థితి నెలకొంది. ఆలయం పైభాగంలో ఒక్క కుళాయి కూడా లేకపోవటం గమనార్హం.



కనీస వసతులు లేని 101 సత్రాలు

**ప్రణాళిక ఊసేది.?:** బృహత్ ప్రణాళిక(మాస్టర్ ప్లాన్) అటకెక్కినట్టే కనిపిస్తోంది. నూతన పాలకమండలి వచ్చిన తర్వాత ఆర్భాటంగా ప్రణాళిక ప్రక్రియను మొదలుపెట్టారు. ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టారు. ప్రణాళిక ప్రతిపాదనలు అంతా సిద్ధం చేశాక ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి... ఆయన ఆమోదముద్రతో భారీగా నిధులు తెచ్చి.. ప్రణాళికను అమలు చేస్తారన్న ప్రచారం జరిగింది. ఈ మేరకు పలుమార్లు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు సమావేశాలు నిర్వహించారు. ప్రణాళిక ముసాయిదా ప్రతి, మ్యాప్‌ను సైతం తయారు చేశారు. ఏమైందో కానీ ప్రస్తుతం దాని ఊసేలేకుండా పోయింది.

### ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం: యాదగిరి, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు

బృహత్ ప్రణాళికను రూపొందిస్తున్నాం. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించటానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించుకుని మురుగు పారుదల వ్యవస్థను నిర్మిస్తాం. ఈమేరకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. దాతల సహకారంతో భక్తులు బస చేయటానికి కాంప్లెక్సులు నిర్మిస్తాం. ఈ పనులు త్వరలోనే మొదలు పెడతాం.

# సంగారెడ్డి

## కూరగాయల ధరలు

**సంగారెడ్డి మున్సిపాలిటీ:** స్థానిక మార్కెట్‌లో కూరగాయల ధరలు (బుధవారం) కిలో ఒక్కంటికి రూపాయల్లో టమాటా-10, వంకాయ-30, నల్లవంకాయ-30, బెండ-30, సన్నమిర్చి-30, దొడ్డుమిర్చి-40, కాకర-40, బీర-40, క్యాబేజీ-40, క్యారెట్-40, బీర్నీస్-32, దొండ-40, ఆలూ-20, ఉల్లి-30, చిక్కుడు-40, గోరుచిక్కుడు-40, పాపిడి చిక్కుడు-40, చామ-40, బుడిమ-30, దోస-30, బీట్‌రూట్-40, కీర-30, చింతపండు-120, క్యాప్సికం-40, అల్లం, ఎల్లిగడ్డ-80, కొత్తిమీర-2 (కట్ట), పాలకూర-2 (కట్ట).

## హలో ఈనాడు



సమస్యలు తెలియజేయాల్సిన ఫోన్‌నెంబర్లు

| | |
|---|---|
| సంగారెడ్డి అర్బన్ | : 80085 73233 |
| సంగారెడ్డి పురపాలకం | : 80085 73235 |
| సంగారెడ్డి పట్టణం | : 80085 73236 |
| సదాశివపేట | : 80085 73237 |
| కొండాపూర్ | : 80085 73239 |

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

సమస్య: బైపాస్ రహదారిలో నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ ఆవరణలో నెల రోజులుగా పైపుల వద్ద తాగు నీరు లీకవుతోంది. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. స్పందించి సమస్య పరిష్కరించాలి.

– శ్రీనివాస్, స్థానికుడు

● **సమాధానం:** లీకేజీలు ఉన్న మాట వాస్తవమే. మరమ్మతులు చేయిస్తున్నాం.

– లక్ష్మీనారాయణ, పురపాలక ఇన్‌ఛార్జి కమిషనర్

సమస్య: నారాయణరెడ్డి కాలనీలో రోడ్డుపై ఉన్న గోతులు ప్రమాదకరంగా మారాయి. వీటిని పూడ్చాలని అధికారులకు విన్నవించినా స్పందించడం లేదు. స్పందించి సమస్య పరిష్కరించాలి. – **అనూ, నారాయణరెడ్డి కాలనీ**

● **సమాధానం:** పరిశీలించి గోతులు పూడ్చేలా చర్యలు తీసుకుంటాం.

– హనుమంతరావు నాయక్, పురపాలక డీఈఈ.

# జోరుగా పత్తి జీరో వ్యాపారం..!



ఆత్మకూర్‌లో వ్యాపారి కొనుగోలు చేసిన పత్తిని లారీలోకి నింపుతూ..

న్యూస్‌టుడే, సదాశివపేట

పత్తి వ్యాపారానికి ప్రధాన కేంద్రమైన సదాశివపేట మండలంలో వ్యాపారులు మార్కెట్ పన్నుకు ఎగనామం పెట్టి. . జీరో వ్యాపారాన్ని యథేచ్ఛగా సాగిస్తున్నారు. ఇప్పటికీ ఈ విధానంలో కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. మార్కెటింగ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల మూడు పూలు.. ఆరు కాయలుగా దందా కొనసాగుతోంది. వ్యాపారులు ఇష్టారాజ్యంగా పత్తిని కొనుగోలు చేసి.. ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. వ్యాపారులు అక్రమ పద్ధతిలో పత్తి కొనుగోలు చేయడం వల్ల మార్కెట్, వాణిజ్య పన్నుల శాఖల ఆదాయానికి గండి పడుతోంది. సదాశివపేట వ్యవసాయ మార్కెట్ పరిధిలో కొనసాగుతున్న జీరో దందాపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

### విపణి పరిధిలో ఇదీ పరిస్థితి

సదాశివపేట వ్యవసాయ విపణి (మార్కెట్) పరిధిలో కొండాపూర్, సదాశివపేట మండలాల్లో పత్తి పంట సాగు ఎక్కువ విస్తీర్ణంలో ఉంది. గత ఏడాది పత్తి కొనుగోళ్లు సీసీఐ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ ఏడాది కూడా సీసీఐ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. బహిరంగ మార్కెట్ ధర ఎక్కువగా ఉండటంతో రైతులు పత్తిని వ్యాపారులు, దళారులకు విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా చాలా మంది వ్యాపారులు జీరో పద్ధతిన పత్తి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. ప్రతి రోజు సదాశివపేట, కొండాపూర్ మండలాల నుంచి దాదాపు 2000 క్వింటాళ్ల పత్తిని అక్రమ మార్గంలో ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. పత్తి కొనుగోలు చేసే వ్యాపారులు మార్కెట్ పన్ను చెల్లించాలి. వంద రూపాయలకు ఒక రూపాయి చొప్పున మార్కెట్ పన్ను చెల్లించాల్సి ఉంటుంది. వ్యాపారులు గ్రామాల్లో నేరుగా కొనుగోలు చేసి తరలిస్తున్నారు. మార్కెటింగ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో వ్యాపారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో పాటు వాణిజ్య పన్నులశాఖ ఆదాయానికి సైతం గండి పడుతోంది. ఈ శాఖకు వంద రూపాయలకు నాలుగు రుపాయల చొప్పున పన్ను చెల్లించాలి. కానీ అమలు కావడం లేదు.

### ప్రభుత్వ ఆదాయానికి గండి

### జిన్నింగ్ మిల్లుల్లోనూ..

జిన్నింగ్ మిల్లుల్లోనూ పత్తి కొనుగోలులో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. సదాశివపేట మండల పరిధిలో నాలుగు జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. వీరు రైతుల నుంచి నేరుగా పత్తి కొనుగోలు చేస్తారు. ప్రతి రోజు 1000 క్వింటాళ్ల వరకు ఈ కొనుగోళ్లు సాగుతున్నాయి. రికార్డులో మాత్రం ఐదారు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేసినట్టు నమోదు చేస్తున్నారు. మిగతా కొనుగోళ్లకు పన్ను చెల్లించకుండా జీరో దందాను సాగిస్తున్నారు. ఈ వ్యవహారమంతా మార్కెట్ కమిటీ అధికారులకు తెలిసినా చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. మార్కెట్ కమిటీ సిబ్బంది, మిల్లుల యాజమాలు ఈ వ్యవహారంలో కుమ్మక్కయ్యారనే ఆరోపణలు ఉన్నాయి.



సదాశివపేట పట్టణంలో దళారులు రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న పత్తి

**చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం..:** శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి, సదాశివపేట

జీరో వ్యాపారాన్ని నియంత్రించడానికి జిల్లా ఉన్నాతాధికారులు ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. మా సిబ్బంది ఎప్పటికప్పుడు జిన్నింగ్‌మిల్లులను తనిఖీ చేసి కొనుగోలు రికార్డులను పరిశీలిస్తున్నాం. జీరో వ్యాపారంపై నిఘా పెట్టి ఉంచాం. వ్యాపారులు తూకాల్లో మోసాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. రైతులు ఫిర్యాదు చేస్తే వ్యాపారులపై చర్యలకు వెనకాడం. దళారులకు రైతులు పత్తిని విక్రయించవద్దు.

## ఆర్టీసీ బస్సుల వేళలు



**న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్:** సంగారెడ్డి ప్రధాన ప్రయాణ ప్రాంగణం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సుల వేళలు ఇలా ఉన్నాయి. ఏసీ బస్సులు కాకినాడకు సాయంత్రం 5.30గంటలకు, విశాఖపట్టణానికి సాయంత్రం 4.30గంటలకు, విజయవాడకు ఏసీ బస్సులు ఉదయం 7గంటలకు, మధ్యాహ్నం 2.15గంటలకు, సూపర్ లగ్జరీ బస్సులు ఉదయం 11.30గంటలకు, మధ్యాహ్నం 1.30గంటలకు, సాయంత్రం 6.50గంటలకు, 8.15 గంటలకు, తిరుపతి పుణ్యక్షేత్రానికి మధ్యాహ్నం 12గంటలకు, శ్రీశైలానికి ఉదయం 4.45, 11.15 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు, చీరాలకు సాయంత్రం 6, 7, 8 గంటలకు, కందుకూరుకు సాయంత్రం 6.30గంటలకు, నిజామాబాద్‌కు ఉదయం 5, 7 గంటలకు, వరంగల్‌కు ఉదయం 7 గంటలకు, మధ్యాహ్నం 12.30, 2 గంటలకు, హైదరాబాద్, నారాయణఖేడ్, గజ్వేల్, లింగంపల్లికి ప్రతి 20 నిమిషాలకు, జహీరాబాద్, మెదక్‌కు ప్రతి 15నిమిషాలకు, సింగూరుకు ప్రతి 45 నిమిషాలకు, పటాన్‌చెరుకు ప్రతి 5నిమిషాలకు బస్సులు బయలుదేరుతాయి.

## పేద ప్రజలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే



లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న చింతా ప్రభాకర్

**సదాశివపేట:** పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచి.. ఆదుకుంటుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. అనారోగ్యానికి గురైన 25 మందికి మెరుగైన చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.19.62 లక్షలను లబ్ధిదారులకు చెక్కు రూపంలో అందజేశారు. ఈ క్యాంపు కార్యాలయంలో బుధవారం సందర్భంగా ఆయన మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. కొండాపూర్ ఎంపీపీ విఠల్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, సంగారెడ్డి, కంది, కొండాపూర్, సదాశివపేట మండలాల అధ్యక్షులు అశోక్, ప్రభాకర్, శ్రీధర్ రెడ్డి, సుధీర్‌రెడ్డి, నాయకులు అమీనుద్దీన్, కిష్టాగౌడ్, మెహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ, టీమాస్ ఆధ్వర్యంలో నిరసన



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

**సంగారెడ్డి టౌన్:** మహారాష్ట్రలో దళితులపై దాడులు చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక కొత్త బస్టాండ్ ఎదుట ప్రధాన రహదారిపై నిందితుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య, టీమాస్ ఫోరం జిల్లా అధ్యక్షులు అనంతయ్య మాట్లాడారు. దళితులపై అకారణంగా దాడి చేశారని ఆరోపించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు పెరిగాయన్నారు. దాడిచేసిన వారిని అరెస్టు చేయకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు యాదవరెడ్డి, మహబూబ్, రవి, రమేశ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికం

**సంగారెడ్డి మున్సిపాలిటీ:** ● గణేశ్‌నగర్‌లోని జంగం సురేశ్ నివాసంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ గురువారం ఉదయం 11 గంటలకు హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి, వీర మణికంఠ సన్నిధానం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

● ప్రశాంత్ నగర్‌లోని సాయిబాబా దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం అభిషేకాలు, మధ్యాహ్నం 1, రాత్రి 7 గంటలకు హారతి, పల్లకీ సేవ నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

● సోమేశ్వరవాడలోని సాయిబాబా దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం అభిషేకాలు, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, అన్నదానం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## తెరపై ఈనాడు

- నటరాజ్ - **2 కంట్రీస్**
- రుక్మిణీ - **ఎంసీఏ**
- సితార - **హలో**

– న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

## క్రీడల్లో ప్రతిభ చాటితే భవిత



పోటీలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ రాజేంద్రకుమార్

**సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే:** క్రీడల్లో ప్రతిభ చాటితే ఉజ్వల భవిత ఉంటుందని స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రకుమార్ పేర్కొన్నారు. బుధవారం యువ తరంగం కార్యక్రమంలో భాగంగా కళాశాల స్థాయి క్రీడాపోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువు ఒక్కటే సరిపోదని, క్రీడల్లో రాణిస్తే అదనపు అర్హతగా పరిగణిస్తారని తెలిపారు. విద్య, ఉద్యోగ రంగాల్లో క్రీడాకారులకు ప్రత్యేక కోటా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి వ్యాయామ అధ్యాపకులు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సమాచారం

**సంగారెడ్డి మున్సిపాలిటీ:** ● పదో తరగతి విద్యార్థులకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం గంట చొప్పున ప్రత్యేక తరగతులు నిర్వహించాలని మండల విద్యాధికారి వెంకట నర్సింలు తెలిపారు. ● విదేశాల్లో ఉన్నత విద్య కోసం అర్హులైన బీసీ విద్యార్థులు www.telangana.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కేశురాం తెలిపారు.

# సంగారెడ్డి

## సమాజ సేవలో భాగస్వాములు కావాలి

**నందికంది, సదాశివపేట:** విద్యార్థులు చదువుకుంటూనే సమాజ సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని సదాశివపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అంజన్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని నందికంది గ్రామంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శీతాకాల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచి అమృతాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు జయశ్రీ, అధ్యాపకులు విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి చేయూత



ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే జయప్రకాశ్‌రెడ్డి

**వెంకటాపూర్, (సదాశివపేట):** విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం కారణంగానే నర్సింలు మృతి చెందారని మాజీ ఎమ్మెల్యే జయప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం విద్యుదాఘాతంతో మరణించిన నర్సింలు కుటుంబాన్ని పరామర్శించి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యుత్తు ప్రమాదాల వల్ల ఎంతో మంది మరణిస్తున్నా.. అధికారులు నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారన్నారు. బాధిత కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాంరెడ్డి, సర్పంచులు లక్ష్మారెడ్డి, మణెమ్మ, నాయకులు మగ్దుంపటేల్, కృష్ణ, మాణిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం



నివాళి అర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



మంజీరా స్పోర్ట్స్ అసోసియేషన్ నాయకులు..



ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయం సంఘం ఆధ్వర్యంలో..

**సంగారెడ్డి టౌన్:** సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని స్థానిక అంబేడ్కర్ ఒకేషనల్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జయంతి సభ నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యుత్తు శాఖ కార్యాలయం వద్ద పూలే దంపతుల విగ్రహాలకు గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు జయరాజు, రమేశ్, పూల్‌సింగ్, ప్రకాశ్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి మున్సిపాలిటీ:** సావిత్రిబాయి పూలే జయంతిని సంగారెడ్డి పట్టణంలోని వివిధ సంస్థలు, పాఠశాలల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. మంజీరా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్రాన్స్‌కో కార్యాలయం ముందు ఉన్న సావిత్రిబాయి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాణయ్య, ప్రధాన కార్యదర్శి విఠల్ పాల్గొన్నారు. తెలంగాణ ఐకాస ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బీరయ్య యాదవ్, డివిజన్ కన్వీనర్ తుల్జారెడ్డి, నాయకులు నరేశ్, నగేష్ పాల్గొన్నారు. పాత బస్టాండ్ వద్ద ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

**ఆరూర్, (సదాశివపేట):** ప్రజా, సామాజిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఆరూర్ గ్రామంలోని పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు నర్సింలు మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేష్‌కుమార్, ఉపాధ్యాయులు రాములు, మీనా, ప్రభు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు. సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి సాయిలు అన్నారు. బుధవారం స్థానిక ఆర్ఎంపీఎస్ పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు.

**కొండాపూర్:** కొండాపూర్‌లోని కస్తూర్బా పాఠశాలలో బుధవారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు రమణి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ భీంసింగ్, టీఎస్ యూటీఎఫ్ మండల కార్యదర్శి వెంకయ్య, ప్రత్యేకాధికారిణి కవిత, టీ-మాస్ నాయకులు బాబూరావు, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

**ఉత్తర్‌పల్లి (కంది):** మండల పరిధిలోని ఉత్తర్ పల్లి గ్రామంలో టీ మాస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. టీ మాస్ మండల కన్వీనర్ ఖాజా ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.

**సంగారెడ్డి టౌన్:** సీపీఎం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక విద్యుత్తు శాఖ కార్యాలయం వద్ద పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జయరాజు మాట్లాడుతూ స్త్రీల సాధికారత కోసం సావిత్రిబాయిపూలే చేసిన కృషిని కొనియాడారు. విద్యాపరంగా చైతన్యం కోసం ఆశ్రమాలను నెలకొల్పుతూ రైతులు, కూలీలు, కార్మికుల హక్కుల కోసం పూలే దంపతులు పోరాడారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు యాదవరెడ్డి, మల్లేశ్వరి, మహబూబ్‌ఖాన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి మున్సిపాలిటీ:** ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు బుధవారం మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి చవాన్ సుభాన్‌సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆరూరు గ్రామంలోని పాఠశాలలో..





కొండాపూర్ కస్తూర్బా పాఠశాలలో..



పూలే ఆధ్వర్యంలో నివాళి అర్పిస్తూ..

## 'అనాథ శరణాలయాన్ని దత్తత తీసుకుంటాం'

**సంగారెడ్డి మున్సిపాలిటీ:** శాంతి నగర్‌లోని దివ్యదిశ అనాథ శరణాలయాన్ని ఏడాది పాటు దత్తత తీసుకుంటామని వాసవీ క్లబ్ రీజినల్ ఛైర్మన్ వనం నరేందర్ అన్నారు. బుధవారం సాయంత్రం దివ్యదిశలో అనాథ పిల్లలకు కిరణా వస్తువులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి నెలా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించి సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో చందా శ్రీధర్, మిరియాల జ్యోతి, భానుప్రియ, ప్రసన్న, చందా శ్రీదేవి, మాధురి, కట్కం శ్రీనివాస్, ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**అమీన్‌పూర్:** యువత క్రీడల్లో రాణించాలని తెరాస నాయకుడు చంద్రశేఖర్ అన్నారు. బుధవారం బీరంగూడకు చెందిన క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీరంగూడ క్రికెట్ జట్టు అన్ని పోటీల్లో గెలుపొందాలన్నారు. క్రీడల్లో రాణించడంతో ఆరోగ్యం, ఉపాధి లభిస్తుందన్నారు.

## గ్రామాల్లో టీమాస్ సభ్యుల పర్యటన



సమస్యలు తెలుసుకుంటున్న టీ మాస్ సభ్యులు

**గంగారం, మందాపూర్, (కొండాపూర్):** టీ-మాస్ సభ్యులు బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. గంగారం, మందాపూర్, మాచేపల్లి, మన్‌సాన్‌పల్లి గ్రామాల్లో ఇంటింటా తిరిగి సమస్యలపై సర్వే చేశారు. ప్రజలతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా టీ-మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు యాదగిరి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.. అర్హులకు రెండు పడక గదుల ఇళ్లు, దళితులకు మూడు ఎకరాల భూ పంపిణీ పథకాల ఊసే లేదని ఎద్దేవా చేశారు. మండల కన్వీనర్ రాంచందర్, నేతలు నర్సింహారెడ్డి, రాజయ్య, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## దొబ్బకుంట తండాలో విషాదం

**కొండాపూర్:** సాక్షరభారత్ మండల సమన్వయకర్తగా పనిచేస్తున్న కిషన్ (38) అనారోగ్యంతో సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. బుధవారం దొబ్బకుంట తండాలో నిర్వహించిన అంత్యక్రియల్లో ఎంపీపీ మాక్యం విఠల్, మండల పరిషత్ సూపరింటెండెంట్ పెంటయ్య, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. కిషన్ మృతితో దొబ్బకుంటతండాలో విషాదం నెలకొంది.

# అందోలు

## వ్యాధులపై అప్రమత్తత అవసరం

**చేవెళ్ల, (అల్లాదుర్గం):** పశువులకు సంక్రమించే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చేవెళ్ల గ్రామంలో 400 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసిన సందర్భంగా మాట్లాడారు. పశువులకు వ్యాధులు సోకిన వెంటనే ఆసుపత్రికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి బాట.. పర్యావరణ మాట

### పచ్చదనంతో స్వాగతం పలుకుతున్న ప్రభుత్వ కార్యాలయాలు

న్యూస్‌టుడే, అల్లాదుర్గం

హరితహారంలో కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. కానీ వాటి సంరక్షణను ఎవరు పట్టించుకోకపోవడంతో చాలా చోట్ల మొక్కలు ఎండిపోయాయి. దీంతో ప్రభుత్వం లక్ష్యం నేరవేరడం లేదు. ఇందుకు భిన్నంగా అల్లాదుర్గం మండల పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రం నాటిన ప్రతి మొక్కను సంరక్షించారు. ఫలితంగా కార్యాలయాల ఆవరణలు ఆహ్లాదకర వాతావరణంతో స్వాగతం పలుకుతున్నాయి. ఆయా కార్యాలయాల్లో అధికారులతో పాటు సిబ్బంది నిత్య కృషితో ఆవరణలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో న్యూస్‌టుడే కథనం...



పోలీస్ స్టేషన్‌లో ఆహ్లాదకరంగా చెట్లు



అల్లాదుర్గం ప్రాథమిక ఆసుపత్రి ఆవరణలో...

**ఉద్యానవనంలా..!**

మండల పరిధిలోని చిల్వేర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హరితహారంలో భాగంగా 200 మొక్కలను నాటారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రద్ధతో వాటిని సంరక్షిస్తున్నారు. పర్యావరణ ప్రాధాన్యతపై విద్యార్థుల్లో అవగాహన పెంచడంతో వారు కంటికి రెప్పలా మొక్కలను కాపాడుతున్నారు. దీంతో పాఠశాలకు స్వాగత తోరణంలా అలంకరణగా మారాయి. ఫలితంగా పాఠశాల ఉద్యానవనంగా కనువిందు చేస్తోంది. ఎంపీడీఓ కార్యాలయంలో సైతం చెట్లు ఏపుగా పెరగడంతో ఆహ్లాదకర వాతావరణాన్ని తలపిస్తోంది. దీంతో నిత్యం పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలు చెట్ల కింద సేదతీరుతున్నారు. మొక్కలను సంరక్షించే విధంగా చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఐకేపీ, ఉపాధిహామీ, మండల వనరుల కేంద్రం ముందు నాటిన మొక్కలు పచ్చదనాన్ని పంచుతున్నాయి. అల్లాదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పెంచిన చెట్లు ఏపుగా పెరిగాయి. ఆవరణలో పెరిగిన చెట్ల కింద చికిత్స పొందేందుకు వచ్చే రోగులు ప్రశాంతమైన వాతావరణంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. వైద్యం కంటే వాతావరణమే చికిత్స చేసేలా ఉందని రోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అల్లర్లు, గొడవలు, సమస్యలు, న్యాయం కోసం వచ్చే ప్రజలతో నిత్యం రద్దీగా ఉండే అల్లాదుర్గం పోలీస్ స్టేషన్‌లో పెంచిన మొక్కలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రకరకాల మొక్కలను పెంచి నిత్యం సంరక్షిస్తున్నారు.



అప్పాజీపల్లి రహదారి పక్కన ఎండిపోయిన మొక్క

**ఎండిన హరిత మొక్కలు**

అల్లాదుర్గం నుంచి అప్పాజీపల్లి, వెంకట్‌రావుపేట, చేవెళ్ల గ్రామాల రహదారులకు ఇరువైపులా హరితహారంలో కింద మొక్కలను నాటారు. కానీ సంబంధిత అధికారులు వాటి సంరక్షణను మరిచారు. దీంతో నాటిన మొక్కలు నీరు లేక ఎండి పోతున్నాయి. అల్లాదుర్గం, అప్పాజీపల్లి, మాందాపూర్, ముప్పాపూర్, గడిపెద్దాపూర్, కాయిదంపల్లి గ్రామ శివారుల్లోని పంట పొలాల్లో నాటిన మొక్కలు నీరు లేక ఎండిపోయాయి.

**అందరి బాధ్యత అవసరం**

– గౌస్, ఎస్సై, అల్లాదుర్గం



వ్యక్తిగత ఆసక్తితోనే మొక్కలను పెంచుతున్నాం. ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలను సంరక్షించాలి. ఫలితంగా అటవీ విస్తీర్ణం పెరిగి వర్షపాతం పెరుగుతుంది. కార్యాలయం చుట్టూ హరితవనం ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో భిన్న రకాల మొక్కలను నాటి చుట్టూ రక్షణ కంచెను ఏర్పాటు చేసి సంరక్షిస్తున్నాం.

## లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలి



విద్యార్థికి పరీక్ష సామగ్రి అందజేస్తున్న రమేష్‌గౌడ్

**మునిపల్లి, న్యూస్‌టుడే:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులు విద్యార్థి దశ నుంచి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని టీ మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రమేష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రం మునిపల్లి ఆదర్శ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఆయన పరీక్ష సామగ్రిని అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా లక్ష్యం వైపు అడుగులు వేసిన వారే జీవితంలో స్థిరపడుతారని సూచించారు. 80 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు ఇతర సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్‌ను ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పరమేశ్వర్, నర్సింలు, బాబు, బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ధ్యాన శిక్షణ ప్రారంభం



అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణనిస్తున్న శిక్షకురాలు లక్ష్మీ

**జోగిపేట టౌన్, న్యూస్‌టుడే:** ధ్యానంతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన శిక్షణ సంస్థ శిక్షకురాలు లక్ష్మీ అన్నారు. బుధవారం స్థానిక ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలకు ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణకు 16 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయస్సున్న వారందరు అర్హులన్నారు. ధ్యానంతో ఏకాగ్రత, సరైన నిర్ణయం తీసుకునే సమర్థత పెంపొందుతుందన్నారు. ఈ సందర్భంగా ధ్యాన స్థితిని చేరుకోవడానికి చేయాల్సిన సాధన తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీఓ జయమ్మ, శిక్షకులు సుబ్రమణ్యం, మధుసూదన్‌రెడ్డి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో భాగస్వాములు కావాలి

**నందికంది, సదాశివపేట:** విద్యార్థులు చదువుకుంటూనే సమాజ సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని సదాశివపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అంజన్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని నందికంది గ్రామంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శీతాకాల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచి అమృతాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు జయశ్రీ, అధ్యాపకులు విష్ణువర్ధన్‌రెడ్డి, దస్తయ్య, శ్రీనివాసు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'అనాథ శరణాలయాన్ని దత్తత తీసుకుంటాం'

**సంగారెడ్డి మున్సిపాలిటీ:** శాంతి నగర్‌లోని దివ్యదిశ అనాథ శరణాలయాన్ని ఏడాది పాటు దత్తత తీసుకుంటామని వాసవీ క్లబ్ రీజినల్ ఛైర్మన్ వనం నరేందర్ అన్నారు. బుధవారం సాయంత్రం దివ్యదిశలో అనాథ పిల్లలకు కిరాణా వస్తువులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి నెలా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించి సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో చందా శ్రీధర్, మిరియాల జ్యోతి, భానుప్రియ, ప్రసన్న, చందా శ్రీదేవి, మాధురి, కట్కం శ్రీనివాస్, ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దొబ్బకుంట తండాలో విషాదం

**కొండాపూర్:** సాక్షరభారత్ మండల సమన్వయకర్తగా పనిచేస్తున్న కిషన్ (38) అనారోగ్యంతో సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందారు. బుధవారం దొబ్బకుంట తండాలో నిర్వహించిన అంత్యక్రియల్లో ఎంపీపీ మాక్యం విఠల్, మండల పరిషత్ సూపరింటెండెంట్ పెంటయ్య, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. కిషన్ మృతితో దొబ్బకుంటతండాలో విషాదం నెలకొంది.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**జోగిపేట టౌన్, న్యూస్‌టుడే:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ నవ సమాజ నిర్మాణంలో టీపీటీఎఫ్ (తెలంగాణ ప్రోగ్రెసిస్ టీచర్స్ యూనియన్) పాత్ర ఉన్నతమైందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నాసర్‌పటేల్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో టీపీటీఎఫ్ కాలమానిని ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు ఉద్యమిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి, టీపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సాయిలు, జిల్లా కౌన్సిలర్ సభ్యుడు రమేష్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు దిలీప్, జయరాం, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

**బుధేరా, (మునిపల్లి):** పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం కాలమానిని మునిపల్లి ఎస్సై కోటేశ్వర్‌రావు బుధవారం ఆవిష్కరించారు. పీఆర్టీయూ మండలశాఖ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉపాధ్యాయ సంఘం నాయకులతో నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శంకరయ్య, మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సంఘం నాయకులు సత్యనారాయణ, రాజు, చంద్రయ్య, మహేందర్, సంగమేశ్వర్, సురేష్, ఇఫ్తాఖర్ తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న టీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాములు

**మునిపల్లి, న్యూస్‌టుడే:** ఉపాధ్యాయులను అభద్రతా భావానికి గురిచేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ రాములు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బుధేరాలో ఆయుత ధర్మ దీక్ష గోడపత్రికను ఆవిష్కరించారు. ఈనెల 7న గజ్వేల్‌లో నిర్వహించే ఆయుత ధర్మ దీక్షలకు ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై ఐక్యతను చాటాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



టీపీటీఎఫ్ కాలమానిని ఆవిష్కరిస్తున్న నాసర్‌పటేల్

## నూతన కార్యవర్గం ఎన్నిక



శ్రీనివాస్‌రెడ్డి



గజేందర్‌రెడ్డి

**కన్‌సానిపల్లి, (జోగిపేట):** అందోలు మండల పరిధిలోని కన్‌సానిపల్లి గ్రామ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రుక్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గజేందర్ రెడ్డి, కోశాధికారిగా వెంకట్‌రాంరెడ్డి, సభ్యులుగా ప్రదీప్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మాధవరెడ్డి, వెంకట్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ప్రకాశ్ రెడ్డి ఎన్నికయ్యారు.

**తెరపై ఈనాడు**

| | | |
|---|---|---|
| జోగిపేట: | శ్రీ వెంకటేశ్వర | : ఎంసీఏ |
| సంగారెడ్డి: | నటరాజ్ | : 2 కంట్రీస్ |
| | రుక్మిణి | : ఎంసీఏ |
| | సితార | : హలో |

– జోగిపేట టౌన్, న్యూస్‌టుడే:

అందోలు

## క్రీడల్లో ప్రతిభ చాటితే భవిత

**సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే:** క్రీడల్లో ప్రతిభచాటితే ఉజ్వల భవిత ఉంటుందని స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రకుమార్ పేర్కొన్నారు. బుధవారం యువ తరంగం కార్యక్రమంలో భాగంగా కళాశాల స్థాయి క్రీడాపోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువు ఒక్కటే సరిపోదని, క్రీడల్లో రాణిస్తే అదనపు అర్హతగా పరిగణిస్తారని తెలిపారు.

## అధ్వాన రహదారులు.. అవస్థల్లో ప్రయాణికులు



తాటిపల్లి శివారులో వంతెన నిర్మించి రోడ్డు వేయకుండా వదిలేశారిలా...

**మునిపల్లి, న్యూస్‌టుడే:** అధికారుల అలసత్వం.. గుత్తేదారుల నిర్లక్ష్యంతో సామాన్య ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. మునిపల్లి మండల పరిధిలోని కంకోల్ నుంచి రాయికోడ్ వరకు రూ.30 కోట్లతో రహదారి విస్తరణ, వంతెనలు నిర్మించారు. రూ.1.5 కోట్లతో మన్‌సాన్‌పల్లి శివారులోని చిల్లవాగుపై... రూ.3.5 కోట్లతో తాటిపల్లి శివారులోని డబ్బావాగుపై వంతెన నిర్మించారు. పనులు దక్కించుకున్న గుత్తేదారు ఏడాది క్రితమే పనులను పూర్తి చేశారు. కానీ ఇష్టారాజ్యంగా పనులు చేపట్టి వంతెనలకు ఇరువైపులా తారు రోడ్డు వేయకుండా మట్టి వేసి అలానే వదిలేశారు. దీంతో వర్షాకాలంలో దారంతా బురదమయంగా మారడంతో వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.




వర్షాలు కురిస్తే బురదతో వాహనాల దుస్థితి

# గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే

**పుల్కల్, న్యూస్‌టుడే:** గ్రామాల్లో ఏమైనా సమస్యలుంటే నా దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి నిధుల మంజూరుకు కృషి చేస్తామనని అందోలు ఎమ్మెల్యే పి బాబూమోహన్ అన్నారు. బుధవారం శివ్వంపేట ఉన్నత పాఠశాలలో రూ.3 లక్షల నిధులతో ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వెంకటకిష్టాపూర్, వెండికోల్ గ్రామాల్లో రూ.5 లక్షల చొప్పున మంజూరైన సీసీ పనులకు భూమి పూజ చేశారు. వెండికోల్‌లో పాఠశాల ప్రహరీ, సింగూరు కాలువలకు నీరు, ప్రధాన రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. శివ్వంపేటలో మహిళా సంఘం భవనం, శ్మశానవాటిక పనులకు త్వరలో శంకుస్థాపన చేస్తానన్నారు. గ్రామ మాజీ సర్పంచి రాములు తల్లి ఇటీవల మరణించడంతో ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఆయా గ్రామాల సర్పంచులు లావణ్య మల్లేశం, మల్లేశ్వరీగోపాల్, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ఎండీ అలీం, నత్తి దుర్గయ్య, అశోక్, శ్రీశైలం, శ్రీనివాస్, విఠల్, శేఖర్, వెంకట్‌రాంరెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వీరేందర్, విష్ణువర్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వీరారెడ్డి, చౌటకూరు సర్పంచి జనార్దన్, మాజీ సర్పంచులు విఠల్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సదానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





శివ్వంపేట ఉన్నత పాఠశాల ప్రహరీకి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, హాజరైన లబ్ధిదారులు

**జోగిపేట, న్యూస్‌టుడే:** ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి పనులు చేపడుతుంటే రాజకీయాలు చేయడం తగదని ఎమ్మెల్యే బాబూమోహన్ అన్నారు. బుధవారం అందోలు అతిథి గృహంలో అందోలు-అల్లాదుర్గం మండలాలకు చెందిన మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు పడకల ఇళ్లు, మిషన్ భగీరథ వంటి పనులు చేస్తుంటే అడ్డుకోవడం కారణంగానే సింగూరు నీరు సేద్యానికి విడుదల చేయడంలో ఆలస్యం జరిగిందన్నారు.

### లబ్ధిదారులకు చెక్కుల అందజేత

అందోలు-అల్లాదుర్గం మండలాలకు చెందిన 46 మంది లబ్ధిదారులకు ఆయా ప్రభుత్వ పథకాల కింద మంజూరైన రూ.34 లక్షల చెక్కులను ఎమ్మెల్యే బాబూమోహన్ అందజేశారు. అందోలుకు చెందిన 23 మంది లబ్ధిదారులకు రూ.16.55320 లక్షలు, అల్లాదుర్గానికి చెందిన 21 మంది లబ్ధిదారులకు రూ.15.588 లక్షల విలువైన కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. జోగిపేటకు చెందిన నాగభూషణానికి రూ.3 లక్షలు, తాడ్మన్నూర్‌కు చెందిన నజీమొద్దీన్‌కు రూ.32 వేల చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు డీబీ నాగభూషణం, ఏసయ్య, కమ్రుద్దీన్, చేనేత సంఘం అధ్యక్షుడు అశోక్, ఆత్మ అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, నాయకులు రవీంద్రగౌడ్, మల్లయ్య, దుర్గేష్, రత్నంగౌడ్, జైపాల్‌నాయక్, లింగాగౌడ్, ఇరిగేషన్ ఈఈ రాములు, డిప్యూటీ ఈఈ బాలగణేష్, ఎంపీటీసీలు గోపాల్, చంద్రశేఖర్, ప్రకాశ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పారిశుద్ధ్యంతో ఆరోగ్యం




జోగిపేటలో నిర్వహించిన ర్యాలీ

**గడిపెద్దాపూర్, (అల్లాదుర్గం):** సంపూర్ణ పారిశుద్ధ్య నిర్మూలనతోనే ఆరోగ్యం సిద్ధిస్తుందని ఈఓపీఆర్డీ నారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గడిపెద్దాపూర్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో శౌచాలయం నిర్మించుకున్న ప్రతి ఒక్కరు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంసీఓ జగన్, నారాయణ, సర్పంచి సురేఖ, కృష్ణాగౌడ్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

**జోగిపేట టౌన్, న్యూస్‌టుడే:** అందోలు-జోగిపేట నగర పంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని జోగినాథ్ చౌరస్తా, బసవేశ్వర విగ్రహం, గౌని చౌరస్తా, పోచమ్మ ఆలయం మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కమిషనర్ అంబటి రాజేశ్వర్ మాట్లాడుతూ... పారిశుధ్యంపై చైతన్యం, బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పట్టణమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ కవిత, వైస్ ఛైర్మన్ రాములు, కౌన్సిలర్ సభ్యుడు ప్రదీప్‌గౌడ్, పీఈటీ రమేష్ గౌడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం

**కోరంపల్లి, (టేక్మాల్):** టేక్మాల్ మండల పరిధిలోని కోరంపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి విద్యుత్తు సరఫరా చేసే సింగిల్‌ఫేజ్ స్తంభానికి ఉన్న కండక్టర్ తీగలపై ముళ్లపొదలు ప్రమాదకరంగా అల్లుకున్నాయని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఫలితంగా గాలిదూమారం వచ్చిన సమయాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి ఎటువంటి ప్రమాదం సంభవించక ముందే ముళ్లపొదలను తొలగించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై టేక్మాల్ ఇన్‌ఛార్జి ట్రాన్స్‌కో ఈఏ మోహన్‌ను వివరణ కోరగా... సమస్య మా దృష్టికి రాలేదని, వెంటనే తీగకు అల్లుకున్న ముళ్లపొదలను తొలగించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.



తీగకు అల్లుకున్న ముళ్ల పొదలు

## సావిత్రిబాయి పూలే జయంతి

**జోగిపేట, న్యూస్‌టుడే:** అందోలు మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మొగులయ్య మాట్లాడుతూ... సామాజిక విప్లవమూర్తి సావిత్రిబాయి పూలే మహిళల వివక్షత, హక్కుల కోసం పోరాటాలు చేసిన వీరవనిత అన్నారు. మహిళలంతా ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ యోహన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న సీఐటీయూ నాయకులు, కళాశాల సిబ్బంది

**మునిపల్లి, న్యూస్‌టుడే:** అణగారిన వర్గాల మహిళల విద్యాభ్యాసం కోసం సావిత్రిబాయి చేసిన కృషి అమోఘమని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సావిత్రిబాయి జయంతి నిర్వహించారు. బుధేరా కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో టీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో టీటీఎఫ్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర ఉపాధ్యాయ పత్రిక సంపాదకుడు రాములు మాట్లాడారు. మహిళలు పూలేను ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో రాణించాలన్నారు. వచ్చే ఏడాది నుంచి సావిత్రిబాయి జయంతి ఉత్సవాల్లో ఆదర్శ మహిళా ఉపాధ్యాయులను సంఘం ఆధ్వర్యంలో సన్మానించనున్నట్లు వారు పేర్కొన్నారు. చీలపల్లి, ఖమ్మంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలల్లోనూ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.



చీలపల్లి పాఠశాలలో...

## పేద ప్రజలకు అండగా ఉంటాం

**సదాశివపేట:** పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచి.. ఆదుకుంటుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. అనారోగ్యానికి గురైన 25 మందికి మెరుగైన చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.19.62 లక్షలను లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయంలో బుధవారం చెక్కు రూపంలో అందజేశారు.

## కూరగాయల ధరలు

**జోగిపేట టౌన్, న్యూస్‌టుడే:** స్థానిక కూరగాయల మార్కెట్‌లో బుధవారం కూరగాయల ధరలు కిలో ఒక్కంటికి రూపాయల్లో... టమాటా 10, గోబీగడ్డ 60, గోబీ పువ్వు 60, ఆలుగడ్డ 30, ఉల్లిగడ్డ 40, గోరుచిక్కుడు 40, బెండకాయ 40, వంకాయ 40, దొండ 40, బీర 80, దోస 40, చామగడ్డ 40, సొర 40, కాకర 60, బెంగళూర్ మిర్చి 40, నిమ్మకాయలు రూ.10 (10), పాలకూర రూ.10 (3కట్టలు), తోటకూర రూ.10 (4కట్టలు), గోంగూర రూ.10 (6కట్టలు), కొత్తిమీర, కరివేపాకు, పుదీన రూ.5 చొప్పున విక్రయించారు.